epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

16-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 286, పేజీలు : 10+4 వెల : 6.50

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

ఘట్టమనేని కృష్ణ.. తెలుగు సినీ జగత్తులో ఐదు దశాబ్దాలు పైగా ఒక సంచలనానికి మారు పేరు. 'టాలీవుడ్ జేమ్స్‌బాండ్'గా తెచ్చుకున్న పేరుతో 'పద్మభూషణు'డుగా ఎదిగిన తీరు.. సినీ రంగంలో కొత్తతరహా ప్రయోగాలతో ఎన్నో 'ఫస్ట్'లను సొంతం చేసుకొన్న కథానాయకుడు.. నటుడుగా, దర్శకుడుగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా బహుముఖ ప్రజ్ఞాశాలి. చిత్రసీమలో అందరి మెప్పు పొందిన వక్తిత్వం, రాజకీయ రంగంలోనూ రాణించిన విభిన్నత్వం.. తెలుగువారి హృదయాలలో అల్లూరి సీతారామరాజుగా కలకాలం నిలిచిపోయిన కృష్ణ కన్నుమూత సినీరంగానికి తీరనిలోటు.

# 'సూపర్‌స్టార్' కృష్ణ ఇకలేరు





మంగళవారం హైదరాబాద్‌లో కృష్ణ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం కెసిఆర్

## నివాళులర్పించిన పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు

**కుటుంబ సభ్యులను పరామర్శించిన సిఎం కెసిఆర్**

## ఒరిగిన నటశిఖరం

'టాలీవుడ్ జేమ్స్‌బాండ్'గా తెలుగు చిత్రసీమలో

5 దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానం

'సాహసమేనా ఊపిరి' అంటూ 350 పైగా

చిత్రాలతో అలరించిన 'పద్మభూషణు'డు

**అస్వస్థతతో చికిత్స పొందుతూ కన్నుమూత**

**నేడు హైదరాబాద్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు**

**హైదరాబాద్ (గచ్చిబౌలి), నవంబరు 15 ప్రభాతవార్త:** తెలుగు సినీమా జెమ్స్‌బాండ్, సాహసాల నటుడు సూపర్‌స్టార్ ఘట్టమనేని క్రిష్ణ(80) ఇకలేరు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన సూపర్‌స్టార్ కృష్ణ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఆదివారం అర్థరాత్రి దాటిన గుం డెపోటుతో ఆసుపత్రిలో చేరిన కృష్ణ మృత్యువుతో పోరాడి మంగళవారం ఉదయం 4.09

≫2

## వైద్య విద్యార్థులతో రాష్ట్రానికి కవచం



**8 మెడికల్ కాలేజీలను ప్రారంభించిన ముఖ్యమంత్రి కెసిఆర్**

వైద్య వ్యవస్థ పటిష్టంగా ఉంటే తక్కువ నష్టం: సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్15:** మంగళవారం ప్రగతి భవన్‌లో దేశ వైద్యవిద్యా రంగంలో చారిత్రక సందర్భం చోటు చేసుకున్నది. ఒకేసారి 8 మెడికల్ కాలేజీలను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్రం దేశ వైద్య రంగంలోనే నూతన అధ్యాయాన్ని లిఃంచింది. 8 మెడికల్ కాలేజీల్లోని ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం విద్యార్థుల తరగతులను ఆన్‌లైన్‌లో ప్రారంబించిన సిఎం కెసిఆర్ వైద్య రంగంలో గుణాత్మక మార్పునకు నాంది పలికారు. ప్రారంభోత్సవం సందర్భంగా సిఎం కెసిఆర్ వైద్య విద్యార్థులను సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఇందుకు కృషి చేసిన మంత్రి హారీష్‌రావును, ఉన్నతాధికారులను సిఎం కెసిఆర్ అభినందించారు. గతంలో మహబూబ్‌నగర్,సిద్దిపేట,నల్లగొండ, సూర్యపేటలో 4 మెడికల్ కాలేజీలు ప్రారంభించుకున్నామని,వాటిని విజయవంతంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు.సంగారెడ్డి,మహబూబాబాద్, మంచిర్యాల, జగిత్యాల,వనపర్తి,కొత్తగూడెం, నాగర్ కర్నూల్,రామగుండంలో కొత్తగా 8 మెడికల్ కాలేజీలు ప్రారంభించుకున్నామన్నారు. ముఖ్యంగా మహబూబాబాద్ వంటి గిరిజన ప్రాంతంలో,వనపర్తి వంటి మారుమూల ప్రాంతంలో ప్రభుత్వ కాలేజీలు, మెడికల్ కాలేజీలు వస్తాయని చెప్పి కలలో కూడా ఎవరూ ఊహించలేదన్నారు. స్వరాష్ట్ర ఏర్పాటు, ఉద్యమకారులుగా పనిచేసిన బిడ్డలే తెలంగాణ పరిపాలన సారథ్యాన్ని చేపట్టడం మన కలలను సాకారం చేసిందన్నారు. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ రావాలని సంకల్పించుకున్నామని, ఇప్పుడు ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 17కు పెరిగిందని, 16 జిల్లాలో ఇవి విస్తరించి ఉన్నాయన్నారు. మరో 17 జిల్లాలో నూతన మెడికల్ కాలేజీలు ప్రారంభించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే రోజుల్లో వీటి నిర్మాణం చేపట్టేందుకు సూత్రప్రాయంగా కేబినెట్ అమోదం కూడా లభించిందన్నారు. రాబోయే రోజుల్లో మిగిలిన 17 కాలేజీల నిర్మాణం కూడా చేపట్టి,భగవంతుడి మన్నిస్తే వీటి ప్రారంభోత్సవం కూడా నేనే చేస్తానని పేర్కొన్నారు. గతంలో 850 ఎంబిబిఎస్ సీట్లు ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఉండేవని, ఈ రోజు ఆ సంఖ్య 2790కి పెరిగిందని,ఈ సంఖ్య దాదాపు 4 రెట్లు పెరిగి మన పిల్లలందరికీ సీట్లు లభించడం నాకు చాలా సంతోషం కలిగిస్తుందన్నారు. అదే విధంగా

≫2

# ఇక బిజెపితో యుద్ధమే

సిబిఐ, ఇడి, ఐటి దాడులకు భయపడొద్దు.. ధర్నాలు చేయండి

నా కుమార్తె కవితను పార్టీ మారమని బిజెపి నేతలు అడిగారు

కేంద్రానికి అనుకూలంగా ఉన్నా జగన్‌ను దెబ్బ తీసేందుకు బిజెపి కుట్ర

ఎమ్మెల్యేల ఫోన్లపై నిఘా పెట్టా, పార్టీ మారాలని యత్నిస్తే ఊరుకోను

మునుగోడులో సరిగ్గా పనిచేయని మంత్రులకు సిఎం కెసిఆర్ క్లాస్

షెడ్యూల్ ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలు, సిట్టింగ్‌లకే టిక్కెట్లు ఇస్తా

త్వరలో ఐదు రోజుల పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహిద్దాం

టిఆర్ఎస్ విస్తృత సమావేశంలో ముఖ్యమంత్రి కెసిఆర్



మంగళవారం హైదరాబాద్‌లో టిఆర్ఎస్ విస్తృత సమావేశంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్15:** ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచనలేదని టిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. బిజెపి చాలా నీచంగా వ్యవహరిస్తోందని, తన కుమార్తె ఎమ్మెల్సీ కవితను కూడా పార్టీ మారమని బిజెపి నేతలు అడిగారని, ఇంతకంటే దౌర్భాగ్యం ఇంకేమైనా ఉందా అని సంచలన విషయం తెలిపారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో జరిగిన టిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో సిఎం కెసిఆర్ మాట్లాడుతూ బిజెపి నేతలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రాంతీయ పార్టీలపై బిజెపి సర్కార్ కుట్రలు చేస్తోందని కెసిఆర్ ఆరోపించారు. కేంద్రానికి ఏపీ సిఎం జగన్ అనుకూలంగా ఉన్నా.. వైసీపీని దెబ్బతీసేందుకు బిజెపి కుట్రలు పన్నుతోందన్నారు. ఇంతకంటే ఘోరం ఎక్కడైనా ఉంటుందా? అని కెసిఆర్ ప్రశ్నించారు. ఎమ్మెల్యేలపై పార్టీ మారాలని బిజెపి నేతలు ఒత్తిడి చేస్తున్నారని, ఎవరెవరు ఏం చేస్తున్నారో ఎవరితో మాట్లాడుతున్నారో తనకు అన్నీ తెలుసని, జాగ్రత్తగా ఉండాలని కెసిఆర్ సూచించారు.ఎవరూ బిజెపీకి లొంగవద్దని, అందరిపై నిఘా ఉందని కెసిఆర్ చెప్పారు. సమావేశం వివరాలు ఎక్కడ బయటకు చెప్పొద్దని కెసిఆర్ నేతలకు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేలను మార్చే ప్రసక్తే లేదని,ఈసారి కూడా సిట్టింగ్‌లకే టిక్కెట్లు ఇస్తామని కెసిఆర్ స్పష్టం చేశారు. టిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో మునుగోడు ఫలితాలపై సిఎం కెసిఆర్ సమీక్ష జరిపారు. మునుగోడులో సరిగ్గా పనిచేయని మంత్రులకు క్లాస్ తీసుకున్నారు. కనీసం ఐదుగురు మంత్రులు ఇన్‌చార్జీలుగా ఉన్న ప్రాంతాల్లో

≫7



## ఇప్పుడు ప్రపంచ జనాభా 800 కోట్లు

**న్యూఢిల్లీ, నవంబరు 15:** ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరినట్లు ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. శాస్త్రీయ పురోగతి, పోషకాహారం, ప్రజారోగ్యం, పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అదే సమయంలో మానవ ప్రపంచం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నట్లు ఐక్యరాజ్య సమితి తన తాజా నివేదికలో ప్రస్తావించింది. 48 యేళ్ల కిందటితో పోలిస్తే ఇది రెట్టింపు. 1974లో ప్రపంచ జనాభా 400 కోట్లుగా ఉండేది. వైద్యం సహా అనేక రంగాల్లో మానవాళి సాధించిన పురోగతి వల్ల అకాల మరణాలు తగ్గి, ఆయుర్దాయం గణనీయంగా పెరగడం ఇందుకు ప్రధాన కారణమని ఐక్యరాజ్యసమితి తెలిపింది. మరో 15 యేళ్లకు అంటే 2037 నాటికి ప్రపంచ జనాభా 900 కోట్లకు చేరే అవకాశముందని అంచనా వేసింది. ప్రపంచవ్యాప్తంగా 82.8 కోట్ల

≫2

## హైకోర్టు జడ్జి పర్యవేక్షణలో ఫాంహౌస్ కేసు విచారణ

**లీకులిచ్చే పోలీసులపై చర్యలుంటాయన్న న్యాయస్థానం**



**హైదరాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన టిఆర్ఎస్ ఎంఎల్ఎల కొనుగోలు వ్యవహారానికి సంబంధించిన ఫాం హౌస్ కేసు వి చారణ ఇక హైకోర్టు స్వీయ పర్యవేక్షణలో జరగనుంది. జస్టిస్ విజయ్‌సెన్ రెడ్డి నేతృత్వంలోని సింగల్ బెంచ్ ఈ విచారణను స్వయంగా పర్యవేక్షించనుంది. ఇప్పటి వర కు జరుగుతున్నట్లుగానే ఈ కేసు విచారణ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నేతృత్వంలోనే జరగనుంది. అయితే దీనిపై విచారాణాధికారులు కానీవారి సహచర సిబ్బంది కానీ ఎవరికీ లీకులు ఇస్తే అంతే సంగతులు. ఈ మేరకు హైకోర్టు ఘాటుగా హెచ్చరించింది. రాష్ట్రంలో సంచలనం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసు విచారణ హైకోర్టు పరిధిలో వెళ్లింది. గతనెల26వ తేదీన శివార్లలోని మొయినా బాద్‌లో గల తాండూరు ఎంఎ ల్ఎ పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫాం హౌస్‌లో ఈ కుట్ర కేసు వెలుగు చూడడం తెలిసిందే. రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్ అనే ముగ్గురు వ్యక్తులు ఈ కుట్రకు తెరలే పడం విదితమే. ఈ ముగ్గురు రోహిత్ రెడ్డితో మాట్లాడుతుండగా ఈ వ్యవ హారం అంతా ముందుగా వేసుకున్న పథకంలో భాగంగా రికార్డవడం, దీ నిపై పోలీసులకు సమాచారం అందడంతో వీరిని అరెస్టు చేశారు. అనం తరం జరిగిన పరిణామాలతో ఈ ముగ్గురు అరెస్టయి చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్నారు. చివరకు ఈ కేసు హైకోర్టును దాటి సుప్రీం కోర్టు వరకు కూడా వెళ్లడం మరింత సంచలనం రేపింది. సుప్రీం కోర్టులో ఈ కేసు విచారణ ఈ నెల 21వ తేదీన మరోసారి జరగనుంది. ఇదే సమయంలో నిందితుల బెయిలు పిటిషన్‌ను ఎసిబి కోర్టు కొట్టివేసింది. మరోవైపు ఈ కేసు విచారణపై స్టే ఇవ్వాలని బిజెపి నేతలు హైకోర్టును ఆశ్రయించడం రాజకీయంగా మరింత సంచలనం రేపింది. బిజెపి పిటిషన్‌పై హైకోర్టు మొదట్లో తాత్కాలిక స్టే ఇచ్చినా ఆ తరువాత దీనిని ఎత్తివేసింది. ఇదే సమయంలో ఈ కేసు విచారణను సుప్రీం కోర్టు జడ్జి పర్యవేక్షణలో లేదా సిబిఐ చేత విచారణ జరిగేలా చూడాలని హైకోర్టులో బిజెపి మరో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై ప లుమార్లు విచారణ జరిగింది. చివరగా మంగళవారం జరిగిన విచారణపై హైకోర్టు కీలక తీర్పును ఇచ్చింది. ఈ కేసు విచారణ ఇప్పుడు జరుగుతున్నట్లుగా సిట్ పరిధిలో నే జరగాలని పేర్కొంది. ఇదే సమయంలో సిబిఐ విచారణకు హైకోర్టు నో అంది. దీంతో పాటు సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి విచారణ కూడా అవసరం లేదని వెల్లడించింది. అయితే ఈ కేసు విచారణను హైకోర్టు జస్టిస్ విజయ్‌సెన్ రెడ్డి నేతృత్వంలోని సింగల్ బెంచ్ ఈ విచారణను స్వయంగా పర్యవేక్షిస్తారని పేర్కొంది. హైకోర్టు వెల్లడించి న తీర్పు ఆధారంగా ఫాం హౌస్ కేసు విచారణను ఇక ముందు జస్టిస్ విజయ్‌సెన్ రెడ్డి పర్యవేక్షించనున్నారు. ఈ నెల 29వ తేదీన అప్పటి వరకు జరిగిన విచారణ తాలూకు వివరాలను ఆయన నేతృత్వంలోని బెంచ్‌కు సిట్ అధికారులు అందించాల్సి వుంది. ఇదేసమయంలో ఇప్పటి వరకు కొందరికి సిట్‌ద్వారా అందుతున్న లీకులు ఇకముందు అందితే దీనికి బాధ్యు లైన వారిపై చర్యలు వుంటాయి. ఈ విషయంలో హైకోర్టు స్పష్టమైన ఆదేశాలను ఇవ్వడం

≫2

## కొత్త ప్రపంచాన్ని సృష్టించుకుందాం

జి-20 సదస్సులో ప్రధాని మోడీ పిలుపు

**ఇంధన సరఫరాపై ఆంక్షలను ప్రోత్సహించరాదన్న ప్రధాని**

**బాలి, నవంబరు 15:** రష్యా దండయాత్రతో అతలాకుతలమైన ఉక్రెయిన్‌లో శాంతియుత పరిస్థితులు నెలకొల్పేందుకు యావత్ ప్రపంచం సమష్టిగా కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ జి-20 వేదికగా పిలుపునిచ్చారు. కొవిడ్ మహమ్మారి తర్వాత కొత్త ప్రపంచాన్ని సృష్టించే బాధ్యత మనందరిపైనా ఉందని ప్రపంచ దేశాధినేతలకు చాటిచెప్పారు.ఇండోనేషియాలోని బాలి వేదికగా జి-20 సదస్సు మంగళవారం ప్రారంభమైంది. ఈ సదస్సులో ప్రధానిమోడీ మాట్లాడుతూ, వాతావరణ మార్పులు, కొవిడ్ మహమ్మారి, ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితులతో పాటు పలు అంశాల గురించి వెల్లడించారు. ఉక్రెయిన్‌లో కాల్పుల విరమణ, దౌత్య మార్గాన్ని తిరిగి తీసుకురావడానికి మనంతా పరిష్కారం

≫2




మంగళవారం బాలిలో జరిగిన జి20 సదస్సులో బైడెన్, మోడీ



మహేశ్‌బాబును పరామర్శిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్





మంగళవారం హైదరాబాద్‌లో సూపర్‌స్టార్ కృష్ణకు నివాళులర్పిస్తున్న చంద్రబాబు నాయుడు, వెంకయ్యానాయుడు

# సూపర్ స్టార్ కృష్ణ ఇకలేరు

>> నిమిషాలకు తుదిశ్వాస విడిచారు. గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన కృష్ణను కాపాడేందుకు డాక్టర్లు విఫలయత్నం చేసినా ఫలితం లేకపోయింది. ఆదివారం అర్ధరాత్రి 1.30 గంటలకు అపస్మారక స్థితిలో ఆసుపత్రిలో చేరిన ఆయనకు సిపిఆర్ నిర్వహించి కార్డియాక్ అరెస్టు నుంచి బయటకు తీసుకువచ్చినా, మల్టిఫుల్ ఆర్గాన్ ఫెయిల్యూర్‌తో ఒక రోజంతా వెంటిలేటర్ మీద ఐసియులోమృత్యువుతో పోరాడారు. సూపర్‌స్టార్‌ను తిరిగి ఆరోగ్యంగా బయటకు తీసుకువచ్చేందుకు డాక్టర్లు ఎంతగా ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో మంగళవారం తెల్లవారుజామున 4.09 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు. గుండెపోటు కారణంగా శరీరంలోని పలు అవయవాలు దెబ్బతిని, మల్టిఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగా కృష్ణ మ ృతిచెందినట్లు డాక్టర్లు ప్రకటించారు. 1942 మే 31న గుంటూరు జిల్లా బుర్రిపాలెంలో జన్మించిన సూపర్‌స్టార్ కృష్ణ అసలు పేరు ఘట్టమనేని శివరామకృష్ణ. 1964లో విడుదలైన తేనెమనుషులుతో తన సినీ జీవితాన్ని ప్రారంభించిన కృష్ణ తెలుగు సినీమా చరిత్రలో నటశేఖరుడిగా, సూపర్‌స్టార్‌గా వెలుగొంది 340పైచీలుకు చిత్రాల్లో నటించారు. తెలుగు సినీమా అగ్ర కథానాయకుల్లో ఒకరైన కృష్ణ మరణంతో చిత్రపరిశ్రమ శోకసంద్రంలో మునిగిపోయింది. తెలుగు చలనచిత్ర రంగంలో సాహసాలకు పెట్టింది పేరు సూపర్‌స్టార్ కృష్ణ. తెలుగు చిత్రపరిశ్రమకు తొలి జేమ్స్ బాండ్ సినీమా, తొలి కౌబాయ్ సినీమా, తొలి టెలిస్కోపిక్ సినీమా, తొలి 70ఎంఎం సినీమాను సూపర్‌స్టార్ కృష్ణ అందించారు. దీంతో చిత్రపరిశ్రమలో కృష్ణకు ప్రయోగాల హీరోగా, సాహసాల నటుడిగా పేరుంది. మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ ప్రోద్బలంతో రాజకీయాల్లోకి వచ్చిన కృష్ణ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపిగా ఎన్నికయ్యారు. 2009లో పద్మభూషన్ పురస్కారం అందుకున్న కృష్ణను ఆంధ్ర విద్యాలయం డాక్టరేట్, ఎన్టీఆర్ జాతీయ పురస్కారం, ఫీలంఫేర్ జీవితసాఫల్య పురస్కారాలు వరించాయి. సూపర్‌స్టార్ కృష్ణ మరణవార్త తెలిసిన వెంటనే ఆయన కుటుంబ సభ్యులు కుమారుడు మహేశ్‌బాబు, కొడలు నమ్రత, కుమార్తెలు, సోదరుడు ఆదిశేషగిరిరావు తదితరులు మంగళవారం ఉదయమే ఆసుపత్రికి చేరుకున్నారు. డాక్టర్లతో చర్చించిన అనంతరం మద్యాహ్నం 12.05నిమిషాలకు ఆసుపత్రి నుంచి నానక్‌రాంగూడలోని కృష్ణ నివాసం విజయకృష్ణ గార్డెన్స్‌కు పార్థీవదేహాన్ని తరలించారు. కృష్ణ మరణవార్త తెలుసుకున్న అభిమానులు భారీ ఎత్తున కాంటినెంటల్ ఆసుపత్రి వద్దకు చేరుకొని కడసారి చూసేందుకు ప్రయత్నించారు.

**ప్రముఖుల అశ్రునివాళి...**

సూపర్‌స్టార్ పార్థీవదేహానికి పలువురు సినీ, రాజకీయ రంగ ప్రముఖులు నివాళులు అర్పించారు. నానక్‌రాంగూడలోని కృష్ణ నివాసం విజయకృష్ణ గార్డెన్స్‌కు చేరుకున్న ప్రముఖులు సూపర్‌స్టార్ భౌతికకాయానికి నివాళులర్పించడంతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడులు కృష్ణ పార్థీవదేహానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.



వీరితో పాటు తెలంగాణ మంత్రులు కెటీఆర్, హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, తలసాని శ్రీనివాసయాదవ్, పార్లమెంటు సభ్యులు కొమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు ఆరెకపూడి గాంధీ, మాగంటి గోపినాథ్, మెగాస్టార్ చిరంజీవి, వెంకటేష్, పవన్‌కళ్యాణ్, మోహన్‌బాబు, ప్రబాస్, జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్ తేజ్, అల్లు అర్జున్, రాజేంద్రప్రసాద్, నాగబాబు, దగ్గుబాటి రాణా, నాగచైతన్య, అక్కినేని అఃల్, విజయ్ దేవరకొండ, రాఘవేంద్రరావు, సురేష్‌బాబు, దిల్‌రాజు, త్రివిక్రమ్, అడవి శేషు, శరత్‌కుమార్, కాసాని జ్ఞానేశ్వర్, కె.ఎ.పాల్,కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి, విజయేంద్రప్రసాద్, ఆర్.నారాయణమూర్తి, గద్దర్, పాటు పలువురు సినీ, రాజకీయ నాయకులు కృష్ణకు నివాళులర్పించారు.

**మంచి మిత్రుడిని కోల్పోయా: ముఖ్యమంత్రి కెసిఆర్**

సూపర్‌స్టార్ కృష్ణ పార్థీవదేహానికి నివాళులర్పించిన సిఎం కెసిఆర్ మహేశ్‌బాబును, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడుతూ కృష్ణ మ ృతితో వ్యక్తిగతంగా ఓ మంచి మిత్రుడిని కోల్పోయానని అన్నారు. గతంలో ఎన్నోసార్లు కృష్ణ ఇంటికి వచ్చిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ముక్కుసూటిగా మాట్లాడే మనిషి అని, విలక్షణ నటుడిగా గుర్తింపు పొందాడన్నారు. కృష్ణ నటించిన అల్లూరి సీతారామరాజు చిత్రాన్ని ఎన్నోసార్లు చూశానన్నారు. కృష్ణ కుమారుడు మహేశ్‌బాబుతో పాటు ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

**నేను చూసిన మొదటి సినీమా కృష్ణ నటించిన తేనే మనుషులు: చంద్రబాబు నాయుడు**

సూపర్‌స్టార్ కృష్ణ తెలుగు సినీ పరిశ్రమకు లెజెండ్ అని, తాను చూసిన మొదటి సినీమా కృష్ణ నటించిన తేనే మనుషులు అని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. నానక్‌రాంగూడలోని కృష్ణ నివాసం వద్ద సూపర్‌స్టార్ భౌతికకాయానికి నివాళులర్పించిన చంద్రబాబునాయుడు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త ఒరవడితో సినీమాలు తీయాలంటే కృష్ణ ముందుండే వారని, తెలుగు సినీమా డేరింగ్ హీరోగా కృష్ణ పేరు తెచ్చుకున్నారన్నారు. తాను విద్యార్థిగా ఉన్న సమయంలో తిరుపతికి వచ్చిన కృష్ణను చూసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.

**నేడు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు...**

సూపర్‌స్టార్ కృష్ణ అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఉత్తర్వులు జారీ చేశారు. జూబ్లిహిల్స్ మహాప్రస్థానంలో సూపర్‌స్టార్ అంత్యక్రియలను నిర్వహించేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపడుతుంది. బుధవారం మద్యాహ్నం అనంతరం కృష్ణ అంతిమ యాత్ర ప్రారంభం అవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. జూబ్లిహిల్స్ మహాప్రస్థానం వరకు అంతిమయాత్ర కొనసాగించి, సాంప్రదాయ పద్దతిలో, ప్రభుత్వ లాంఛనాలతో మహా ప్రస్థానంలో సూపర్‌స్టార్ అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## వారం - వర్జ్యం

16-11-2022 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
అష్టమి తె.03-49; ఆశ్లేష సా.04-10
వర్జ్యం తె.05-16 ల
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో మనస్పర్థలు. చిరు వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృషభం:** రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి బాగుంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. విద్యార్థులకు శుభ యోగం.

**కర్కాటకం:** ఆకస్మిక ప్రయాణ సూచన. శుభ కార్యాలకు హాజరవుతారు.

**సింహం:** ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వివాదాలు సమసిపోతాయి.

**కన్య:** క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**తుల:** సాహిత్య సభలు, సమావేశాలకు హాజరవుతారు. వృధా కాలక్షేపం మంచిది కాదు.

**వృశ్చికం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. కుటుంబ ఖర్చులు అధికం.

**ధనుస్సు**: ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** చర్చలు ఫలిస్తాయి. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**కుంభం:** పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**మీనం:** స్త్రీలకు స్థిరాస్తి కలిసొస్తుంది. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. వాహన యోగం.

-పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:15/11/22

DAY - SINGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 825924
2nd Prize Rs.7000/- 68222
3rd Prize Rs.3500/-
01265 16703 39654 48479 53080
72945 77914 78161 78382 99406
4th Prize Rs.200/-
0030 0355 3124 3156 3489 5387 5869
8855 9240 9708
5th Prize Rs.100/-
0130 0853 2909 4557 6291 6357 7354
7433 8342 8355
6th Prize Rs.50/-
0077 1807 3657 5511 6752 7921 8923
0391 1824 3971 5549 6879 8007 8940
0445 2133 4138 5550 6946 8074 8960
0484 2149 4257 5712 6998 8077 9056
0542 2269 4456 5871 7083 8078 9339
0543 2431 4646 5916 7095 8229 9628
0649 2788 4656 6082 7132 8339 9641
0844 2814 4691 6274 7157 8352 9717
1037 3060 4993 6368 7240 8399 9756
1133 3278 5195 6384 7259 8441 9862
1175 3293 5254 6462 7279 8545
1490 3309 5278 6523 7318 8568
1531 3352 5370 6544 7366 8752
1689 3497 5454 6639 7813 8773
1737 3629 5478 6696 7897 8863

DAY - KUIL SERIES Dr No:161
1st Prize Rs.100000/- 326597
2nd Prize Rs.7000/- 40175
3rd Prize Rs.3500/-
23522 28190 44493 47065 50639
56389 58300 75100 85196 96465
4th Prize Rs.200/-
1053 1543 1831 1927 2301 4839 5111
7212 9620 9796
5th Prize Rs.100/-
0115 2655 2898 4530 4656 6523 7795
9068 9375 9541
6th Prize Rs.50/-
0010 1396 2717 4115 5885 7089 8486
0049 1695 2817 4245 6015 7233 8611
0071 1764 2824 4295 6028 7243 8709
0188 1781 3014 4320 6078 7331 9042
0363 1790 3182 4325 6346 7336 9115
0397 2036 3185 4583 6393 7374 9391
0419 2068 3363 4607 6496 7523 9455
0517 2133 3393 5112 6522 7666 9518
0673 2252 3419 5240 6674 7817 9767
0686 2257 3494 5389 6723 7839 9812
0892 2322 3603 5459 6798 7894
0985 2333 3771 5494 6932 8015
0995 2395 3899 5750 6974 8028
1134 2537 3960 5855 7011 8123
1380 2593 4024 5861 7014 8378

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:15/11/22

DAY - ROSA SERIES Dr No:161
1st Prize Rs.100000/- 673759
2nd Prize Rs.7000/- 06638
3rd Prize Rs.3500/-
14472 15410 20962 27304 60125
60974 67072 79267 83966 92133
4th Prize Rs.200/-
0202 1638 2371 2442 3605 3788 6802
7532 9465 9772
5th Prize Rs.100/-
0065 0262 2573 2958 3105 5796 6612
7399 7471 7716
6th Prize Rs.50/-
0093 1548 2980 4031 6378 8420 9474
0110 1585 3167 4171 6526 8424 9501
0137 1610 3226 4605 6540 8426 9598
0366 1634 3292 4655 6549 8536 9657
0381 1792 3451 4666 6792 8568 9690
0446 1797 3459 5079 7247 8624 9731
0466 1932 3509 5168 7322 8816 9740
0577 1976 3660 5234 7341 8858 9933
0709 1987 3682 5495 7427 9024 9945
0885 2127 3803 5997 7584 9073 9970
0900 2137 3817 6093 7661 9109
1018 2468 3826 6221 7709 9161
1320 2523 3896 6291 7788 9349
1496 2608 3897 6311 8072 9410
1526 2741 4025 6319 8200 9417

DAY - DEER SERIES Dr No:161
1st Prize Rs.100000/- 942783
2nd Prize Rs.7000/- 25631
3rd Prize Rs.3500/-
02609 03179 24699 33036 36136
38059 46979 65296 90516 98182
4th Prize Rs.200/-
0785 1484 2684 5466 6318 6611 7037
7729 8202 8231
5th Prize Rs.100/-
0394 0531 1599 1687 1716 3295 4633
5740 5912 6447
6th Prize Rs.50/-
0108 1289 2831 4714 5781 7402 9249
0131 1399 2835 4759 5945 7665 9425
0135 1411 2842 4783 5961 7762 9491
0197 1497 2879 4855 6016 7784 9537
0391 1527 3048 4901 6480 7811 9569
0419 1568 3125 5134 7041 7836 9641
0481 1678 3163 5157 7129 7990 9666
0638 1679 3222 5283 7144 8019 9786
0697 1909 3352 5289 7231 8057 9907
0783 1987 3353 5333 7268 8196 9984
0841 1993 3515 5353 7270 8420
0977 2269 3793 5383 7341 8566
0998 2396 3938 5448 7350 8574
1187 2533 3977 5524 7384 8581
1286 2764 4248 5553 7393 8592

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:15/11/22

DAY - THANGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 414935
2nd Prize Rs.7000/- 10554
3rd Prize Rs.3500/-
22522 23699 27714 28661 29243
36472 84795 91306 91757 94427
4th Prize Rs.200/-
0403 0476 2191 2195 2413 5158 5756
5944 6355 9638
5th Prize Rs.100/-
0654 0659 2386 3101 4775 5451 5518
6548 8492 9754
6th Prize Rs.50/-
0045 1462 2744 4120 5280 7230 8807
0161 1540 2807 4392 5491 7235 8902
0256 1597 2992 4432 5515 7260 8996
0450 1646 3056 4440 5667 7345 9004
0502 1737 3090 4573 5919 7410 9087
0505 1897 3129 4593 5973 7465 9213
0689 1934 3291 4653 6078 7493 9479
0827 2047 3395 4865 6214 7737 9517
0866 2332 3469 4895 6344 7800 9671
1004 2487 3520 4901 6650 8181 9819
1126 2490 3647 4940 6748 8533
1172 2535 3738 4945 6829 8556
1277 2582 3774 5089 6922 8587
1330 2625 3778 5092 7044 8605
1380 2692 4030 5216 7213 8625

DAY - VAIRAM SERIES Dr No:20
1st Prize Rs.50000/- 328746
2nd Prize Rs.7000/- 22746
3rd Prize Rs.3500/-
11565 14991 21889 25871 26580
59039 77074 79232 83558 89497
4th Prize Rs.200/-
0286 2732 4042 4961 4995 5717 7162
7676 9262 9630
5th Prize Rs.100/-
1154 1827 2945 3006 3137 3306 4132
5222 5798 7865
6th Prize Rs.50/-
0002 1590 2710 4364 5648 7334 8864
0004 1637 2713 4427 5737 7594 8868
0132 1682 3384 4504 5835 7774 8890
0503 1810 3459 4576 5978 7811 8981
0602 1825 3554 4587 6175 7883 9271
0722 1954 3583 4844 6269 7920 9386
0751 2030 3646 4863 6398 7945 9444
0936 2108 3744 5003 6493 7966 9725
1199 2111 3928 5012 6556 8068 9845
1228 2187 3965 5050 6562 8102 9905
1303 2286 4163 5061 6642 8311
1352 2297 4178 5073 6726 8338
1408 2346 4191 5299 6836 8449
1515 2410 4195 5352 7005 8495
1521 2441 4337 5559 7196 8829

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:15/11/22

DAY - NALLANERAM SERIES Dr No:161
1st Prize Rs.50000/- 335163
2nd Prize Rs.7000/- 83822
3rd Prize Rs.3500/-
12256 18883 24124 27711 34539
35493 50251 68555 73150 79060
4th Prize Rs.200/-
0746 4783 5002 6086 6092 7047 8233
8482 9732 9744
5th Prize Rs.100/-
2350 3268 3616 5287 5443 5761 6562
7788 8963 9617
6th Prize Rs.50/-
0065 1129 2406 3922 5198 7791 8646
0173 1264 2437 4103 5448 7888 8992
0197 1289 2511 4156 5481 7894 9002
0305 1413 2528 4203 5560 7916 9391
0339 1543 2587 4222 5674 8021 9463
0449 1551 2714 4394 5863 8046 9502
0592 1566 2938 4492 5875 8055 9555
0606 1601 3018 4499 6331 8105 9558
0627 1971 3029 4528 6416 8145 9595
0689 2020 3058 4598 6513 8280 9736
0750 2042 3161 4786 7305 8298
0760 2075 3419 5045 7331 8455
1003 2225 3580 5068 7594 8481
1011 2354 3725 5099 7668 8543
1061 2401 3743 5144 7716 8546

DAY - MANI SERIES Dr No:20
1st Prize Rs.50000/- 561412
2nd Prize Rs.7000/- 11278
3rd Prize Rs.3500/-
11400 17375 24519 27621 35475
43274 57787 63479 65612 84362
4th Prize Rs.200/-
1331 1846 3425 3660 5277 5416 5503
7477 8430 8945
5th Prize Rs.100/-
0101 0901 1414 2127 3232 4009 4932
4985 7798 9616
6th Prize Rs.50/-
0038 2082 3325 5307 6332 7521 9187
0126 2116 3379 5453 6365 7548 9204
0373 2158 3440 5468 6392 7646 9375
0462 2294 3495 5593 6448 7651 9479
0482 2341 3524 5613 6568 8014 9526
0649 2404 3618 5673 6717 8043 9535
0746 2421 3777 5707 6827 8184 9623
1144 2461 3786 5794 7004 8204 9863
1356 2610 4241 5876 7006 8357 9895
1669 3013 4273 5927 7122 8385 9957
1834 3048 4368 5979 7261 8957
1844 3151 4468 6201 7348 9008
1862 3160 4928 6225 7460 9051
2006 3201 5170 6279 7473 9055
2058 3310 5212 6310 7509 9173

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:15/11/22

DAY - KUMARAN SERIES Dr No:161
1st Prize Rs.50000/- 622918
2nd Prize Rs.7000/- 42829
3rd Prize Rs.3500/-
25760 33353 36597 37550 43391
45465 46004 48367 72823 81792
4th Prize Rs.200/-
2243 3817 3843 5069 5357 5635 7612
8153 9713 9787
5th Prize Rs.100/-
0368 0886 1042 1576 2219 2539 3745
4694 5609 9957
6th Prize Rs.50/-
0127 1556 3226 4343 6097 7141 8542
0167 1624 3352 4347 6129 7217 8590
0271 1691 3394 4617 6231 7304 8682
0343 1955 3518 4652 6387 7342 9181
0352 2160 3608 4825 6446 7403 9355
0501 2161 3627 4959 6574 7414 9523
0727 2250 3635 5138 6659 7518 9699
1124 2332 3715 5190 6781 7679 9750
1188 2540 3863 5285 6817 7738 9812
1231 2726 3871 5287 6838 8005 9910
1266 2824 3986 5445 6877 8048
1379 2860 4061 5543 7058 8249
1402 2916 4079 5550 7088 8351
1494 3162 4295 5778 7131 8392
1495 3184 4298 5977 7136 8539

DAY - VISHNU SERIES Dr No:161
1st Prize Rs.50000/- 234815
2nd Prize Rs.7000/- 73690
3rd Prize Rs.3500/-
19536 22890 26609 36752 44442
46837 70491 76284 84724 97338
4th Prize Rs.200/-
0638 1032 2468 2551 2911 5008 5873
6920 7191 7263
5th Prize Rs.100/-
1634 2618 2634 4947 5830 6933 7559
7724 8774 9003
6th Prize Rs.50/-
0060 1462 3081 4346 5782 7907 9151
0152 1470 3146 4378 5810 8019 9215
0255 1662 3161 4403 5818 8022 9243
0396 1747 3290 4462 5897 8142 9445
0746 1791 3382 4543 6148 8147 9455
0766 1801 3424 4622 6154 8207 9797
0803 2145 3491 4702 6163 8358 9804
0896 2223 3515 4737 6507 8436 9810
0954 2299 3565 4833 6532 8572 9848
1053 2310 3590 4912 6591 8610 9895
1084 2383 3907 5002 6823 8686
1104 2607 3996 5167 6926 8838
1220 2879 4142 5337 7005 8841
1295 2921 4146 5727 7647 8853
1342 2976 4300 5734 7658 9077

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:15/11/22

SWARNALAXMI SERIES Dr No:161
1st Prize Rs.50000/- 795599
2nd Prize Rs.7000/- 16812
3rd Prize Rs.3500/-
16355 27408 38739 49533 51297
62140 62961 73859 84501 95246
4th Prize Rs.200/-
2260 4602 4770 4925 5026 5335 5508
6706 8883 9501
5th Prize Rs.100/-
0129 1437 2597 4300 5430 6430 6642
8492 8593 9368
6th Prize Rs.50/-
0077 1333 2646 3675 6192 7807 9158
0102 1349 2742 4005 6267 7818 9166
0109 1551 2801 4377 6280 7847 9226
0115 1663 2925 4538 6294 8104 9253
0151 1899 2952 4553 6298 8170 9311
0312 1980 3007 4667 6458 8424 9373
0357 1996 3090 4978 6494 8523 9398
0490 2006 3234 5040 6546 8534 9545
0573 2186 3390 5043 6660 8590 9569
0989 2315 3420 5351 6908 8605 9705
1096 2360 3449 5581 6925 8700
1145 2552 3479 5781 7197 8975
1151 2578 3565 5970 7243 8978
1307 2583 3596 5982 7246 9003
1327 2632 3668 6063 7452 9102

DAY - LION SERIES Dr No:20
1st Prize Rs.50000/- 948272
2nd Prize Rs.7000/- 15283
3rd Prize Rs.3500/-
15561 26473 37228 48383 48891
59465 61526 72529 83804 94506
4th Prize Rs.200/-
0940 2280 2681 2995 4397 5600 6395
7250 7578 8210
5th Prize Rs.100/-
0005 0156 5330 5536 6831 8534 8954
9088 9114 9813
6th Prize Rs.50/-
0091 1730 2929 4425 5877 7302 9516
0129 1789 3032 4581 6036 7458 9646
0220 1881 3266 4733 6068 7734 9688
0236 1912 3409 4889 6100 7955 9826
0358 1992 3417 4923 6251 8060 9828
0443 2157 3532 4999 6279 8225 9883
0496 2177 3676 5147 6320 8356 9887
0511 2183 3813 5217 6381 8512 9891
0582 2232 3906 5407 6500 8694 9903
0780 2263 4094 5413 6513 8721 9938
0893 2408 4095 5453 6628 9062
1044 2510 4265 5599 6703 9078
1371 2701 4288 5648 6704 9080
1402 2859 4344 5779 6757 9125
1680 2879 4360 5849 7254 9172

# కొత్త ప్రపంచాన్ని సృష్టించుకుందాం

>> కనుగొనాల్సిన అవసరం ఉందని, గత శతాబ్దంలో రెండో ప్రపంచ యుద్ధం, ప్రపంచంలో పెను విధ్వంసం సృష్టించిందన్నారు. ఆ తర్వాత శాంతిని నెలకొల్పేందుకు అప్పటి ప్రపంచ నేతలు తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు మనవంతు వచ్చింది. వాతావరణ మార్పులు, కరోనా మహమ్మారి, ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితులు ఇప్పుడు ప్రపంచంలో విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఈ పరిణామాల వల్ల ప్రపంచ సరఫరా శిధిలావస్థకు చేరుకున్నాయి. అందుకే మనమంతా కలిసి కట్టుగా ఉండాలి. ప్రపంచంలో శాంతి, సామరస్యం, భద్రతను పటిష్టం చేసేందుకు సమష్టి సంకల్పంతో ముందుకెళ్లడం చాలా ముఖ్యం. బుద్ధుడు, గాంధీ మహాత్ముడు నడిచిన నేలపై 2023లో జి-20 సదస్సు జరగనుంది. ఆ వేదికగా ప్రపంచ శాంతికి బలమైన సందేశం ఇస్తామని భారత్ నమ్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు.

ఈ సందర్భం రష్యా చమురు, గ్యాస్ కొనుగోళ్లపై పశ్చిమ దేశాల ఆంక్షల గురించి కూడా మోడీ ప్రస్తావించారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అందువల్ల ప్రపంచ వృద్ధికి భారత ఇంధన భద్రత కూడా అత్యంత ముఖ్యమైనది.

ఈ నేపథ్యంలో ఇంధన సరఫరాపై ఎలాంటి ఆంక్షలు, పరిమితులను మనం ప్రోత్సహించకూడదని, ఎనర్జీ మార్కెట్లో స్థిరత్వాన్ని తీసుకురావాలని కూడా ఆయన అన్నారు. ఇక పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ ఇంధనానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని స్పష్టం చేశారు. 2030 నాటికి మా విద్యుత్తులో సగం పునరుత్పాదక వనరుల నుంచి ఉత్పత్తి అవుతుంది. పునరుత్పాదక వనరుల ఇంధన ఉత్పత్తి కోసం అభివృద్ధి చెందుతున్న దేశాలకు స్థిరమైన సాంకేతికతను అందించడం, ఆర్థికంగా అండగా ఉండడం ముఖ్యం అని మోడీ వెల్లడించారు. అయితే ప్రపంచంలో నేడు చాలా చోట్ల ఆహార, ఆర్థిక సంక్షోభాలు ఏర్పడ్డాయని, దీని వల్ల ఎంతో మంది క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నారని కూడా ఆయన అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించడంలో ఐక్యరాజ్య సమితి లాంటి అంతర్జాతీయ సంస్థలు కూడా విఫలమవుతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. అలాంటి వారికి అండగా నిలబడేందుకు ఈ జి-20 వేదికగా కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరాన్ని మోడీ చెప్పారు.

# విద్యార్థులతో రాష్ట్రానికి కవచం

>> పీజీ సీట్లు,సూపర్ స్పెషాలిటీ సీట్లు మనం గణనీయంగా పెంచుకున్నామని తెలిపారు. గతంలో 531 పీజీ సీట్లు ఉంటే,ప్రస్తుతం 1,180 పీజీ సీట్లు అందుబాటులోకి వచ్చాయని, గతంలో సూపర్ స్పెషాలిటీ సీట్లు 70 మాత్రమే ఉంటే, ఈ రోజు 152 సీట్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. రత్నాల్లాంటి,వజ్రాల్లాంటి విద్యార్థులకు ఇది మంచి అవకాశం, దళిత,గిరిజన,బడుగు బలహీన,బీసీ,మైనారిటీ విద్యార్థులకు ఇదొక మంచి అవకాశం అని తెలిపారు. జనాభా నిష్పత్తికి అనుగుణంగా డాక్టర్లు అందుబాటులో ఉండటం ఎంత అవసరమో, పారా మెడికల్ సిబ్బంది ఉండటం అంతే అవసరం,అదే వైద్య రంగ పటిష్టతను సూచిస్తుందన్నారు. ఈ సంఖ్యను పెంపొందించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఈ దిశగా నర్సింగ్ కాలేజీలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, అన్ని ప్రాంతాల్లో సమతూకంగా ఉండేట్లు వీటి ఏర్పాటు జరుగుతున్నదన్నారు.

ములుగు,భూపాలపల్లి జిల్లాలు ఒకే నియోజకవర్గంలో ఉన్నా, వీటి సమగ్రాభివృద్ధి జరగాలని రెండు ప్రాంతాల్లో మెడికల్ కాలేజీలను మంజూరు చేశామన్నారు. కరోనా వంటి పాండమిక్ భయోత్పాతాన్ని మనం చేశామని, ఆ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వైద్య రంగాన్ని పటిష్టం చేస్తున్నామన్నారు. ఏ రకమైన ఇబ్బందులు వచ్చినా గొప్ప రక్షణ కవచంగా ఉండాలని వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకొని వేల కోట్ల రూపాయలు వెచ్చించి మెడికల్ కాలేజీలను నిర్మిస్తున్నదన్నారు.అన్ని రంగాల్లో తెలంగాణ ఆచరిస్తుందని, దేశం అనుసరిస్తున్నదని, వైద్య రంగంలో కూడా తెలంగాణను దేశం అనుకరించే విధంగా యువ రాష్ట్రమైన తెలంగాణ ఎదగడం నాకు సంతోషంగా ఉందన్నారు. పేదల ఆరోగ్య రక్షణ ప్రభుత్వ బాధ్యత కాబట్టి ఎంత ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం వెనుకాడదని తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా పారామెడికల్ కాలేజీలు త్వరలోనే ప్రారంభించుకునేలా వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు చర్యలు చేపడతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్‌రావుతో పాటు ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి, రవాణా మంత్రి పువ్వాడ అజయ్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ, కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పలువురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఫాంహౌస్ కేసు విచారణ

>> గమనార్హం. ఇదిలావుండగా ఫాం హౌస్ కేసులో సిట్ అధికారుల విచారణ తాలూకు వివరాలు 29వ తేదీ వరకు వీలైనంత వరకు ఎక్కువ హైకోర్టుకు అందించాల్సి వుంది. అయి తే ఇప్పటి వరకు ఈ కేసులో సిట్ అధికారులు కొంతమేరకే సమాచారం సేకరించారు. ఇదే సమయంలో ఈ కేసులో కీలకమైన 100 కోట్ల రూపాయల డబ్బుల విషయం ఇంకా తేలలేదు. అసలు ఈ డబ్బులు ఎక్కడున్నాయి...? అసలున్నాయా...? లేదా...? అనేది కూడా ఇంకా తేలలేదు. ఈ క్రమంలో 29వ తేదీ వరకు సిట్ అధికా రులు ఫాం కేసులో ఏ మేరకు పురోగతి సాధిస్తారేనేది చూడాల్సి వుంది. ఒకవేళ అప్పటి వరకు పూర్తిస్థాయిలో సమాచారం సేకరించకుంటే హైకోర్టును సిట్ అధికారు లు మరింత గడువు కోరే వీలుందని తెలుస్తోంది.

# జనాభా 800 కోట్లు

>> మంది నేటికీ ఆకలి బాధతో అలమటిస్తున్నారు. ఉక్రెయిన్ యుద్ధం ఆహార, ఇంధన సంక్షోభాలకు కారణమైంది. 1.4కోట్ల చిన్నారులు తీవ్ర పోషకాహార సమస్యతో బాధపడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆకలి, తదితర సమస్యల వల్ల 45శాతం చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారు. 2019-2022 మధ్య పోషకాహార లోపం బాధితుల సంఖ్య 15కోట్లు మేర పెరిగింది. 2021 నాటికి 69.8 కోట్లు తీవ్ర పేదరికంలో ఉన్నారు. దారుణమైన విషయం ఏమిటంటే, ప్రపంచంలోని ప్రజలు అందరికీ సరిపడా ఆహారం ఉంది. కానీ అది వృధా అవుతోంది. పంట సాగు నుంచి రిటైల్ చేసే వరకు 14శాతం, ఇళ్లు, రెస్టారెంట్లు, స్టోర్ల వద్ద 17శాతం వృధా అవుతోంది. క్రీస్తు పూర్వం 8000 సంవత్సరం సమయంలో ప్రపంచ జనాభా దాదాపు 50 లక్షలుగా ఉండేదని అంచ నా. క్రీస్తు శకం 1వ శతాబ్దం నాటికి అది 20 కోట్లకు చేరింది. కొన్ని అంచనాలు మాత్రం 30 కోట్లు, 60 కోట్లు అని కూడా చెబుతున్నాయి. 1804 సంవత్సరంలో ప్రపంచంలో మానవుల సంఖ్య 100 కోట్లకు చేరింది. పారిశ్రామిక విప్లవంతో ఆర్థిక పురోభివృద్ధి ఊపందుకుంది. వైద్యంలో అద్భుత పురోగతి వల్ల అకాల మరణాలు తగ్గిపోయాయి. ఫలితంగా సగటు ఆయుర్దాయం గణనీయంగా పెరిగింది. ఇది జనాభా పెరుగుదలకు దారితీసింది. ఈ నేపథ్యంలో ప్రపంచ జనాభా 200 కోట్ల స్థాయికి చేరుకోవడానికి 126 యేళ్లు పట్టింది. 300 కోట్ల మార్కుకు మరో 30యేళ్లు, 500 కోట్ల మార్కును తాకడానికి 13 యేళ్లు పట్టింది. 600 కోట్ల స్థాయిని మాత్రం చాలా వేగంగా 11 సంవత్సరాల్లోనేమానవాళి సాధించింది. అనంతరం 700కోట్ల స్థాయిని తాకడానికి 12 యేళ్లు పట్టింది. ఆ తర్వాత మళ్లీ పుష్కర కాలానికి నవంబరు 15, 2022 నాటికి 800 కోట్ల మార్కుకు చేరింది. 2023 నాటికి చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన దేశంగా భారత్ నిలుస్తుందని ఐక్యరాజ్యసమితి అంచనా వేస్తోంది. ప్రస్తుతం మన దేశంలో జనసంఖ్య 141.2 కోట్ల మేర అంచనా. 2025 నాటికి అది దాదాపు 170 కోట్లకు చేరుకోవచ్చని తెలుస్తోంది.

# సినీనటుడు కృష్ణ మృతికి సిపిఐ, సిపిఎం సంతాపం

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** సుప్రసిద్ధ సినీ నటుడు, మాజీ పార్లమెంటు సభ్యులు అయిన ఘట్టమనేని కృష్ణ మృతి చెందడం చాలా బాధాకరమని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సీపీఐ జాతీయ అల్లూరి సీతారామరాజు వంటి సామాజిక చిత్రాల్లో నటించడమే కాకుండా చాలా చిత్రాలను నిర్మించి ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నారని తెలిపారు. చిత్ర పరిశ్రమలో నూతన ప్రయోగాలు చేశారనానరు. కృష్ణ మృతి సినీరంగానికి, అభిమానులకు తీరని లోటన్నారు. కృష్ణ మృతిపట్ల సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## సీపీఐ నేతల సంతాపం

సూపర్ స్టార్ కృష్ణ మృతిపట్ల సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి సంతాపం తెలిపారు. సినిమాల్లో ఆయన వేసిన పాత్రలన్నీ ప్రత్యేకతను చాటుకున్నాయని అన్నారు. ఆయన మృతికి సంతాపం తెలిపుతూ.. కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు.


BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II
AT : TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD
OA No. 621 of 2022
Between :
H.D.F.C Bank Ltd ...Applicant
And
Mr.Syed Javed Alam ... Defendant/s
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1.Mr. Syed Javed Alam, S/o.Syed Asgar Alam, R/o # 16-3-839/2/5, Beside Max Hospital, Chanchalguda, Hyderabad-500059.
Also at : Mr. Syed Javed Alam, C/o # 17-8-91/2, Bagh E Jahanara,Guddibowli, Charminar, Hyderabad-500023. ...Defendant/s
Please take the summons in the above O.A. No. 621/2022 filed by the applicant for recovery of money of Rs.28,01,213.69/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 23/12/2022.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such specified by application under serial number 3A of the original application, pending hearing and disposal of the application for the attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 23/12/2022 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 9th day of November, 2022.
(By order of the Court)
Signature of the Office Authorised to issue Summons



BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II
AT : TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD
OA No. 620 of 2022
Between :
H.D.F.C Bank Ltd ...Applicant
And
Mrs. Arshiya Jabeen ... Defendant/s
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1.Mrs. Arshiya Jabeen, W/o. Abdul Hameed, R/o # 17-1-54 to 57, Edi Bazar, Main Road, Near Bandnaka, Hyderabad-500023.
Also at : Mrs. Arshiya Jabeen, C/o H.No.18-8-589/130, SRT Colony, Edi Bazar, Yakapura, Chaminar, Hyderabad-500023. ...Defendant/s
Please take the summons in the above O.A. No. 620/2022 filed by the applicant for recovery of money of Rs.31,15,322.14/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 23/12/2022.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such specified by application under serial number 3A of the original application, pending hearing and disposal of the application for the attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 23/12/2022 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 9th day of November, 2022.
(By order of the Court)
Signature of the Office Authorised to issue Summons



BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II
AT : TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD
OA No. 617 of 2022
Between :
H.D.F.C Bank Ltd ...Applicant
And
Mr. Mohammed Mubeenuddin ... Defendant/s
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1.Mr. Mohammed Mubeenuddin, S/o. Mohd. Shiak Moinuddin, R/o # 18-1-404/1/C, Beside Axis Bank, Yousuf Plaza, Chandrayangutta, Hyderabad-500005.
Also at : Mr. Mohammed Mubeenuddin, C/o H.No.17-1-259/1, Parveen Manzil, Near Mama Bakhtewur Hott, Santosh Nagar,Hyderabad-500029. ...Defendant/s
Please take the summons in the above O.A. No. 617/2022 filed by the applicant for recovery of money of Rs.37,75,910.25/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 23/12/2022.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such specified by application under serial number 3A of the original application, pending hearing and disposal of the application for the attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 23/12/2022 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 9th day of November, 2022.
(By order of the Court)
Signature of the Office Authorised to issue Summons


# సాహస ప్రయోగాల 'సూపర్‌స్టార్'

- తొలి కౌబాయ్, తొలి సినిమా స్కోప్, తొలి 70ఎంఎం తొలి డిటిఎస్.. కృష్ణకే సొంతం



సూపర్‌స్టార్ కృష్ణ పూర్తి పేరు శివరామకృష్ణమూర్తి. ఇంటిపేరు ఘట్టమనేని. కృష్ణ 1943, మే 31న గుంటూరుజిల్లా తెనాలి సమీపంలోని బుర్రిపాలెం అనే గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించారు. ప్రాథమిక విద్య సొంతూరులో పూర్తి చేశారు. ఎస్ఎస్‌సి తెనాలిలో, ఇంటర్‌మీడియట్ నర్సాపురంలో, బిఎస్‌సి ఏలూర్‌లోని సిఆర్ఆర్ కాలేజీలో పూర్తి చేశారు. చదువుకునే రోజుల్లోనే నటన మీద ఆసక్తి ఉండేది. తొలి ప్రయత్నంగా పదండి ముందుకు, కులగోత్రాలు, పరువు ప్రతిష్టలాంటి చిత్రాల్లో చిన్న చిన్న పాత్రల్లో నటించినా గుర్తింపు రాలేదు. ఆదుర్తి సుబ్బారావు కొత్త వాళ్లతో తేనె మనసుల్ను సినిమా నిర్మిస్తున్నట్లు 1964లో పత్రికలో ప్రకటన ఇచ్చారు. దాంతో, ఆ సినిమాలో అవకాశం కోసం ప్రయత్నించి పలువురి నుంచి పోటీని ఎదుర్కొని చివరికి హీరోగా మొదటి అవకాశాన్ని దక్కించుకున్నారు. 1965 మార్చి 31న ఆ సినిమా విడుదలైంది. ఆ సినిమా హిట్ కావడంతో కృష్ణ హీరోగా కన్నె మనసుల్ను పేరుతో ఆదుర్తి మరో సినిమా తీశారు. అయితే, ఈ సినిమా పరాజయం పాలైంది. కానీ, అదే సమయంలో డుండి గూడచారి 116లో కృష్ణకు అవకాశమిచ్చారు. 1966, ఆగస్టు 11న ఈ సినిమా విడుదలైంది. ఈ సినిమా హిట్ సాధించింది. దాంతో, యాక్షన్ హీరోగా కృష్ణ సినీ రంగంలో స్థిరపడ్డారు. తన జీవితకాలంలో మొత్తం 350 చిత్రాల్లో కృష్ణ నటించారు. హీరోగా ఒక ఏడాదిలో అత్యధిక సినిమాలు విడుదలైన రికార్డు కృష్ణ పేరుతోనే నమోదైంది. తెలుగులో తొలి కౌబాయ్ (మోసగాళ్లకు మోసగాడు), తొలి సినిమా స్కోప్( అల్లూరి సీతారామరాజు) , తొలి 70 ఎంఎం( సింహాసనం) సినిమాలు కూడా కృష్ణ పేరుతోనే నమోదయ్యాయి.

హైదరాబాద్‌లో 1983లో పది ఎకరాల స్థలంలో పద్మాలయా స్టూడియోను కృష్ణ నిర్మించారు. అంతకుముందే పద్మాలయ బ్యానర్‌పై తానే సినిమాలను నిర్మించడం ప్రారంభించారు. మోసగాళ్లకు మోసగాడు, పాడిపంటలు, అల్లూరి సీతారామరాజులాంటి చిత్రాలను కృష్ణ నిర్మించారు. దర్శకుడిగా సింహాసనం, కొడుకు దిద్దిన కాపురం, నాగాస్త్రం చిత్రాలను తీశారు. కృష్ణ 100వ చిత్రంలో అల్లూరి సీతారామరాజు ఆయనకు చిరకాల గుర్తింపును తెచ్చింది. కృష్ణ 200వ చిత్రం ఈనాడు, 300వ చిత్రం తెలుగు వీర లేవరా.. కృష్ణకు నిర్మాతల హీరోగా కూడా పేరుంది. తాను హీరోగా నటించిన సినిమాల వల్ల నిర్మాతలకు నష్టం వచ్చినట్లు తెలిస్తే..తనకిచ్చిన పారితోషికాన్ని వెనక్కి ఇచ్చేవారన్న పేరుంది. ఆయణ్ని ఆ తర్వాత మరికొందరు హీరోలు ఆదర్శంగా తీసుకోవడం గమనార్హం. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు కథతో సినిమా తీయాలన్న



ఆలోచన ఎన్‌టిఆర్ కూడా చేశారు. అయితే, కృష్ణ హీరోగా వచ్చిన ఆ సినిమాను చూసిన తర్వాత ఎన్‌టిఆర్ ఆ ఆలోచన విరమించుకున్నారు. ఆ సినిమాలో కృష్ణ నటనను చూసిన ఎన్‌టిఆర్..తాను అంతకన్నా బాగా తీయలేనన్న నిర్ణయానికొచ్చినట్లు చెబుతారు.

## పద్మభూషణ్‌సహా పలు అవార్డులు

పలు అవార్డులు కృష్ణను వరించాయి. 1976లో అప్పటి కేంద్ర కార్మికశాఖమంత్రి కెవి రఘునాథరెడ్డి చేతులమీదుగా కృష్ణకు నటశేఖర్ణ బిరుదు ఇచ్చారు. 1997లో ఫిల్మ్‌ఫేర్ జీవిత సాఫల్య పురస్కారం, 2003లో ఎన్‌టిఆర్ జాతీయ పురస్కారం, 2009లో పద్మభూషణ్



పురస్కారం కృష్ణకు లభించాయి. కృష్ణ గౌరవార్థం ఆస్ట్రేలియా ప్రభుత్వం ఓ పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేసింది.

## సూపర్‌స్టార్‌గా వరుసగా నాలుగుసార్లు

1970, 80లలలో సినిమా వార పత్రికో జ్యోతిచిత్ర సూపర్ స్టార్ పోటీలు నిర్వహించేది. తెలుగు హీరోల మధ్య ఆ పోటీ నిర్వహించేది. ఎవరి అభిమానులు వారి హీరోలకు బ్యాలెట్ ద్వారా ఓటింగ్‌లో పాల్గొనేవారు. ఆ పోటీల్లో కృష్ణ వరుసగా నాలుగుసార్లు సూపర్‌స్టార్‌గా ఎన్నికయ్యారు. దాంతో, కృష్ణకు సూపర్‌స్టార్ అన్న పేరు స్థిరపడింది. తెలుగు సినీ చరిత్రలో ఏ హీరోకు లేనివిధంగా కృష్ణకు 2500 అభిమాన సంఘాలు ఉండేవి.

## రాజీవ్ ప్రోత్సాహంతో రాజకీయల్లోకి..

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ప్రోత్సాహంతో కృష్ణ కొంతకాలం రాజకీయాల్లోనూ ఉన్నారు. 1989లో ఏలూరు నుంచి కాంగ్రెస్ తరఫున లోక్‌సభకు పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత 1991లో గుంటూరు నుంచి పోటీ చేసి టిడిపి అభ్యర్థి బోళ్ల బుల్లిరామయ్య చేతిలో ఓడిపోయారు. 1991లో రాజీవ్‌గాంధీ హత్యానంతరం రాజకీయాలకు దూరంగా జరిగారు. కృష్ణకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య ఇందిరాదేవి. ఆమె ఇటీవలే మరణించారు. రెండో భార్య విజయనిర్మల. ఈమె 2019 జూన్ 27న మరణించారు. తోటి నటి అయిన విజయనిర్మలను 1969లో ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కృష్ణ నటించిన పలు చిత్రాలకు విజయనిర్మల దర్శకురాలిగా వ్యవహరించారు. కృష్ణకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. కుమారులు రమేశ్‌బాబు, మహేశ్‌బాబు. కుమార్తెలు పద్మావతి, మంజుల, ప్రియదర్శిని. వీరంతా మొదటి భార్య సంతానమే. రమేశ్‌బాబు ఈ యేడాది జనవరి 8న మరణించారు.

# ఒకే యేడాదిలో ముగ్గురు..

- తీవ్ర విషాదంలో మహేష్‌బాబు కుటుంబం
- కొద్దినెలల క్రితమే సోదరుడు రమేష్‌బాబు, తల్లి ఇందిరాదేవి మృతి

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** మనకు బాగా కావాల్సిన వారు దూరమైతే ఆబాధ వర్ణనాతీతం, కన్నవారు, తోబుట్టువులు తిరిగిరాని లోకాలకు వెళ్లడం మాటలకందని విషాదం. అలాంటిది నెలల వ్యవధిలోనే ముగ్గురు కుటుంబ సభ్యులను కోల్పోయారు. ప్రముఖ నటుడు మహేష్‌బాబు, తన సోదరుడు రమేష్‌బాబుని పోగొట్టుకున్న బాధలో ఉన్న మహేశ్ కోలుకునేలోపే ఆయన తల్లిఇందిరా దేవి చనిపోయారు. ఆబాధనుంచి తేరుకునే లోపు తండ్రి కృష్ణమరణం అయన్ను మళ్ళీ విషాదంలోకి నెట్టివేసింది. ఈకష్టకాలంలో మహేశ్‌కు శక్తినివ్వాలంటూ అభిమానులు దైవాన్ని ప్రార్థిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా ఆయన ధైర్యాన్నిస్తున్నారు. ఈఏడాది జనవరి 8న మహేష్ సోదరుడు రమేష్ బాబు (నటుడు, నిర్మాత 'కాలేయ సంబంధిత వ్యాధితో మరణించగా, ఆయన తల్లి ఇందిరా దేవి ఆనా రోగ్యంతో సెప్టెంబర్ 28న కన్నుమూశారు. ఇప్పుడు తండ్రి కృష్ణ మహేశ్‌కు దూరమ య్యారు.

## వెక్కివెక్కి ఏడ్చిన మోహన్‌బాబు

ఎన్నో సినిమాల్లో కృష్ణతో కలిసి నటించిన మోహన్‌బాబు ..కృష్ణ భౌతిక కాయాన్ని చూడగానే బావోద్వేగానికి గురయ్యారు. కృష్ణ పార్థికదేహం వద్దకు వచ్చి 'సోదరా.. సోదరా' అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఓదార్చే ప్రయత్నం చేసినా.. మోహన్‌బాబు దుఃఖాన్ని నియంత్రించుకోలేకపోయారు. అనంతరం మహేశ్‌బాబును హత్తుకుని ధైర్యం చెప్పారు. మహేష్ కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. కృష్ణ హఠాననమరణం తనని తీవ్రంగా కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణ నటించిన ఎన్నో చిత్రాల్లో మోహన్‌బాబు ప్రతినాయకుడిగా నటించిన సంగతి తెలిసిందే. అంతేకాదు ఇద్దరూ కలిసి నాలుగైదు చిత్రాల్లో కథానాయకులుగానూ మెప్పించారు.

# నేడు సినిమా పరిశ్రమ బంద్

## కృష్ణ మృతి పట్ల నిర్మాతల మండలి నిర్ణయం

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** ప్రముఖ నిర్మాత, దర్శకులు, పద్మాలయా స్టూడియో అధినేత సూపర్ స్టార్ కృష్ణ మృతికి తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి తీవ్ర దిగ్భ్రాంతి, తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. కృష్ణ మృతికి గౌరవ సూచకంగా శ్రద్ధాంజలి ఘటిస్తూ ఈ నెల 16న తెలుగు చలనచిత్ర పరిశ్రమ మూసివేయబడుతుందని నిర్మాత మండలి గౌరవ కార్యదర్శులు టి ప్రసన్నకుమార్, మోహన్ మంగళవారం తెలిపారు.

## తెలంగాణ సినీ సంఘాల సంతాపం

సూపర్ స్టార్ కృష్ణ మృతి పట్ల తెలంగాణ సినిమా సంఘాలు తీవ్ర దిగ్భ్రాంతి, విచారాన్ని వ్యక్తం చేశాయి. కృష్ణ మృతి యావత్ సినిమా రంగానికి తీరని లోటని తెలిపారు. సినీ రంగంలో కొత్త కొత్త ప్రయోగాలు చేసి చిత్రపరిశ్రమ స్థాయిని పెంచేందుకు కారణ మయ్యారని కొనియాడారు. కృష్ణకు సంతాపం తెలిపిన వారిలో తెలంగాణ సినిమా ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి హెచ్ మూర్తి, తెలంగాణ సినిమా అండ్ టీవీ స్టిల్ ఫొటోగ్రాఫర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కర్ణకోట వెంకటేష్, ప్రధాన కార్యదర్శి వంగర శ్రీనివాస్, తెలంగాణ సినిమా అండ్ టీవీ డబ్బింగ్ ఆర్టిస్ట్ యూనియన్ ప్రెసిడెంట్ కవితాఝూన్సీ తదితరులు ఉన్నారు.

# ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ ప్రిలిమ్స్ లోపాలను సరిచేయాలి

## సిఎం కెసిర్‌కు కూనంనేని సాంబశివరావు లేఖ

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** ఎస్ఐ మరియు పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ నప్రిలిమ్స్ పరీక్షలో జరిగిన లోపాలను సరిచేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు ఆయన మంగళవారం లేఖ రాశారు. పోలీస్ రిక్రూట్‌మెంట్ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని.. ఈ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా ప్రిలిమ్స్ పరీక్షకు దాదాపుగా 7 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారని గుర్తు చేశారు. ఈ పరీక్షలో దాదాపు 22 తప్పుడు ప్రశ్నలు వచ్చాయని.. దీంతో అభ్యర్థులు పరీక్షకు తర్ఫీదు అయిన పద్ధతిలో పరీక్షా పత్రం లేకపోవడంతో అభ్యర్థులు తీవ్ర అయోమయానికి గురయ్యారని లేఖలో పేర్కొన్నారు. తప్పుగా ముద్రించిన ప్రశ్నలు గుర్తించకుండా ఫలితాలు వెల్లడించడంతో ఉత్తీర్ణత 31 శాతానికి తగ్గిపోయిందన్నారు. ఎక్కువ మంది అర్హత సాధించలేకపోయారని అభ్యర్థుల వ్యక్తిగత మార్కుల ఫలితాలు ఇందువెంట తెలుపకపోవడంతో అభ్యర్థులలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ప్రశ్నాపత్రంలో సూచించిన నిబంధనల ప్రకారం మార్కుల మూల్యాంకనం చేయలేదని అభ్యర్థులు తెలియజేస్తున్నారని సీఎంకి రాసిన లేఖలో పేర్కొన్నారు. కావున పోలీస్ రిక్రూట్‌మెంట్ ప్రిలిమ్స్ పరీక్షలో జరిగిన తప్పుడు ప్రశ్నలకు మార్కులను కలుపుతూ మార్కులతో కూడిన ఫలితాలను విడుదల చేయాల్సిందిగా కోరుతూ సీఎం కేసీఆర్‌కి రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో తాజా కేసులు 25

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 15:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 25 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,914పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 6616 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,80,28,321మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,558మంది కోలుకోగా (99.48శాతం) మంగళవారం 46 మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 245కు చేరింది. మంగళవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 14 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# యాదవుల సంస్కృతీ సంప్రదయాలకు ప్రతిబింబం సదర్ వేడుక

## సూర్యాపేటలో రెండు కోట్లతో యాదవ భవనానికి శంకుస్థాపన?

**ప్రభాతవార్త సూర్యాపేట:** యాదవుల సంస్కృతి సంప్రదాయాలను సదర్ వేడుకలు ప్రతిబింబిస్తాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలో మొట్టమొదటి సారిగా యాదవ సంఘం సదర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేటలోని ప్రభుత్వ జూనియర్ కళా?ల అవరణ లో జరిగిన ఆత్మీయ సదర్ మహా సమ్మేళన వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి యాదవుల తో కలిసి సదర్ సంబరాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ యాదవులకు వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద జాతర గా పేరొందిన పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర నిర్వహణ కోసం త్వరలోనే శాశ్వత కమిటీ నీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీంతో పాటు సూర్యాపేట జిల్లా కేంద్రం లో రెండు కోట్ల రూపాయల వ్యయం తో యాదవ సంఘం భవనానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ హయంలోనే యాదవులకు సామాజిక వర్గ , రాజకీయ పరంగా సరైన గుర్తింపు లభించిందన్నారు. తెలంగాణ రాక ముందు గొల్ల కురుమలను, కుల వృత్తులను పట్టించుకున్న వారే లేరని మంత్రి అన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు రెండు లక్షల 21 వేల మంది సబ్యులు మాత్రమే గొర్రెల పెంపకం దారుల సొసైటీ లో సబ్యులుగా ఉండేవారని, కేసీఆర్ అధ్వర్యంలో ని టీ.ఆర్.ఎస్ ప్రభుత్వం వచ్చాక ఆ సంఖ్య నేడు ఏడు లక్షల 61 వేలకు పెరిగిందని మంత్రి గుర్తు చేశారు. 11 వేల కోట్ల రూపాయల తో యాదవ సోదరులకు రెండు విడుతల్లో గొర్రెల ను పంపిణీ చేస్తున్న రాష్ట్రం దేశం లో తెలంగాణ మాత్రమే అని మంత్రి పేర్కొన్నారు. మొన్నటి వరకు రాష్ట్ర రాజదాని వరకే పరిమితమైనా, నేడు రాష్ట్ర నలుమూలలకు వ్యాపించిన సదర్ ఉత్సవాలనూ వచ్చే ఏడాది నుండి ప్రభుత్వం తరఫున అధికారికంగా నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది సదర్ పండుగ లో తన సొంత దున్న పోతులతో వేడుకలను నిర్వహిస్తానని మంత్రి తెలిపారు.. ఈ సందర్భంగా దున్న రాజులతో యాదవులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. దున్నపోతుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వాటిని సుందరంగా అలంకరించి ఊరేగించారు. వీటి వెంట ఈలలు, డ్యాన్సులు, మ్యూజిక్కులతో కుర్రకారు ఎంజాయ్ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానాయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, కోదాడ ఎమ్మెల్యే బొల్లం లింగయ్య యాదవ్, సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్, రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దూది మెట్ల తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అవినీతి పాలన పెరిగిపోయింది

- ప్రాజెక్టుల పేరుతో టిఆర్ఎస్ కమీషన్ల దందా
- మతాల మధ్య చిచ్చు పెడుతోన్న బిజెపి
- సమస్యలు తెలుసుకోవడానికే పాదయాత్ర: షర్మిల

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజలలో మమేకమై వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రజాప్రస్థానం పాదయాత్ర కొనసా గుతుందని వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి మండలం రుక్మాపూర్, కరీంనగర్ రూరల్ మండలం, కరీంనగర్‌లో షర్మిల పాదయాత్ర కొనసాగింది. షర్మిల పాదయాత్రలో బిజెపి, టిఆర్ఎస్ పార్టీ నాయకులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద వైఎస్ఆర్‌టపి భారీ బహిరంగ సభ నిర్వహించి పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రసంగించారు. రాష్ట్రంలో అవినీతి పాలన పెరిగిపోయిందని, ప్రాజెక్టుల పేరుతో టిఆర్ఎస్ కమీషన్ల దందా చేస్తుందని షర్మిల ఆరోపించారు. కరీంనగర్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించింది స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని తెలిపారు. ప్రాజెక్ట్ కట్టింది కమీషన్ల కోసమా రైతులకు సాగు నీరు అందించేదుకా అని ప్రశ్నించారు. నీళ్ళు, నిధులు ఎక్కడ ఉన్నాయో టిఆర్ఎస్ నాయకులు చెప్పాలన్నారు. కరీంనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి గంగుల కమలాకర్ ఇక్కడ ఏం అభివృద్ధి చేశారో ప్రజలు అంతా గమనిస్తున్నారని అన్నారు. గంగుల కమలాకర్ గ్రానైట్ మాఫియా, ఇసుక మాఫియా, భూమాఫియాను పెంచి పోషిస్తూ కరీంనగర్‌కు డాన్ అయ్యాడని ఆరోపించారు. గంగుల ఇంట్లో ఇడి, ఐటి సోదాలు కూడా చేసిందన్నారు. బీసి సంక్షేమ మంత్రి గంగుల బీసిల కోసం ఏం పోరాటం చేస్తున్నారన్నారు. తెలంగాణ నీళ్ళ, కరెంటు, ప్రాజెక్టులు ఎత్తుకుపోతామని బుర్ర లేని మంత్రి బుర్రలేని మాటలు చేస్తున్నారని మండిపడ్డారు. కొత్త బిచ్చగాడు పొద్దు ఎరగడు అన్నట్లు కొంతమంది ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

ప్రజలకు సేవ చేయాలనే, ఎండిన పడి పాదయాత్ర చేయాలనే, ప్రజల దగ్గర ఉండాలని పిచ్చి మాత్రమే తనకుందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ రాష్ట్రంలో అవినీతి జరుగుతుంటే ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. గ్రానైట్ మాఫియా మీద ఎందుకు మాట్లాడడం లేదు. ఈడి వచ్చి సోదాలు చేస్తుంటే ఒక్క మాట కూడా బండి సంజయ్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఎందుకంటే బండి సంజయ్, మంత్రి గంగుల ఇద్దరు ఒక్కటే అని అన్నారు. అన్నిట్లో ఇద్దరికి వాటాలు ఉన్నాయని ఆరోపించారు. స్మార్ట్ సిటి అని చెప్పి నిధులు వస్తే ఏం చేశారో ప్రజలకు తెలపాలన్నారు. మతం పేరుతో రాజకీయాలు తప్పా, ప్రజల కోసం ఏనాడు మాట్లాడలేదని తెలిపారు. మత పిచ్చి మాటలు మాట్లాడుతుంటే కనీసం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అన్నారు. మత పిచ్చి ఉన్న వాళ్లే బిజెపికి కావాలన్నారు. బిజెపి ఎన్ని మాటలు చెప్పింది. మరి ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. యూనివర్సిటిలో కనీసం రెగ్యూలర్ ప్రొఫెసర్లు కూడా లేరని అన్నారు. నిరుద్యోగులపై సవతి తల్లి ప్రేమను ప్రభుత్వం చూపిస్తుందన్నారు. వైఎస్సార్ అందించిన ప్రజా సంక్షేమ పాలన, పథకాలు కావాలంటే రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని ప్రజలు గెలిపించాలని కోరారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న వైఎస్ షర్మిల


hmda
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్సు, అమీర్‌పేట, హైదరాబాద్-82
బహిరంగ ప్రకటన, ప్లానింగ్ విభాగము
ఫైల్ సం.055624/SMD/LT/U6/HMDA/2022
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా M/s. ఫోనిక్స్ ఐటి స్పేస్ ప్రై. లిమిటెడ్ వారు రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండలం, మామిడిపల్లి గ్రామంలోని సర్వే నెం.41,42,43,56,57,58,59,60,63 మరియు 64లలో 1,73,405.44 చ.మీటర్ల విస్తీర్ణం గల భూమి యందు గల ఖాళీ ప్లాట్లకు ఫైల్ సం.032755/SMD/LT/U6/HMDA/06072021 ద్వారా గతంలో ఆమోదించబడిన డ్రాఫ్ట్ లేఅవుట్‌నకు కొద్దిపాటి ఆధునీకరణలు కోరుచూ రివిజన్/మార్పు కోసం దరఖాస్తును ఇచ్చియున్నారు. కావున, రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండలం, మామిడిపల్లి గ్రామంలోని సర్వే నెం.లు41,42,43,56,57,58,59,60,63 మరియు 64లలో లేఅవుట్ అనుమతులు గల స్థల యజమానులు/కొనుగోలుదారులు/ఒప్పందందారులు ఏవేని అభ్యంతరములు/సలహాలు ఉన్నట్లయితే, వాటిని రాతపూర్వకంగా ఈ కార్యాలయానికి ఇట్టి ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోపుగా విన్నవించు కొనవలెను. ఒకవేళ ఈ కార్యాలయము నందు పైన తెలిపిన కాలపరిమితిలోగా ఎటువంటి అభ్యంతరములు/సలహాలు స్వీకరించబడని పక్షంలో, డ్రాఫ్ట్ లేఅవుట్ అనుమతి మార్పును కోరుతూ దరఖాస్తుదారు పెట్టుకొన్న అభ్యర్థనకు ఈ కార్యాలయము నందు లభ్యంగా గల భౌతిక పత్రాల ఆధారంగా పరిశీలింపబడును.
DIPR.No.9032-PP/CL/Advt/1/2022-23, తేది: 15.11.2022 సం/- ప్లానింగ్ అధికారి (RR), శంషాబాద్ జోన్, HMDA



భారత్ డైనమిక్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
రక్షణ మంత్రిత్వ శాఖ, గచ్చిబౌలి, హైదరాబాద్-500032
Ref: BDL/CC/OT/GT/005/2022-23 తేది:16/11/2022
స్వదేశీ పోటీతత్వ బిడ్డింగ్ ఆహ్వాన ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన

| క్ర. సం. | టెండరు ID | వివరణ | అంచనా (రూ.లలో) |
|---|---|---|---|
| 1 | 64556 | BDL, KBU వద్ద ప్రహరీగోడ వెంట జీపు యందు వెళ్ళగలిగే ప్రస్తుతం ఉన్న బాటకు మరమ్మతులు మరియు వెడల్పీకరణ. | 141.31 లక్షలు |
| 2 | 64774 | BDL–KBU వద్ద APP పొరకు 4 మి.మీ. మందంతో వాటర్ ప్రూఫింగ్ పనులు. | 674.99 లక్షలు |

మరిన్ని వివరములకు దయచేసి వెబ్‌సైటు https://bdltenders.abcprocure.com ను చూడగలరు. బిడ్‌లను ఆన్‌లైన్ యందు మాత్రమే సమర్పించవలెను. "ఏదేని సవరణ ఉన్నట్లయితే వార్తాపత్రికలలో కాకుండా మా యొక్క ఇ-పోర్టల్ ద్వారా మాత్రమే జారీ చేయబడుతుంది".
• బిడ్డర్లు (సివిల్ కాంట్రాక్టర్లు/సర్వీసు ప్రొవైడర్లు/సబ్-కాంట్రాక్టర్లు/సరఫరాదారులు) BDL వెబ్‌సైట్ http://172.25.1.64/bdldesign/login.Php యందు వ్యాపార ప్రతిపాదనల కోసం దరఖాస్తు చేసుకోగలరని కోరుచున్నాము.
డిప్యూటీ జనరల్ మేనేజరు (కార్ప్ కమర్షియల్)

వార్త

ప్రతి విషయాన్ని స్పష్టంగా చూడగలవాడే మేధావి.

-జాన్సన్

# వందకోట్లు పెరిగిన జనాభా!


ప్రపంచంలో అత్యంత అరుదైన చరిత్ర నేడు నమోదయింది. గడచిన వారం రోజులుగా ప్రపంచదేశాల్లో ఆసక్తిని పెంచుతున్న జనాభా నమోదు మంగళవారంతో ముగిసింది. బ్రిటన్‌లో ఒకచిన్నారి జన్మించడంతో ప్రపంచజనాభా 800 కోట్లకు చేరుకుంది. ఐక్యరాజ్యసమితి అధికారికంగా ఈ ప్రకటనచేసింది. ఇదేతీరులో జనాభా పెరుగుతూ పోతోంది. ప్రపంచదేశాల్లో కొన్నింట జనాభాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటుండగా మరికొన్ని దేశాల్లో ఎలాంటిపరిమితులు లేవు. వృద్ధజనాభా పెరిగిపోతున్న దేశాల్లో ఇప్పటివరకూ ఉన్న ఆంక్షలను సడలించి ఇద్దరు ముగ్గురు పిల్లలవరకూ అనుమతులిస్తున్నారు. ఐక్యరాజ్య సమితి అంచనాలప్రకారం చూస్తే మంగళవారం మధ్యాహ్నం 1.30 గంటలకు బ్రిటన్‌లో జన్మించిన చిన్నారితో ప్రపంచ జనాభా 800 కోట్లకు నమోదయింది. గడచిన 24 ఏళ్లుగాచూస్తే ప్రపంచ జనాభా 200కోట్లకుపైగా పెరిగింది. 1998లో 600కోట్లుగా ఉన్న ఈ జనాభా 2010 నాటికి 700కోట్లకు చేరింది. ఆ తర్వాత 12ఏళ్లకు అంటే ఈ ఏడాదినాటికి 100కోట్లు జనాభా పెరిగి నేటికి 800 కోట్లకు చేరుకున్నట్లు ఐక్యరాజ్యసమితి నివేదికలు వెల్లడిస్తున్నాయి. జనాభా 100 కోట్లు పెరగడానికి 1800 సంవత్సరాలు పట్టిందని అంతర్జాతీయ అంచనాలున్నాయి. ప్రపంచంలోని అగ్ర రాజ్యాలతోపాటు అభివృద్ధి చెందిన దేశాల్లో ఆరోగ్యవనరులు పెరగడం, ఆర్థికవృద్ధి, ప్రగతి ఆధారంగాపారిశ్రామిక విప్లవాలు చోటుచేసుకోవడం వంటి వాటితో జనాభా కూడా వృద్ధిచెందుతోంది. ఆరోగ్యకరమైన శిశువులు జన్మిస్తున్నారు. ప్రసవసమయాల్లో మహిళలు మృతి చెందడం వంటి సంఘటనలు కూడా తగ్గాయి. అదేస్థాయిలో జనాభాకూడా పెరిగింది. రానున్న 30 ఏళ్లలో ప్రపంచ జనాభా 300 కోట్లు పెరుగుతుందని అంచనా. అంటే కేవలం 12నుంచి 14 ఏళ్లకాలంలోనే 100 కోట్ల మంది చిన్నారులు జన్మించినట్లు అధ్యయనాలు చెపుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అధ్యయనాలను చూస్తే మరో ఎనిమిదేళ్లకు 850కోట్లకు చేరుతుందని అంచనా. అంతేకాకుండా వచ్చే 28 ఏళ్లలో ప్రపంచంలోని మొత్తం జనాభాలో 50శాతం ఎనిమిది దేశాల్లోనే ఉంటుందని కూడా శాస్త్రవేత్తల అంచనాలు చెపుతున్నాయి. పాకిస్థాన్, ఫిలిప్పీన్స్, ఈజిప్టు, కాంగో, నైజీరియా, టాంజానియా, ఇథియోపియా దేశాల్లోనే ఈ జనాభా పెరుగుదల ఉంటుందని ప్రపంచజనాభాలో 50శాతం ఇక్కడే ఉంటుందని కూడా చెపుతున్నారు. ఐక్యరాజ్య సమితి అంచనాలప్రకారంచూస్తే 61 దేశాల జనాభా 2050 నాటికి తగ్గుతుందని, ఈ దేశాలు ఎక్కువశాతం యూరోప్ ఖండంలోనే ఉంటాయని చెపుతోంది. ఆరోగ్య సంరక్షణతో పాటు జనాభా పెరుగుదలతో ఎదురయ్యే సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన నెలకొనడంతో ఈ ప్రాంతాల్లో జనాభా నియంత్రణ మరింత కఠినంగా అమలయ్యే అవకాశాలే ఎక్కువ ఉన్నట్లు స్పష్టం అవుతోంది. అలాగే సమితిపరిధిలోని 46 దేశాల్లో జనాభా శరవేగంగా పెరుగుతోంది. వీటిలో 32 దేశాలు సబ్‌సహారా ఆఫ్రికాదేశాల్లోనే ఉంటున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే భారత్ జనాభా ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న చైనాను అధిగమిస్తోంది. ప్రస్తుత భారత్‌జనాభా 141.2కోట్ల మంది అయితే చైనా 142.6 కోట్ల జనాభాతో ఉంది. 2013 నాటికి భారత్ జనాభా 142.9 బిలియన్లుగా ఉంటుందని అంచనా. అదే 2050 సంవత్సరాంతానికి ఈ సంఖ్య 166.8 కోట్లకుసైతం పెరిగే అంచనా ఉంది. చైనాజనాభా అప్పటికి కొంతమేర నియంత్రణ దశలో ఉంటుంది. 131.7 కోట్లకు మాత్రమే పరిమితమవుతుందని కూడా అంతర్జాతీయ అధ్యయనాలు చెపుతున్నాయి. వాతావరణం శిలాజ ఇంధనాలను వినియోగించడం వల్లనే ఎక్కువమంది శక్తి హరించిపోతోందని, గ్రహం వేడెక్కుతున్నప్పటికీ కర్బన ఉద్గారాల కాలుష్యంలో వాటి వాటా కంటే ముందు వాతావరణ మార్పులపై దృష్టిసారించాల్సిన అవసరం ప్రపంచదేశాలపై ఉంది. ఆ దిశగానే ఇప్పుడు అంతర్జాతీయ పర్యావరణ సదస్సు కొనసాగుతోంది. భూమి ఉష్ణోగ్రత వేడెకుతున్నప్పటికీ ఆరోగ్యసంరక్షణపట్ల అంతర్జాతీయంగా పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం శిశుమరణాలను అరికట్టడం ద్వారా జనాభా పెరుగుదలకు కారణమయింది. కర్గన ఉద్గారాలు తక్కువ విడుదలవుతున్న దేశాల్లోనే జనాభా పెరుగుతున్నట్లు అంచనా. ప్రపంచజనాభాలో 16.7శాతం వాటాతో ఉన్న ఆఫ్రికాలో కర్బన ఉద్గారాలు 3శాతం మాత్రమే విడుదలవుతున్నాయి. అదే అమెరికాలో అయితే అంతకుమించి కర్బన ఉద్గారాలు విడుదల వుతున్నాయి. కెనడా, సౌదీ అరేబియా, ఆస్ట్రేలియా, పాకిస్థాన్ దేశాలు పదిరెట్లు ఎక్కువ కర్బన ఉద్గారాలను విడుదల చేస్తున్నాయి. అంతేకాకుండా ప్రకృతి వైపరీత్యాలు, వరదల కారణంగా సంభవించిన మరణాలతో కొంత మేర తగ్గిందనే చెప్పాలి. వాతావరణ మార్పులు, ఆర్థిక వృద్ధి, ప్రజల్లో తలసరి ఆదాయం పెరుగుదల, ఉపాధి పెరుగుదల వంటివి జనాభా పెరుగుదలకు కూడా దోహదం చేస్తున్నాయి. ఆరోగ్యకరమైన వాతావరణంతోనే కుటుంబాల్లో పునరుత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని ప్రపంచ శాస్త్రవేత్తలు అంచనాలువేస్తున్నాయి. ఈ ప్రకారం చూస్తే ప్రపంచ జనాభా 2080 నాటికి వెయ్యి కోట్లకు చేరుకుంటుందని అయితే ఆ మేరకు నివాసిత యోగ్యమైన భూమి కూడా తగ్గుతుందని అంచనా. జనావాసాలరద్దీ, సత్వర ఉపాధి కూడా భవిష్యత్తులో జనాభా నియంత్రణకు ప్రణాళికలు అమలుచేయకపోతే సగటు జీవి నివసించేందుకు గజం స్థలం కూడా లభించని సమస్యలు మరిన్ని ఎదురవుతాయని శాస్త్రవేత్తలుచేస్తున్న హెచ్చరికలను కూడా పాలక ప్రభుత్వాలు పరిగణనలోనికి తీసుకోకుంటే అందుకు తగ్గ మూల్యం చెల్లించకతప్పదు.

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనదికాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో కృంగిపోవడం తగదు.



సోక్రటీస్

స్నేహితుడైనప్పటికీ అవినీతిపరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు.



చాణక్యుడు

## ప్రజావాక్కు



### న్యాయమేనా?

రాజీవ్ గాంధీ హంతకులుగా నిర్ధారించబడి జీవిత ఖైదు అనుభవిస్తోన్న ఏడుగురు ముద్దాయిలను సుప్రీంకోర్టు విడుదల చేయడం విశేషం. వారు మూడు దశాబ్దాలుగా జైలు శిక్షనను భవిస్తూ రావడం, వారి క్షమాభిక్షకై రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని అక్కడి గవర్నర్ ఎక్కువ కాలం సాగదీయడం వాటిపై వారు అత్యున్నత న్యాయస్థానానికి వెళ్లడం జరిగింది. తొలుత అందులో మొదటిగా పెరారివలన్‌ని విడుదలచేస్తూ, తర్వాత మిగిలిన ఆరుగురికీ అదేన్యాయం అదే తీర్పుని వర్తింపచేసింది. అందులో నలుగురు మరణశిక్షను జీవిత ఖైదీగా మార్చబడ్డవారైతే మిగిలిన ముగ్గురూ అదే శిక్ష అనుభవిస్తున్న వారు. రాజీవ్ గాంధీని మట్టుబెట్టే కుట్ర తెలిసిన వారు. తెలిసీ పాల్గొన్నవారు. నేరం నిరూపితమై శిక్ష అనుభవిస్తున్నవారు. దేశనేతని హత్య చేయడమే కాకుండా పదుల సంఖ్యలో ప్రాణాలు తీసిన తీవ్రవాద ఘాతుకంలో పట్టుబడి, కిందికోర్టులో రుజువుకాబడ్డ 26మందిలో చివరకు ఏడుగురుజైలులో ఉన్నారు. ఇప్పుడు వారినీ విడుదల చేయడం, మన న్యాయవ్యవస్థ పనితీరులో అద్వితీయ ధోరణిని పట్టి చూపుతుంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### అటకెక్కిన విభజన హామీలు?

రాష్ట్ర విభజన హామీల అమలు కోసం కేంద్రంపై పోరాడాలని ప్రతిపక్ష నేతగా వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అప్పటి రాష్ట్ర ప్రభుత్వంపై పలు డిమాండ్లు చేశారు. తాము అధికారంలోకి వస్తే సాధించి తీరుతామని పాదయాత్రలో,ఎన్నికల బహిరంగ సభల్లో ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ ప్రసంగాల వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం అవుతున్నాయి. ఇప్పుడు పోరాటంవదిలేసి కేంద్రంతో మాబంధం బలీయమైంది.పవిత్రమైందిఅంటూసన్నాయి నొక్కులు నొక్కుతున్నారు.నిజానికి గతప్రభుత్వంలోనే చాలా వరకు హామీలు అమలు జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేశారు. మిత్రపక్షంగా ఉన్నా రాజీ లేని పోరాటం చేశారు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

ఈమధ్యకాలంలో నాయకుల కబ్జాలకు అడ్డులేకుండాపోతుంది. ఇటు గ్రామాల్లోనూ, అటు పట్టణాల్లోనూ పలు చెరువులను, బంజరు భూములను, చివరికి రోడ్లను కూడా వదలట్లేదు. పంట భూములుగాను, ఇళ్లస్థలాలుగా మార్చేస్తున్నారు. దీని వల్ల పశువులకు, పంటలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతోంది. అధికారులుస్పందించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### రైతుల పరిస్థితి దయనీయం!

రాష్ట్రంలోరైతుల పరిస్థితి దయనీయంగా మారింది. విత్తనం కొనుగోలు,ఎరువులు,రుణాలు పొందడం పంటనమోదు, బీమా నుంచి పంట అమ్మకం,అమ్మిన పంటకు డబ్బు వచ్చేవరకు ఎన్నో రకాల ఇబ్బందులు పడుతున్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రగల్భాలు పలికారు. వడ్డీలేని రుణాలు అన్నారు. ఇక రైతు భరోసా కేంద్రాలు అవినీతి కేంద్రాలుగా మారాయి. విద్యుత్ పంపుసెట్లకు మీటర్లు బిగిస్తే నాణ్యమైన విద్యుత్ వస్తుందని హాస్యాస్పద ప్రకటనలు చేస్తున్నారు. అధికారం కోసం మభ్యపెట్టే బడాయి కబుర్లు, మోసపు మాటలు తప్పితే రైతుకు ఒరగబెట్టింది శూన్యం. రుణాల ఊబిలో చిక్కుకొని, ఆత్మాభిమానం దెబ్బతిని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటే రైతుకుటుంబాల దయనీయ పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

- జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### సమష్టి కృషి అవసరం

ఆస్ట్రేలియాలో ఇటీవల జరిగిన టి20 ప్రపంచ కప్‌లో భారత్ పేలవమైన ప్రదర్శన కనబరిచి అశేష క్రీడాభిమానులను నిరాశ పరిచింది. దక్షిణాఫ్రికాలో మ్యాచ్‌లో దారుణంగా ఓడిపోగా, పసికూన బంగ్లాదేశ్‌తో చావు తప్పి కన్నులొట్టపోయిన విధంగా గెలిచింది. ఎప్పుడు జరిగినట్లే కీలక సెమీఫైనల్స్‌లో ప్రత్యర్థి ఇంగ్లండ్‌కు నామమాత్రపు పోటీ కూడా ఇవ్వకుండా ఆదిలోనే చేతులెత్తేయ్యడాన్ని క్రీడాభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. పైపెచ్చు భారత జట్టు తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నందున ఆడలేకపోయిందని జట్టు కోచ్ బిసిసిఐ, ఇతర మాజీ క్రికెటర్లు ఆటగాళ్లను వెనకేసుకురావడం దారుణం. ఆఫ్‌పిఎల్‌టి 20 లీగ్ పోటీల్లో కాసుల కోసం చెమటోడ్చే మన ఆటగాళ్లకు దేశంకోసం ఆడడంలో ఒత్తిడి ఉంటుందనేది ఉత్తి అబద్ధం. ఈ విధంగా ఆటగాళ్లను వెనకేసుకు రావడం కంటే చిత్తశుద్ధి కనబరచి కాస్తంత క్రమశిక్షణ తీసుకురావడం దేశానికి, భారత్ ఎంతో మంచిది.

-జి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఓటర్లు ఆలోచించాలి

నేటి రాజకీయాల్లో ఓటుకునోటే ప్రధానపాత్ర వహిస్తుంది. ఓటుహక్కు అనేది ఒకబాధ్యత. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటర్లు తమ ఓటుని వేయాలి. కానీ నేడు ఓటుకింత అని ఎవరెక్కువ ఇస్తారా అని కొంత మంది ఓటర్లు, అదే విధంగా కొందరు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ ఇలా ఓటమికి విలువ కడుతూ అపహాస్యం చేస్తున్నారు. కాబట్టి ఓటు పవిత్రతని కాపాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తూ నలుగురికి ఆదర్శంగా నిలవాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కాప్ సదస్సు ప్రకృతి వినాశనాన్ని ఆపగలదా!

**ప్రపంచ అగ్ర, సంపన్న దేశాల పాలకులు పంచభూతాలైన నేల, నింగి, గాలి, అగ్ని, నీరుల కాలుష్యాన్ని, విధ్వంసాన్ని విడనాడాలి. ఇవి ప్రపంచ మానవాళి అవసరాలు తీర్చగలవు. అభివృద్ధి, ప్రగతి పేరుతో పారిశ్రామికీకరణ మాటున భూమిని గాలిని నీరును పర్యావరణాన్ని విషతుల్యం చేయరాదు. అధునాతన శాస్త్రజ్ఞులైనా, అగ్రరాజ్యాలైనా, ఎంత ధనం వెచ్చించినా సహజ సంపదలను సృష్టించడం మనవల్లకాదనే వాస్తవాన్ని గమనించి వాటిని వాడుకోవాలి. మానవాళి, పాలకులు శాస్త్రవిజ్ఞానం పేరుతో ఉగ్రరూపుడు అయితే ప్రకృతి మహోగ్రరూపం దాల్చి, ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తుంది. మనిషి స్వార్థంతో తన జీవితకాలం పొందాలని ప్రయత్నిస్తుంటాడు. ప్రకృతిని రక్షించాలనే స్పృహ తగ్గుతుంది. అగ్రరాజ్యాలు శాస్త్రవిజ్ఞానాన్ని అభివృద్ధిని మానవ వికాసానికి తోడ్పడేలా చూడాలి. కాని వినాశనానికి తావు ఇవ్వరాదు.**

మేకిరి దామోదర్

విశ్వమానవాళికి సంభవిస్తున్న పెను విపత్తులకు, పర్యావరణంలో మార్పులకు స్వార్థంతో మానవాళి, పాలకులు శీఘ్రగతిన అభివృద్ధి పేరుతో మానవుడు సృష్టించ లేని సహజ వనరులను కొల్లగొట్టడమే కారణం. పెను విపత్తులు, ప్రకృతి వైపరీత్యాలు, వడగాలులు, భయంకర తుఫాన్లు, సునామీలు, భూకంపాలు,దుర్భర శీతల పవనాలు,కరవు కాటకాల లాంటి పర్యావరణ సంక్షోభంవలన భూగోళం భవిష్యత్తుకు మానవ మనుగడకే ప్రమాదం పొంచి ఉంది. పర్యావరణంలో సంభవించే ప్రతికూల మార్పులను నివారించేందుకు ప్రపంచంలోని పేద, ధనిక దేశాలు తక్షణమే ఏకమవ్వాల్సిన అవశ్యకతను ఐక్యరాజ్యసమితి ఏ యేటికాయేడు నొక్కి చెబుతున్నది. అయినప్పటికీ ఉదాసీనత కొనసాగించడం భావ్యమా! ఇలాంటివేళ ప్రపంచ దేశాల మధ్య పరస్పర సహకారంతో కర్బన ఉద్గారాల తగ్గింపు దిశగా ధనిక, పేద దేశాల మధ్య సరికొత్త ఒప్పందం అవసరం ఎంతైనా ఉంది. అంతే కాదు అభివృద్ధి చెందిన చైనా, అమెరికా, ఐరోపా దేశాలు అధిక శాతం కర్బన ఉద్గారాలను విడుదల చేస్తున్నట్లు ఐక్యరాజ్యసమితి తెలిపింది. 1995 నుంచి ఐక్యరాజ్యసమితి ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కోసం కాప్27 సదస్సును నిర్వహిస్తుంది. గతంలో ఎన్నడూ లేనంతగా ఏడేళ్లుగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడం వల్ల భూగోళం భవిష్యత్తు బీటలు వారబోతున్నవేళ మరోమారు ఈనెల నవంబరు 6 నుంచి 18 తేదీల మధ్య కాప్27 సదస్సు ఈజిప్టులోని శర్మఎల్‌షేక్ పట్టణ వేదికగా ప్రారంభమైంది. ఈ సదస్సులో జరిగే చర్చలు తీర్మానాలకు అత్యధిక ప్రాధాన్యత సంతరించుకుంది. గత ఒప్పందాల వైఫల్యాలు, తక్షణ కర్తవ్యాలు నిర్దేశించుకుని ఆచరణలో కార్యరూపం దాల్చేలా భూతాప నియంత్రణలో అభివృద్ధి చెందిన దేశాల చిత్తశుద్ధితో కూడిన రాజకీయ సంకల్పం కీలకమైందిగా పర్యావరణవేత్తలు, శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. గత ఒప్పందాలలో 2050 నాటికి సగటున భూతాపం పెరుగుదలను రెండు డిగ్రీల సెల్సియస్‌కు మించకుండా చేస్తామని 196 దేశాలు ప్యారిస్‌లో సంతకాలు చేశాయి. 2030 నాటికి 50 శాతానికి, 2050నాటికి సమూలంగా కర్బన్ ఉద్గారాల నియంత్రణకు, పర్యావరణహితమైన కార్యక్రమాలను అమలు చేస్తామని అన్నారు. పేద దేశాలకూ సహకారాన్ని అందిస్తాం అన్న మాటలు, చర్చలు వేదికలకే పరిమితమై సంపన్న, అగ్రదేశాల క్షేత్రస్థాయి అమలులో ఉద్దేశపూర్వక వైఫల్యాలను చూస్తున్నాం. ప్రస్తుత ప్రపంచ దేశాలు, మానవాళి పెను ప్రమాదంలో ఉన్నవేళ జరుగుతున్న కాప్27 సదస్సు మానవాళి మనుగడకు భరోసా ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఎంతో ఉంది. ఈ సదస్సు చర్చలు, వేదికపై మాటలకే కాదు? ఈ సారైనా పర్యావరణాన్ని కాపాడే చర్యలు ప్రణాళిక బద్ధంగా అమలు జరగాలి. లేదంటే మనం కూర్చున్న కొమ్మను మనమే నరికేసుకున్నట్లుగా మారుతుంది. ఆ తర్వాత అగ్ర, సంపన్న దేశాలు శవాలు దిబ్బగా మారిన భూగోళాలను ఏలుతారా! వీరు ఆశిస్తున్న శీఘ్రగత అభివృద్ధి, పారిశ్రామికీకరణ ఎవరికోసం? ఎందుకోసం! మానవాళితోపాటు సమస్త జీవకోటి




మనుగడ కోసం కాదా? అగ్ర, సంపన్న దేశాలు ఈ సదస్సును చివరి అవకాశంగా భావించాల్సి ఉంది. ప్రపంచంలో అగ్ర, ధనిక దేశాలు పర్యావరణ పరిరక్షణ అవశ్యకత, కర్బన ఉద్గారాల కట్టడిలోనూ సదస్సు వేదికలపై చెప్తున్న నీతి వాక్యాలు ఖ్యాతిని పెంచుకునే చర్యలుగా భ్రమలు కల్పిస్తూ క్షేత్రస్థాయిలో ఆచరణలో ఏ మాత్రం పొంతన లేకుండా వ్యవహరిస్తున్నాయని మరోసారి రుజువైంది. భూతాపానికి కారణం అవుతున్న కార్బన్ ఉద్గారాల (గ్రీన్ హౌస్ గ్యాస్) విడుదల ధనిక దేశాల్లో అత్యధికంగా ఉంటుందని (ఐరాస)పర్యావరణ కార్యక్రమ నివేదిక స్పష్టం చేసింది. 2020లో కర్బన ఉద్గారాల ప్రపంచతలసరి 6.3 టన్నులు, (కార్బన్ డై ఆక్సైడ్ ఈక్వాలింట్) కాగా భారత్ సగటు 2.4టన్నులు మాత్రమేనని వెల్లడించింది. నేడు జరుగుతున్న కాప్ 27సదస్సును పురస్కరించుకొని ఎమిషన్స్ గ్యాప్ రిపోర్ట్ 2022 క్లోజింగ్ విండో పేరుతో ఓ నివేదిక ఈ మధ్యనే విడుదలైంది. భూతాపాన్ని గణనీయంగా తగ్గించుకోవాలన్న 2015లోని ప్రపంచదేశాల ఉమ్మడి లక్ష్యం ప్యారిస్ ఒప్పందం నెరవేరకపోవడం నుండి గుణపాఠంతో కూడిన స్ఫూర్తిని పొంది ముందుకు సాగాల్సి ఉంది. కాని విపత్కర పర్యావరణ పరిణామాలను వెంటనేఅరికట్టకుండా ఫలితాన్ని ఆశించడం అత్యాశే అవుతుంది. ఈ పెరుగుదలను 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేయాలనే పేద దేశాల పర్యావరణవేత్తలు, శాస్త్రవేత్తల ఆవేదన అరణ్యరోదన కారాదు. ధనిక, అగ్రరాజ్యాలు అభివృద్ధి పేరుతో చేస్తున్న చర్యలే అధిక భూతాపానికి కారణం అని హెచ్చరిస్తున్న గత, తాజా నివేదిక నుండి అయినా కళ్లు తెరిచి అభివృద్ధి పారిశ్రామికీకరణ మాటున మానవ వినాశకర విధానాలతో సహజ వనరుల దోపిడీని ఉమ్మడి కార్యాచరణతో కట్టడి చేయాలి. మానవాళి మనుగడ కోసం సహజ వనరులను పరిమితంగా అవసరాల మేరకు వినియోగిస్తూ ప్రకృతిని, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ రాబోవు వినాశననివారణకు వెంటనే కార్యరూపం దాల్చాలి. కర్బన ఉద్గారాల తటస్థ స్థితిని ప్రపంచ దేశాలన్నీ సమిష్టి విధానాలతో సాధించి తీరాలి. తాజాగా జరుగుతున్న ఈజిప్టులోని కాప్27 సదస్సులో అగ్ర, సంపన్న,పేద దేశాలు విశ్వమానవాళి భద్రమైన భరోసాతో కూడిన భవిత కోసం భూతాప నియంత్రణ వ్యూహాలు, విధానాల అమలుకు పూనుకోవాలి. ఇది మానవజాతి మనుగడ కోసమేనని విస్మరించరాదు. పాలకులు చిత్తశుద్ధితో తక్షణమే అమలుకు ప్రతిన పూనాలి. 2020లో వివిధ దేశాల తలసరి కర్బన ఉద్గారాల విడుదల ఇలా ఉంది. అమెరికా 14టన్నులు, రష్యా 13 టన్నులు, చైనా 9.7 టన్నులు, బ్రెజిల్, ఇండోనేషియా 7.5టన్నులు, ఐరోపా సమాజం 7.2 టన్నులు. ప్రపంచ సగటు 6.3కాగా భారత్ 2.4 టన్నులు. ఇలా భారత్ కర్బన ఉద్గారాల కట్టడిలో బేషుగ్గా వ్యవహరిస్తున్నట్లు ఐక్యరాజ్యసమితి తెలిపింది. ప్రపంచ మానవాళి సమస్తం సంఘటితంగా ప్రకృతికి, భూగోళానికి హాని తలపెట్టకుండా జీవనం సాగించాలి. ప్రపంచ అగ్ర, సంపన్న దేశాల పాలకులు పంచభూతాలైన నేల,నింగి, గాలి, అగ్ని, నీరుల కాలుష్యాన్ని, విధ్వంసాన్ని విడనాడాలి. ఇవి ప్రపంచ మానవాళి అవసరాలు తీర్చగలవు. అభివృద్ధి, ప్రగతి పేరుతో పారిశ్రామికీకరణ మాటున భూమిని గాలిని నీరును పర్యావరణాన్ని విషతుల్యం చేయరాదు. అధునాతన శాస్త్రజ్ఞులైనా, అగ్రరాజ్యాలైనా, ఎంత ధనం వెచ్చించినా సహజ సంపదలను సృష్టించడం మనవల్ల కాదనే వాస్తవాన్ని గమనించి వాటిని వాడుకోవాలి. మానవాళి, పాలకులు శాస్త్రవిజ్ఞానం పేరుతోఉగ్ర రూపుడు అయితే ప్రకృతి మహోగ్రరూపం దాల్చి, ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తుంది. మనిషి స్వార్థంతో తన జీవితకాలం పొందాలని ప్రయత్నిస్తుంటాడు. ప్రకృతిని రక్షించాలనే స్పృహ తగ్గుతుంది. అగ్రరాజ్యాలు శాస్త్రవిజ్ఞానాన్ని అభివృద్ధిని మానవ వికాసానికి తోడ్పడేలా చూడాలి. కాని వినాశనానికి తావు ఇవ్వరాదు. ●

# పౌర సమాజం ప్రగతిబాట పట్టాలి

డా.ముచ్చుకోట సురేష్‌బాబు

ప్రజలు అందించిన అధికారాన్ని స్వప్రయోజనాలకు వాడుకుంటూ ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే వారి పక్షాన గొంతెత్తాల్సిన బాధ్యత పౌర సమాజంపై ఉంది. పౌర సమాజం అంటే ప్రజలే. స్వాతంత్య్రం ముందు నుంచీ పౌర సమాజం తన బాధ్యతను నిర్వర్తిస్తోంది. ప్రజలందరూ మెరుగైన పౌర సమాజం ధ్యేయంగా ప్రగతిశీల వైపు మళ్లేలా చేయడం ప్రధాన లక్ష్యంగా పౌర సమాజం పనిచేయాలి. రాజ్యాంగం పౌరు లందరికీ కల్పించిన మానవ హక్కులు, పని హక్కు, జీవించే హక్కు వంటి వాటి విషయంలో ప్రభుత్వాలు ఉల్లంఘనలకు పాల్పడకుండా చూసే వ్యవస్థ పౌర సమాజం. బడుగు, బలహీనవర్గాల ప్రయోజనాలు వెన్నుదన్నుగా నిలవడం, దగా పడిన ప్రజలకు అండగా ఉండటం, వీరి హక్కులను కాపాడడం కూడా పౌర సమాజం లక్ష్యంగా ఉంటుంది. ప్రగతిశీల సమాజం కోసం ప్రజా సంఘాలు, భావస్వరూప్యత కలిగిన పౌర సంఘాలు భుజంభుజం కలిపి నడవాలి. పౌర సమాజంలో అన్ని వర్గాల ప్రజలు చెరోవైపు నిలుస్తున్నారు. అధికారంలోని వారు హక్కులను కాలరాయడం, పత్రికా స్వేచ్ఛపై దాడి చేసి భావ స్వేచ్ఛను బజారుకీడిస్తున్నాయి. ప్రభుత్వం దాడి కన్నా ప్రమాదకరమైన ధోరణి పెట్టుబడిదారీ వ్యవస్థతో పొంచి ఉన్నది. అదే పౌర సమాజాన్ని శాసిస్తోంది. మెజారిటీ ప్రజల భావాలను, మైనార్టీగా ఉన్న పెట్టుబడిదారులు శాసించే స్థాయికి చేరింది. దేశంలో ఎదుగుతున్న పౌర సమాజాన్ని క్రమంగా నిర్వీర్యం చేసే ఎత్తుగడలూ, వ్యూహాలూ శరవేగంగా అమలులోకి వస్తున్నాయన్న గుర్తింపు నేటి అవసరం. ప్రజాబాహుళ్యానికి చెందిన సర్వ విభాగాలను ఈ స్పృహ ఆచరించవలసిన సమయమిది. అసలు పౌర సమాజం నిరంతరం జాగరూకం అయి ఉండవలసిన అవసరం. ప్రజలు ప్రశ్నించే అవకాశాన్ని ఇవ్వకుండా ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారంగానే ఉద్యమకారులపైకేసులు బనాయించి ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్నది. ప్రజల పక్షాన నిలబడి, పాలకులు స్వీయ లబ్ధికోసం చేసే పనులను ప్రజలు సమూహంగా ప్రశ్నించాలి. దేశంలో సమస్యలు పెరిగాయి. ప్రజలను తట్టి లేపాల్సిన సమయం వచ్చింది. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. వైరుధ్యాలు ఎక్కువయ్యాయి. ప్రభుత్వం విద్య,వైద్యం,వ్యవసాయం, ఉపాధి, దేశ సమగ్రత, మహిళా సాధికారత, పర్యావరణం అన్నీ నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్‌ల ప్రయోజనాలకు దేశాన్ని తాకట్టుపెట్టారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఉద్యోగం లేక నిరుద్యోగులు, సంపాదన లేక చిరు వ్యాపారస్తులు, గిట్టుబాటుకాని వ్యవసాయంతో రైతులు, ఎదుగుబొదుగూ లేని కార్మికులు, విద్యవ్యవస్థలో లోపాలతో విద్యార్థులు, భరోసా లేని అసంఘటిత రంగవృత్తిదారులు, నిండా మునిగిన చేనేతలు ఇలా అన్ని రంగాల్లో దారిద్య్రం తాండవిస్తుంది. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, పంట నష్టం ఇవ్వరు. కానీ బడా పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్లు రైటాఫ్ చేస్తారు. నోట్ల రద్దుతో ప్రజలను బజారు కీడ్చిన ఘనత మనది. జిఎస్టీతో అన్ని రంగాల ప్రజలను క్షోభకు గురిచేశారు. ఇడి, సిబిఐ, ఎన్నికల కమిషన్ అన్నీ చెప్పుచేతల్లో పెట్టుకున్నారు. ఎన్నికలు ఈవెంట్ మేనేజ్‌మెంట్‌తో, స్ట్రాటజిస్ట్‌లతో, పోల్ మేనేజ్‌మెంట్, ఎలక్షన్ ఇంజినీరింగ్, సోషియల్ ఇంజినీరింగ్‌తోపాటు డబ్బు మద్యం విచ్చలవిడిగా ఖర్చుచేస్తూ ఎవరికి ఎంత ఇచ్చారని ప్రజలతో చెప్పిస్తున్నారు. మరోవైపు పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవడం లేదు. నమోదు చేసుకున్న వారు కేవలం నలభై లేదా యాభై శాతం మందలి ఎన్నికల్లో పాల్గొంటున్నారు. కులవివక్ష, మతోన్మాదం, విలువల విధ్వంసం, దళితులపై హింస జరుగుతున్నది. వీటిని వెలికి తీసి ప్రజాక్షేత్రంలో నిలబెట్టాల్సిన బాధ్యత పౌర సమాజంపై ఉన్నది. ఎన్నికల ప్రకారం ఏర్పడిన ప్రజాస్వామిక ప్రభుత్వాలైనా సక్రమంగా విజయవంతంగా పనిచేయాలంటే దేశంలో స్థిరమైన పౌర సమాజం ఒక అంకుశం మాదిరిగా నిరంతరం పనిచేయవలసి ఉంది. కానీ ఇప్పటికే ఏర్పడి, కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న పౌర సమాజ వ్యవస్థ కార్యకలాపాలు, అటు ప్రభుత్వానికీ, ఇటు దేశపౌరులకూ దిక్సూచిగా పనిచేయడానికి వీలైన వాతావరణం ప్రస్తుత పాలనా వ్యవస్థలో మృగ్యమైపోతోంది. భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం, పౌర హక్కుల రక్షణ కోసం రాజ్యాంగం లిఖితపూర్వకంగా హామీ పడింది. అయితే భావ స్వాతంత్య్రానికి భంగం కలిగించే రీతిలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న నాయకులు నోటి నుంచి ప్రకటనలు వెలువడుతున్నాయి. ఈ ధోరణిని నాయకులు ఆచరణలో ప్రదర్శిస్తున్నారు. ఈ ధోరణులకు ముకుతాడు వేయాల్సిన బాధ్యత పౌర సమాజ వ్యవస్థదే. అధికార, అనధికార, పాలక ప్రతిపక్షాల నుంచి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనవారు పారదర్శకంగా, జవాబుదారీతనంతో నడుచుకునే విధంగా చేయడంలో కూడా పౌర సమాజ వ్యవస్థదే కీలకపాత్ర. ప్రజలను కులం,మతం, ప్రాంతం రొంపిలోకి దింపి పబ్బం గడుపుకుంటున్నారు. ఇది ప్రమాదకర ధోరణి. ఇంతకుముందెన్నడూ లేనంత స్థాయిలో పాలక శక్తులు పౌరజీవనంలో ప్రతికోణంలోనూ, ప్రజల ఆహార అలవాట్లు, మత విశ్వాసాలలో, వస్త్రధారణలో జోక్యం చేసుకునే విధానానికి తెరలేపి సెక్యులర్ వ్యవస్థ మౌలిక ప్రయోజనాలనే దెబ్బతీస్తున్నాయని గ్రహించాలి.పౌరప్రజాసంఘాల మధ్య కలిసిపోదాం, కలుపుకుపోదాం అన్న ధోరణి ఉండాలి. భావ స్వరూపృత కలిగిన వ్యక్తులు, సంఘాలు, సంస్థలుపార్టీలు ఏకతాటిపైకి రావాలి.●

# మీడియా స్వేచ్ఛకు ఎన్నో సవాళ్లు



రామకిష్టయ్య సంగనభట్ల

ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా రంగం కష్టకాలంలో ఉంది. భారతదేశం లో ప్రతి సంవత్సరం నవంబరు 16వ తేదీన జాతీయ పత్రికా దినో త్సవం జరుపుకుంటారు. 1956లో భారత తొలి ప్రెస్ కమిషన్‌సిఫార్సు మేరకు 1966 నవంబరు 16వ తేదీన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ను ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం నవంబర్ 16వ తేదీన జాతీయ పత్రికా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతోంది. భారతదేశంలోనే కాకుండా చాలా ప్రపంచ దేశాలలో ప్రెస్‌కౌన్సిళ్లు ఉన్నాయి. అయితే భారతదేశ కౌన్సిలుకు ఉన్న ప్రత్యేకత, గుర్తింపు ఏమంటే ప్రభుత్వ శాఖలపై కూడా తన అధికారాన్ని వినియోగించే అవకాశం లభించడమే. అనేక సంవత్సరాలుగా ప్రెస్ కౌన్సిల్ పత్రికా రంగానికి ఎదురయ్యే సవాళ్లు, సమస్యల గురించి ప్రతి నవంబరు 16న సెమినార్లు నిర్వహించడం జరుగుతుంది. ఇక అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలలోని 19 ఆర్టికల్ అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వారికి పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినంగా మే3వ తేదీని ప్రకటించడం కూడా జరిగింది. మీడియాకు స్వేచ్ఛ ఎండమావే అవుతున్నది. మే3వ తేదీ ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం. నవంబరు 16న 'భారత పత్రికా దినం' ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితులలో మార్పురాకపోవడం విచారకరం. స్వాతంత్య్రానికి ముందు కూడా మీడియాలో రెండుతరగతులు ఉండేవి. ఒకటి స్వాతంత్య్ర లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి. రెండవ తరగతి బ్రిటిష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామి కార్యం, స్వకార్యం నెరవేర్చుకొనేవి. తరువాత దేశ మీడియాలో ఆ గీత చెరిగిపోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. స్వాతంత్య్రానికి ముందు బ్రిటిష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను పణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు, ఛానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధర కంటే తక్కువకు లభ్యం కావడం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకులు తమకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా?




టీవీ ఛానల్స్‌కూడా అంతే. కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ ఉండదు. అందుకే నేడు నూటికి తొంభైతొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ ఉంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడిదారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండాపోతోంది. ఫోర్త్ ఎస్టేట్‌గా మన్ననలను పొందిన మీడియా రియల్‌ఎస్టేట్‌గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సివస్తోంది. మీడియా యజమానులు, రాజకీయనేతలకు మధ్య ఉన్న గీత దాదాపు చెరిగిపోయింది. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించడంతో పత్రికా స్వేచ్ఛ హరించుకుపోతున్నది. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా ఇతర పార్టీలు వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్లు అమలు జరుపుతున్నాయి. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తుతున్నాయి. నిజం మూడు అడుగులు వేసేలోగా అబద్ధం ముప్పై అడుగులు ముందు ఉంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడుతున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసుకోలేని గందరగోళంలో జనాన్ని పడవేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసే కుట్ర దీనిలో ఉంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న గోబెల్స్ ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటులోకి రావడంతో గోబెల్స్ వికటాట్టహాసం చేస్తున్నారు.వెనుకా ముందూ చూడకుండా వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తిపోస్తున్నారు. అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించడం మనకు నిత్యం అనుభవైకవేద్యమే. నిజమైన వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందరగోళానికి గురి అవుతున్నారు. మనదేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్పడింది. ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతియేటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. స్వేచ్ఛాయుతమైన,జవాబుదారీ తనంతో కూడినదిగా మీడియాఉండాలనే లక్ష్యాన్ని ప్రకటించారు.ఆచరణలో స్వేచ్ఛను హరించే వారిని, అడ్డగోలుగా వ్యవహరించే మీడియాసంస్థలనూ సరైనదారిలో పెట్టడం దాని లక్ష్యం. లక్ష్యసాధనకు ప్రెస్‌కౌన్సిల్ పూర్తిగా అంకితం కావాలి.●

# వ్యవసాయం'లో సరఫరా వ్యవస్థలు స్థిరంగా కొనసాగాలి



## జి20లో ప్రధాని నరేంద్ర మోడీ

**బాలి, నవంబరు 15:** ఎరువులు, ఆహార ధాన్యాల సరఫరా వ్యవస్థలు స్థిరంగా కొనసాగాలని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. లేనిపక్షంలో నేటి ఎరువుల కొరతే రేపటి ఆహార సంక్షోభానికి దారి తీస్తుందని హెచ్చరించారు. జి20 సదస్సులో భాగంగా ఆహార, ఇంధన భద్రత అంశంపై ప్రధాని మోడీ మంగళవారం ప్రసంగించారు. కరోనా సమయంలో ఇతర దేశాలకు ధాన్యాల ఎగుమతులు చేపడుతూనే భారతీయులందరికీ ఆహార భద్రతను కల్పించామటూ ప్రధాని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఉక్రెయిన్ సంక్షోభం కారణంగా ఆహార ధాన్యాల కొరత ఏర్పడుతోన్న నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు కీలకంగా మారాయి.

ఆహార భద్రతను కల్పించే విషయంలో ఎరువుల కొరత కూడా పెద్ద సమస్యే. నేటి ఎరువుల కొరతే రేపటి ఆహార సంక్షోభానికి దారి తీస్తుంది. ఈ నేపథ్యంలో ఎరువులు, ధాన్యాల సరఫరా వ్యవస్థ స్థిరంగా కొనసాగేలా మనమంతా పరస్పర ఒప్పందాన్ని కుదుర్చుకోవాలి. భారత్‌లోనూ సుస్థిర ఆహార భద్రత కోసం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాం. మినుములు వంటి పోషక, సంప్రదాయ ఆహార ధాన్యాలను తిరిగి ప్రాచుర్యంలోకి తీసుకొస్తున్నాం అని ప్రధాని మోడీ వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఆకలి కేకలు, పోషకాహార లోపాలను తృణధాన్యాలు పరిష్కరించగలవని ప్రధాని అభిప్రాయపడ్డారు.

వచ్చే యేడాది అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరాన్ని ఉత్సాహంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థగా ప్రపంచ వృద్ధికి భారత్‌లో ఇంధన భద్రత కూడా ముఖ్యమని ప్రధాని మోడీ అన్నారు. ఇంధన సరఫరాలపై ఎటువంటి ఆంక్షలను ప్రోత్సహించకూడదు. ఇంధన మార్కెట్‌లో స్థిరత్వాన్ని నెలకొల్పాలి. పునరుత్పాదక ఇంధనం, పర్యావరణ పరిరక్షణకు భారత్ కట్టుబడి ఉంది అని తెలిపారు.

# రెబెల్స్ బుజ్జగింపులకు రంగంలోకి దిగిన అమిత్‌షా



**అహ్మదాబాద్, నవంబరు 15:** అసెంబ్లీ ఎన్నికల్లో తమకు టికెట్లు నిరాకరించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్న రెబెల్స్‌ను ప్రేమగా ఆప్యాయంగా పలకరింపులతో బుజ్జగించేందుకు హైకమాండ్‌నిర్ణయించింది. సుమారు 60 మందికిపైగా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు దక్కకపోవడంతో వారంతా స్వతంత్ర అభ్యర్థులుగాపోటీకి దిగారు. గడచిన రెండురోజులుగా గుజరాత్‌లోనే పర్యటిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్టీ అసమ్మతి అసంతృప్త వాదులందరినీ బుజ్జగించేపనులను పరిశీలకులకు అప్పగించారు. వారిని బెదిరింపులు, హెచ్చరికలతోకాకుండా ఆప్యాయంగా చేరదీయాలనిసూచించారు. గాంధీనగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయం కమలంలో వీరందరితోను ఒకేసారి కాకుండా ముఖాముఖి చర్చలుజరిపేందుకు నిర్ణయించింది. ఇప్పటివరకూ 182 స్థానాల్లో 160 మందికి టికెట్లుప్రకటించిన బిజెపి 38 మందిని పోటీనుంచి తప్పించిన సంగతితెలిసిందే. తీవ్ర అసంతృప్తితో ఉన్న నాయకులను బుజ్జగించేందుకు రాష్ట్రకమిటీలోని ఒక బృందానికి అమిత్‌షా బాధ్యతల ప్పగించారు. 27 ఏళ్లపాటు గుజరాత్‌లో అధికారంలో ఉన్న పార్టీకి ఈ సారి అసమ్మతి పోరు పెరిగింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హర్షసంఘ్విని కొన్నిరోజులుగా గుజరాత్‌లోనే ఉంచింది. అయినా కనీసం నలుగురు కూడా రెబెల్స్ ఆయన్ను కలవలేదు. దీనితో కేంద్రహోంమంత్రి అమిత్‌షా వెంటనే గుజరాత్‌కు వచ్చారు. రాష్ట్రకమిటీలోని సీనియర్లతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఐదుగంటలపాటు జరిగిన ఈ సమావేశంలో అమిత్‌సా రెబెల్స్‌ను బిజెపితోనే కలిసి వెళ్లేలా బుజ్జగించాలని కోరారు. వారిని ప్రేమ అభిమానంతోనే చేరదీయాలని సూచించారు. ఆరుపర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన మధుభాయ్ శ్రీవాస్తవ్ మాట్లాడుతూ తాను స్వతంత్రునిగా పోటీ చేస్తానని ప్రకటించారు. నరేంద్రమోడీ, అమిత్‌షా ఒత్తిడితోనే 20 ఏళ్లక్రితం తాను బిజెపికి వచ్చానన్నారు. బిజెపికి అసెంబ్లీ ఎన్నికల్లో అసమ్మతికూడా పెరుగుతోంది. 68 స్థానాల్లోని 21 స్థానాల్లో రెబెల్స్ పోటీకి దిగారు. ప్రధానిమోడీ వారందరితోఫోన్‌లో మాట్లాడినా రెబల్స్ తమ వైఖరిని మార్చుకోలేదు. కాంగ్రెస్‌పార్టీ గత ఎన్నికల్లో బిజెపిని గణనీయంగా దెబ్బ తీయగలిగింది 182 స్థానాలున్న అసెంబ్లీలో బిజెపిని 99 స్థానాలకే కట్టడిచేసింది. కాంగ్రెస్ 77 స్థానాలకు పెరిగింది.



# రష్యాపై ఐరాస తీర్మానం ఓటింగ్‌కు భారత్ దూరం !

**కీవ్, నవంబరు 15:** ఉక్రెయిన్ యుద్ధంలో అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనకు రష్యా బాధ్యత వహించాలని, కీవ్‌కు జరిగిన నష్టాలకు తగిన పరిహారం చెల్లించాలంటూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించిన ఓటింగ్‌కు భారత్ గైర్హాజరైంది. ఈ తీర్మానాన్ని ఉక్రెయిన్ ప్రవేశపెట్టగా, 94 దేశాలు అనుకూలంగా, 14 దేశాలు వ్యతిరేకంగా ఓటు వేశాయి. తీర్మానం ఓటింగ్‌కు 73 దేశాలు గైర్హాజరయ్యాయి. ఓటింగ్‌కు దూరంగా ఉన్న దేశాల్లో భారత్, భూటాన్, బంగ్లాదేశ్, బ్రెజిల్, ఈజిప్ట్, ఇండోనేషియా, ఇజ్రాయెల్, నేపాల్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక ఉన్నాఇయ. తీర్మానానికి వ్యతిరేకంగా ఓటింగ్ చేసిన దేశాల్లో బెలారస్, చైనా, క్యూబా, ఉత్తరకొరియా, ఇరాన్, రష్యా, సిరియా ఉన్నాయి. మొత్తం మీద ఈ తీర్మానం ఆమోదం పొందింది. ఈ తీర్మానంపై భారత ప్రతినిధి రుచిరా కాంబోజ్ మాట్లా డుతూ, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం వల్ల పరిహారం లభిస్తుందా అన్నది పరిగణనలోకి తీసుకోవాలి.

# గిరిజన యోధుల త్యాగాలతో దేశం సుసంపన్నం

## బిర్సాముండా జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ప్రధాని మోడీ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, నవంబరు 15: బీర్సాముండా జయంతి (జనజాతీయ గౌరవ దివస్) సందర్భంగా మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జాతి జీవనాన్ని సుసంపన్నం చేయడానికి గిరిజన సమాజం తమ కళలు, చేతివృత్తులతో ఎంతగానో శ్రమించిందని వారు శ్లాఘించారు. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఓ సందేశంలో.. దేశ సాంతంత్ర్య సంగ్రామంలో గిరిజనం, ఆయా తెగల వారు సేవలు వెలకట్టలేనినవని అన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు, వెలుగులోకి రాని పోరాట యోధులందరికీ తాను ప్రణమిల్లుతున్నానని రాష్ట్రపతి అన్నారు. దేశానికి స్వాంతంత్ర్యం సిద్ధించిన తర్వాత కూడా దేశానికి గిరిజన జాతులు వారు చేసిన సేవలు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయన్నారు. అలాగే వారి అభివృద్ధి, అభ్యున్నతి, శ్రేయస్సు కోసం తాను శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. అదేవిధంగా, ప్రముఖ గిరిజన నేత బిర్సాముండా జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఘన నివాళులర్పించారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన వివిధ పథకాలకు గిరిజన సమాజం దేశానికి చేసిన సేవలే స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం ప్రవేశపట్టిన వివిధ పథకాల ద్వారా కోట్లాది గిరిజన కుటుంబాలు లబ్ధి పొందాయని, అలాగే వారి జీవితాలు సాఫీగా గడిచిపోతున్నాయని వీడియో ప్రసంగంలో మోడీ పేర్కొన్నారు. గిరిజన జాతులు దేశానికి చేసిన సేవలకు గుర్తుగా దేశవ్యాప్తంగా మ్యూజియంలను నిర్మించి వారికి అంకితం ఇవ్వన్నుట్లు ఆయన అన్నారు. ప్రముఖ గిరిజన నేత అయిన బిర్సాముండా జయంతిని తమ ప్రభుత్వం జనజాతీయ గౌరవదివస్‌గా ప్రకటించిన విషయాన్ని ప్రధాని మోడీ ఉదహరించారు. అలాగే బీర్సాముండా, ఇంకా ఎందరో గిరిజన పోరాట యోధులు కన్న కలలను సాకారం చేయడానికి దేశం ముందడుగు వేస్తున్నదని ప్రధాని మోడీ అన్నారు.



## గుజరాత్ సిఎం అభ్యర్థి భూపేంద్ర పటేల్ వెల్లడించిన అమిత్ షా

**గాంధీనగర్, నవంబరు 15:** త్వరలో జరగనున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తన సిఎం అభ్యర్థి ఎవరన్న విషయంపై క్లారిటీ ఇచ్చేసింది. ఈ మేరకు బిజెపి అధినాయకుల్లో రెండో స్థానంలో ఉన్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా నుంచి మంగళవారం ఈ క్లారిటీ వచ్చింది. ప్రస్తుతం గుజరాత్ సిఎంగా కొనసాగుతున్న భూపేంద్ర పటేలే తమ సిఎం అభ్యర్థి అన్న అర్థం వచ్చేలా అమిత్ షా మంగళవారం ఓ కీలక వ్యాఖ్య చేశారు. ప్రస్తుతం జరుగుతున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తే భూపేంద్ర పటేల్ తన పదవిలో కొనసాగుతారు అంటూ అమిత్ షా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోడీతో పాటు తనకు సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలను అమిత్ షా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈ క్రమంలో మంగళవారం అహ్మదాబాద్ వచ్చిన ఆయన పలు జాతీయ మీడియా సంస్థలతో మాట్లాడారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధుల నుంచి ఎదురైన ఓ ప్రశ్నకు బదులిచ్చే క్రమంలో గుజరాత్‌లో బిజెపి అధికారంలోకి వస్తే భూపేంద్ర పటేల్ తన పదవిలో కొనసాగుతారంటూ అమిత్ షా చెప్పుకొచ్చారు.

## పాక్ ప్రధానికి కొవిడ్ పాజిటివ్

ఇస్లామాబాద్, నవంబరు 15: పాకిస్థాన్‌ప్రధానమంత్రి షెహబాజ్‌షరీఫ్‌కు కరోనా సోకింది. కొవిడ్19 అనుమానంతో నిర్వహించిన పరీక్షల్లో ఆయనకు పాజిటివ్ వచ్చినట్లు వైద్యులునిర్ధారించారు. సమాచార మంత్రి మరియం ఔరంగజేబ్ ఈ సమాచారాన్ని ఓ ట్వీట్‌లో ధృవీకరించారు. షరీఫ్ ఇటీవలే ఐదు రోజులపాటు బ్రిటన్‌లోపర్యటించారు. అనంతరం పాక్‌చేరుకున్న ప్రధాని కొన్ని రోజులుగా అస్వస్థతతో బాధపడుతున్నారు. రెండురోజుల నుంచి ఆయన ఆరోగ్యం సజావుగా లేదని చెపుతున్నారు. ప్రధాని షెహబాజ్ ఆరోగ్యంకోసం ప్రజలు ప్రార్థించాలని మరియం పాక్‌ప్రజలకు విజ్ఞప్తిచేసారు. ప్రస్తుతం ఆయన ఇంటినుంచే విదులునిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. తనను కలిసిన వారితోపాటు ఇటీవల తనతో సన్నిహితంగా మెలిగిన వారు కూడా కరోనా నిర్ధారణ పరీక్షలుచేయించుకోవాలని, అందరూ కొవిడ్‌ప్రమాణికాలు పాటించాలని ప్రధాని సూచించినట్లు సమాచారమంత్రి తెలిపారు.

# జోడోయాత్రతో స్వరం మారుస్తున్న ఆరెస్సెస్ నేతలు

## మధ్యప్రదేశ్ మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్

**న్యూఢిల్లీ, నవంబరు 15:** భారత్‌జోడో యాత్రచూసిన తర్వాత ప్రధాని మోడీ విదిగా ఇకపై టోపీ ధరిస్తారని కాంగ్రెస్ జోడోయాత్ర ప్రత్యేకపర్యవేక్షకులు మధ్యప్రదేశ్ మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్ పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగవత్ విధిలేనిపరిస్థితుల్లో ఒకమ సీదు, మదర్సాలను సందర్శించారని, రాహుల్‌గాంధీ నిర్వహించ తలపెట్టిన భారత్‌జోడోయాత్ర ప్రభావం బిజెపిపై ఎక్కువ చూపుతున్నదని నేతలు తెలుసుకున్నారన్నారు. యాత్రను పర్యవేక్షిస్తున్న దిగ్విజయ్ మాట్టాడుతూ ఇకపై మోడీ కూడా ముస్లింలు ధరించే టోపిని కూడా ధరిస్తారని సౌదీ అరేబియా ఇతర ముస్లిం దేశాల్లో ముస్లింలు ధరించే టోపీలు ధరించేందుకు కూడా మోడీ వెనుకాడరని ఎద్దేవాచేసారు. అయితే ఆదేశాల్లో టోపీలుధరించేమోడీ భారత్‌కు రాగానే వాటన్నింటినీ విస్మరిస్తారని గుర్తుచేసారు. భారత్‌లో రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర ప్రారంభించినప్పటినుంచి ఆర్‌ఎస్‌ఎస్ నేత మోహన్‌భగవత్ మద్రసాను, మసీదులను సందర్శించడం ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు. మరికొద్దిరోజుల్లో ఇక మోడీ కూడా టోపీ ధరించక తప్పదని ఆయన అన్నారు. గతంలో అహ్మదాబాద్‌లోనిర్వహించిన సద్భావన దీక్షలో ప్రధానిమోడీ ఒక ముస్లిం మతపెద్ద ఇచ్చిన టోపీ ధరించేందుకు తిరస్కరించారని ఆనాడు ఆయన గుజరాత్‌ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేసారు. యాత్ర ప్రారంభించిన రెండునెలలకే ఆర్‌ఎస్‌ఎస్‌నేతల్లో మార్పులువచ్చాయని,సీనియర్‌సంఘ్ నాయకుడొకరు స్పందిస్తూ పేదలు నిరుపేదలుగానే ఉండిపోతున్నారని, సంపన్నులు మరింత సంపన్నులుగా మారుతున్నారని వ్యాఖ్యానించారని సింగ్ గుర్తుచేసారు. శ్రీనగర్‌కు చేరుకునే సరికి మరిన్ని మార్పులు మనం చూస్తామని దిగ్విజయ్‌సింగ్ అన్నారు.అలాగే దేశంలోని కోట్లాదిగా ఉన్న దళిత జాతికి ప్రధానిమోడీ ఏంచేసారో చెప్పాలని, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ హయాంలో ఏంజరిగిందో మోడీ చెప్పాలని కోరారు. ఆమ్ ఆద్మీపార్టీ, మజ్లిస్‌పార్టీలు వచ్చేనెలలో గుజరాత్ఎన్నికలకోసం ప్రచారంచేస్తున్నాయని, ఈ పార్టీలన్నీ కూడా ఆర్‌ఎస్‌ఎస్ నినాదం కాంగ్రెస్ ముక్తభారత్‌కే మద్దతి స్తున్నాయని దీన్నిబట్టి ఈరెండుపార్టీలు కూడా బిజెపికి బిటీమ్‌గానే ఉన్నాయని ఎద్దేవాచేసారు.బిజెపికి సాయం చేసేందుకే ఒవైసీ ఓట్లుచీల్చేందుకు ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులను నిలిపారన్నారు. అదేరీతిలో ఆప్‌కూడా పనిచేస్తోందన్నారు.



## ఒకే నంబరుతో నాలుగు డివైస్‌లలో వాట్సాప్'కంపానియన్‌మోడ్' ఫీచర్‌పై ముమ్మరపరీక్షలు

**న్యూఢిల్లీ, నవంబరు 15:** మెసేజింగ్ యాప్ అంతర్జాతీయంగా ఎక్కువ కస్టమర్లు ఉన్న మెటా అనుబంధ సంస్థ వాట్సాప్ ఇపుడు మరో కొత్తఫీచర్‌ను అందుబాటులోకి తెస్తోంది. కంపానియన్‌పేరిట ఒకే నెంబరుతో ఒకేసారి రెండుస్మార్ట్‌ఫోన్లతోపాటు మరో రెండు ఉపకరణాల్లో కూడా వాట్సాప్‌ను యాక్సెస్‌చేసుకోడానికి కస్టమర్లకు అనుమతివ్వనుంది. కంపానియన్‌మోడ్ అనే కొత్తఫీచర్‌ను ఇపుడు పరీక్షలుచేస్తోంది. వాట్సాప్‌లో రాబోయే ఫీచర్లను ట్రాక్‌చేసే వాబేటా ఇన్ఫో ప్రకారం కంపానియన్‌మోడ్ ఫీచర్‌ను కొన్ని బీటా టెస్టర్‌లకు విడుదలచేసింది. కొందరు బీటా టెస్టర్లకోసం ఫీచర్‌ను పరీక్షిస్తున్నట్లు కూడా చెప్పింది. మొబైల్, డెస్కటాప్‌లో ఏకకాలంలో వాట్సాప్‌ను ఉపయోగించవచ్చని తెలిపింది. లింక్‌డివైస్ ఆప్షన్‌ద్వారా రెండోస్మార్ట్‌ఫోన్ లింక్‌చేసుకునేఛాన్స్ వాట్సాప్ కల్పిస్తోంది. మరొక స్మార్ట్‌ఫోన్ లింక్ అయిన తర్వాత చాట్ హిస్టరీ చూడటం, మెసేజెస్ చూసుకోవడం, జవాబులివ్వడంతోపాటు కాల్స్‌కూడా చేసుకోవచ్చు. బీటా టెస్టర్ గరిష్టంగా నాలుగు ఉపకరణాలను అనుమతిస్తుంది. రెండు స్మార్ట్‌ఫోన్లు, ఒక టాబ్లెట్, ఒక డెస్కటాప్‌కు లింక్‌చేసుకోవచ్చు. ప్రస్తుతం క్యూఆర్‌కోడ్ స్కానింగ్‌ద్వారా టెస్కటాప్‌లో వాట్సాప్‌సేవలు పొందుతున్నారు. భారత్‌లో సుమారు 50 కోట్లకుపైగా వాట్సాప్‌యూజర్లు ఉన్నారు. ఇటీవలేగ్రూప్‌లో పాల్గొనేవారి సంఖ్యను 1024కి పెంచింది. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిటీస్‌ఫీచర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. వీటిలో ఒకగ్రూపు పలుగ్రూపులను రూపొందించుకునే వెసులుబాటు ఉంది. కమ్యూనిటీఫీచర్‌లో ఒకగ్రూపు గరిష్టంగా 12 గ్రూపులు సృష్టించవచ్చు. ఇదే క్రమంలో కంపానియన్‌మోడ్ ఫీచర్‌ను కూడా అందుబాటులోకి తెస్తోంది.



# సత్యేంద్రజైన్‌కు జైలులో విఐపి సపర్యలు

## తీహార్ జైలు సూపరింటెండెంట్ సస్పెన్షన్

**న్యూఢిల్లీ, నవంబరు 15:** మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఆమ్ ఆద్మీ పార్టీ నేత సత్యేంద్ర జైన్‌కు జైలులో సకల సదుపాయాలు అందుతున్నాయని ఆరోపణలు వచ్చాయి. దీంతో లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన జైలు విభాగం అధికారులు తీహార్ జైలు సూపరిటెండెంట్ అజిత్ కుమార్‌పై వేటు వేశారు. జైలు నిబంధనల విషయంలో అజిత్ అవకతవకలకు పాల్పడ్డారని, దీనిపై దర్యాప్తు చేయాల్సి ఉందని ఢిల్లీ జైళ్లశాఖ వెల్లడించింది. రూ.200 కోట్ల మనీలాండరింగ్ కేసులో ప్రధాన నిందితుడైన సుకేశ్ చంద్రశేఖర్ ఇటీవల సత్యేంద్రజైన్ సహా ఆమ్ ఆద్మీ పార్టీ నేతలపై సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. సుకేశ్ కూడా ప్రస్తుతం తీహార్ జైల్లోనే ఉన్నాడు. అయితే జైల్లో తనకు రక్షణ కల్పిస్తామంటూ సత్యేంద్రజైన్ తన నుంచి బలవంతంగా రూ.10 కోట్లు వసూలు చేశారని సుకేశ్ ఆరోపించాడు. దీనిపై దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేశానని, అప్పటి నుంచి జైన్ తనను బెదిరిస్తున్నాడని పేర్కొంటూ ఇటీవల లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాకు లేఖ రాశాడు. అంతేగాక తీహార్ జైల్లోనే ఉన్న సత్యేంద్ర జైన్‌కు విఐపి సేవలు అందుతున్నాయని ఆరోపించాడు. దీంతో ఈ ఆరోపణలపై దర్యాప్తు చేపట్టేందుకు ఎల్జీ సక్సేనా ఓ దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేశారు.

ఈ కమిటీ ఇటీవల విచారణ చేపట్టగా తీహార్ జైల్లో అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించింది. ఈ క్రమంలోనే జైలు సూపరింటెండ్‌పై చర్యలు తీసుకోవాలిన ఈ కమిటీ జైలు ఉన్నతాధికారులకు ప్రతిపాదించింది. దీంతో అధికారులు అజిత్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు. సత్యేంద్ర జైన్‌కు జైల్లో ప్రత్యేక ఆహారం అందిస్తున్నారని, అనుమతించిన వేళలకు మించి కొందరు ఆయనకు మసాజ్‌లు వంటివి చేస్తున్నారని ఇటీవల ఇడి కూడా తన దర్యాప్తు నివేదికలో వెల్లడించింది. ఇదిలా ఉండగా మనీలాండరింగ్ కేసులో జైన్ బెయిల్ పిటిషన్‌పై నవంబరు 16న కోర్టు మరోసారి విచారణ చేపట్టనుంది.



## 26.91బిలియన్‌డాలర్లకు పెరిగిన వాణిజ్యలోటు

**న్యూఢిల్లీ, నవంబరు 15:** భారత వాణిజ్యలోటు అక్టోబరునెలలో 26.91 బిలియన్ డాలర్లకుపెరిగింది. వాణిజ్యమంత్రిత్వశాఖ కార్యదర్శి సునీల్ భర్తవాల్‌మాట్లాడుతూ గతనెలలో వాణిజ్యం మొత్తం దీపావళి, దసరా పండగసీజన్ కావడంతో ఫ్యాక్టరీ కార్మికులు సిబ్బంది మొత్తం ఇళ్లకువెళ్లారని వివరించారు. అక్టోబరునెలలో ఎగుమతులు 16.65శాతం క్షీణించి 29.78 బిలియన్ డాలర్లకు చేరాయి. అదేక్రమంలో దిగుమతులు 5.7శాతంపెరిగి 56.7 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు వాణిజ్యశాఖ వెల్లడించింది. దీనితో భారత వాణిజ్యలోటు 50.25శాతంపెరిగి 26.91 బిలియన్ డాలర్లకు చేరింది. ఏడాదిక్రితం నాటి వాణిజ్యలోటుకంటే రెట్టింపు అయింది. అదే అంతకుముందు సెప్టెంబరునెలలో ఉన్న వాణిజ్యలోటుకంటే 4.66శాతంపెరిగిందని వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రకటించింది. అక్టోబరు క్షీణత మొత్తం సీజనల్ అని నవంబరునెలలో వచ్చిన వాణిజ్య గణాంకాలనుపరిశీలించాకే తుదినిర్ణయం తీసుకుంటామని ఆయన అన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థకూడా అంతర్జాతీయ వాణిజ్యవృద్ధి అంచనాలను తగ్గించింది. ఐఎంఎఫ్‌కూడా జిడిపి వృద్ధి అంచనాలను తగ్గించింది.

# 64.08 కోట్లకుపెరిగిన కరోనా కేసులు 66.16 లక్షలకు చేరుకున్న వైరస్ మరణాలు

**జెనీవా, నవంబరు 15:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు పెరుగుతూ పోతున్నాయి. మంగళవారం నాటికి ప్రపంచవ్యాప్తంగా 64.08 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.16 లక్షలమంది చనిపోయారు. మరో 35,854 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.04 కోట్లవరకూ ఉంటే మరో 1.37 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.60 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 19.52 లక్షలమంది చనిపోయారు. మరో 7653 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.03 కోట్లకునమోదయితే మరో 37.70 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.84 కోట్లకు వైరస్ బాధితులుంటే వారిలో 15.58 లక్షలమంది చనిపోయారు. మరో 7819 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.30 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.62 కోట్లమంది బాధితుల్లో 14.93 లక్షలమంది చనిపోయారు. మరో 9305 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.87 కోట్లకుపైగా నమోదుకాగా మరో 60.09 లక్షలమంది ఆసుపత్రుల్లోనే ఉన్నారు.

# జీ 20 దేశాల శిఖరాగ్ర సదస్సులో కరోనా కలకలం

**బాలి, నవంబరు 15:** ఇండోనేషియాలోని బాలిలో జరుగుతున్న జీ20 దేశాల శిఖరాగ్ర సదస్సులో కరోనా కలకలం సృష్టించింది. ఈ సదస్సుకు వచ్చిన కంబోడియా ప్రధాన మంత్రి హున్ సేన్ కొవిడ్ బారిన పడ్డారు. దాంతో, సదస్సులో తన సమావేశాలన్నింటినీ ఆయన రద్దు చేసుకున్నారు. ఇటీవలే కంబోడియాలోని ఫ్నోమ్‌లో జరిగిన అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏషియన్ నేషన్స్ సమ్మిట్‌లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, భారత ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధన్‌కడ్ సహా ప్రపంచ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఆదివారం ముగిసిన ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి కంబోడియా ఆదిథ్యం ఇచ్చింది. సేన్ చాలా మంది నాయకులతో వ్యక్తిగతంగా సమావేశమయ్యారు. అనంతరం సోమవారం రాత్రి బాలి చేరుకున్నారు. ఆ రాత్రి ఆయనకు కరోనా పరీక్షలు చేశారు. ఇందులో ఆయన పాజిటివ్‌గా తేలారు. ఈ విషయాన్ని ఇండోనేషియా వైద్యులు ధృవీకరించారు.



దాంతో తాను కంబోడియాకు తిరిగి వస్తున్నానని, జీ20తో పాటు బ్యాంకాక్‌లో జరగనున్న ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కో-ఆపరేషన్ ఫోరమ్‌లో తన సమావేశాలను రద్దు చేసుకుంటున్నట్లు హున్ సేన్ తెలిపారు.

# ప్రభుత్వకార్యాలయాల్లో ప్రధాని మోడీ ఫోటోలు తీసేయాలి ఎన్నికల సంఘానికి ఆప్ ఫిర్యాదు

**అహ్మదాబాద్, నవంబరు 15:** గుజరాత్‌లోని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్యాలయాల్లో ఉన్న ప్రధానిమోడీ ఫోటోను తొలగించేటట్లు ఆదేశాలు జారీచేయాలని ఆమ్ ఆద్మీపార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేసింది. ఈఫోటోల ప్రదర్శన ద్వారా ఎన్నికల నియమావళిని కూడా రాష్ట్రప్రభుత్వం ఉల్లంఘించినట్లవుతోందని ఆప్ వాదించింది. వచ్చేనెల ఒకటి, ఐదు తేదీల్లో రెండు విడతలుగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని అంచనా. 182 స్థానాలకు రెండుదశలుగా జరుగుతున్న ఎన్నికల్లో ఓట్లలెక్కింపు వచ్చేనెల 8వ తేదీనే జరుగుతుంది. భారతీయ జనతాపార్టీకి ఎన్నికల్లో స్టార్ కాంపెయినర్‌గా ప్రధానిమోడీ ఉన్నందున మోడీ ఫోటోలు ప్రభుత్వకార్యాలయాల్లో ప్రదర్శించడం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమేనని ఆప్ గుజరాత్ లీగల్‌సెల్‌కార్యదర్శి పునీత్‌జునేజా ఆరోపించారు. ఎన్నికల సంఘానికి ఇచ్చిన విజ్ఞప్తిపత్రంలో ఆప్ ఈ ఫోటోలను తొలగించాలని, ఒక స్టార్ కాంపెయినర్ ఫోటోలను ఎలా ఉంచుతారని ఆయన ఆరోపించారు. ప్రధానిమోడీ ఫోటోలను రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను ప్రముఖంగా ప్రదర్శిస్తున్న సంగతి తెలిసిందే.

ఈ ఫోటోలు ఇలా ఏర్పాటు చేయడం వల్ల ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలపరంగా గుజరాత్‌లో అధికార బిజెపికి ఆమ్ ఆద్మీపార్టీ గట్టిపోటీ ఇస్తున్న సంగతి తెలిసిందే.

# క్రిస్మస్‌కు 2.25 లక్షల చీరెల పంపిణీ

## మైనార్టీ సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని తెలంగాణ వ్యాప్తంగా క్రిస్టియన్ వర్గంలోని అతి బీద కుటుంబాలకు 2 లక్షల 25 వేల చీరలను పంపిణీ చేయాలని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కె ఈశ్వర్ తెలిపారు.



హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో మాటాడుతూ ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా క్రైస్తవ కుటుంబాలకు నాణ్యమైన దుస్తులను పంపిణీ చేయాలని నిర్ణయిం చామన్నారు. డిసెంబరు మొదటి వారంలో క్రిస్మస్ పండుగ కార్యక్రమాలకు సంబంధించిన సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా క్రిస్టమస్‌కు ఎటువంటి దుస్తులు పంపిణీ చేయాలనే విషయమై తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి హెచ్ఎం నదిమ్, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఎండి కాంతి వెస్లీ, మైనార్టీ కార్పొరేషన్ డైరక్టర్ షహనాజ్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేలకు ఎర కేసు..

# సిబిఐకి అప్పగించేందుకు హైకోర్టు నిరాకరణ

## సిట్ విచారణ చాలన్న న్యాయస్థానం

## 29న దర్యాప్తు వివరాలను విజయ్‌సేన్‌రెడ్డి బెంచ్‌కు ఇవ్వాలని ఆదేశం

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** ఎంఎల్ఎలకు ఎర కేసులో సిబిఐ లేదా సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలన్న బిజెపి నేతల పిటిషన్‌ను హై కోర్టు తోసిపుచ్చింది. ఈ కేసు విచారణ సర్కారు ఏర్పాటు చేసిన సిట్ ఆధ్వర్యంలోనే కొనసాగాలని చీఫ్ జస్టిస్ ఉజ్వల్ భుయాన్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం ఆదేశించింది. టిఆర్ఎస్ ఎంఎల్ఎలను కొనుగోలు చేసేందుకు ఉద్దేశించిన ఫాం హౌస్ కుట్ర కేసును సిబిఐ లేదా హైకోర్టు ఆధ్వర్యంలో నేరుగా విచారణ జరిగేలా చూడాల ని బిజెపి నేతలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. ఈ కేసు విచారణన స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో సరైన విధంగా జరిగే అవకాశాలు లేవని ఆ పిటి షన్‌లో పేర్కొనడం విదితమే. ఈ కేసు సర్కారు కల్పితమైనదిగా బిజెపి ఆరోపించడంతో పాటు ఇందులో ఫిర్యాదిదారులు, నిందితులు అంతా ప్రభుత్వానికి తెలిసిన వా రేనని, ఇందులో అనవసరంగా తమ పార్టీ పేరును, ముఖ్య నేతల పేర్లను తెరపైకి తెస్తూ లేనిపోని నిందారోపణలు చేస్తోందని బిజెపి పేర్కొంది. ఈ పిటిషన్‌పై ఇప్పటి కే పలుమార్లు జరిగిన విచారణ వాయిదా పడగా మంగళవారం నాటి విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. తాజా విచారణను చీఫ్ జస్టిస్ ఉజ్వల్ భు యాన్ నేతృత్వంలోని ధర్మాసనం చేబట్టి ముగింపు పలికింది. బిజెపి నేతలు కోరినట్లుగా పాం హౌస్ కుట్ర కేసును సిబిఐ లేదా సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించడం లేదా బదలాయించడం కుదరదని హైకోర్టు ధర్మాసనం తేల్చి చెప్పింది. దీనిపై స్టే విధించాలన్న బిజెపి పిటిషన్‌ను కూడా ధర్మాసనం తోసిపుచ్చింది. ఈ కే సు విచారణ సర్కారు సీనియర్ పోలీసు అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిట్ నేతృత్వంలోనే కొనసాగడం ఉత్తమమని హైకోర్టు వ్యాఖ్యానించింది. సిట్ విచారణ లో వెలుగుచూసిన వివరాలను ఈ నెల 29వ తేదీన జస్టిస్ విజయ్‌సెన్ రెడ్డి నేతృత్వంలోని బెంచ్‌కు సిట్ అధికారులు అందించాలని హైకోర్టు ఆదేశించింది. ఇదే సమ యంలో ఈ కేసుకు సంబంధిం చిన విచారణ వివరాలను రాజకీయ నాయకులకు, మీడియాకు, కార్యనిర్వాహక వ్యవస్థకు ఎట్టి పరిస్థితుల్లోనూ లీక్ చేయవద్దని హైకోర్టు పేర్కొంది. దీనికి భిన్నంగా కేసు విచారణ తాలూకు విషయాలను ఎవరైనా లీక్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం వెల్లడించింది. సిట్ దర్యాప్తును జస్టిస్ విజయ్‌సెన్ రెడ్డి పర్యవేక్షిస్తారని హైకోర్టు పేర్కొంది.

# గ్రూప్-1 ప్రిలిమినరీ ఫైనల్ కీ విడుదల

## వెబ్‌సైట్‌లో పొందుపరచిన టిఎస్‌పిఎస్‌సి

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఫైనల్ కీని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) మంగళవారం విడుదల చేసింది. ప్రాథమిక కీపై వచ్చిన అభ్యంతరాలను ఎక్స్‌ఫర్ట్ కమిటీలు పరిశీలించిన అనంతరం .. ఎక్స్‌ఫర్ట్ కమిటీలు సమర్పించిన రికమండేషన్ల ఆధారంగా ఫైనల్ కీని విడుదల చేసినట్టు కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటి గ్రూప్-1 నోటిఫికేషన్ నంబర్ 4/2022ను టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసింది. ఇందుకు సంబంధించిన ప్రిలిమినరీ పరీక్షను అక్టోబర్ 16న నిర్వహించారు.

ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీని అక్టోబర్ 29న ప్రకటించారు. అక్టోబర్ 31 నుంచి నవంబర్ 4 వరకు ప్రాథమిక కీ పై అభ్యంతరాలను స్వీకరించారు. వచ్చిన అభ్యంతరాలపై ఎక్స్‌ఫర్ట్ కమిటీలను ఏర్పాటు చేసిన కమిషన్ ఎక్స్‌ఫర్ట్ కమిటీల రికమండేషన్స్ ఆధారంగా మంగళవారం ఫైనల్ కీని టీఎస్‌పీఎస్‌సీ విడుదల చేసింది. ఫైనల్ కీ పై ఎటువంటి అభ్యంతరాలను స్వీకరింబోమని కమిషన్ స్పష్టం చేసింది. మెయిన్స్ పరీక్షలను ఫిబ్రవరిలో నిర్వహించనున్నారు.

# వాంటెడ్ నేరగాడు ఆఫ్రికన్ డ్రగ్‌స్మగ్లర్ అరెస్టు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్ ఎన్ఈడ బ్ల్యు) విభాగం వాంటెడ్ నేరగాడుగా వున్న ఆఫ్రికన్ డ్రగ్ స్మ గ్లర్‌ను పట్టుకుంది. దేశంలో అక్రమంగా వుండడ ంతో పాటు మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ఇతగాడి నుంచి 12 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్‌ను, ఒక సెల్ ఫోన్ ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఈ విభాగం డిసిపి గుమ్మి చక్రవర్తి మంగళవారం మీడియాకు వెల్లడించారు. ఆఫ్రికాలోని సుడాన్‌కు చెందిన మహమ్మ ద్ యాగౌబ్ మహమ్మద్ అలీ (31) పాస్‌పోర్టు, వీసా గడువు ముగిసినా భారత్‌లో అక్రమంగా వుంటున్నాడు. కొంతకాలంగా బెంగళూరు నగరంలో వుంటున్న ఇతను త రచూ హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తూ తనకు నమ్మకంగా వుండే వారికి ఎండిఎంఎ రకం మాదకద్రవ్యాలతో పాటు ఇంకొన్ని రకాల డ్రగ్స్‌ను సరఫరా చేసేవాడు. ఇ తనిపై ఇంతకు ముందు పాతబస్తీలోని ఫలక్‌నుమాతో పాటు కుషాయిగూడ, రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్‌లలో మాదకద్రవ్యాల స్మగ్లింగ్ కేసులున్నాయి. ఈ కేసుల్లో ఇ తను అరెస్టయి బెయిలుపై విడుదలై పరారీలో వున్నాడు. ఇతని కోసం గాలిస్తున్నా తప్పించుకు తిరుగుతున్నాడు. అయితే కొంతకాలంగా ఇతను బెంగళూరు సిటీలో వుం టూ అక్కడి నుంచి డ్రగ్స్ దందాను కొనసాగిస్తున్నాడు. అక్కడి నుంచి తరచూ హైదరా బాద్‌కు వస్తూ మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నాడు. ఇతని వద్ద నుంచి డ్రగ్స్ కొన్న మరో ఆఫ్రికన్ స్మగ్లర్ ఓబేద్ అల్ కత్రే ఇటీవలే అరెస్టయ్యాడు. కత్రే ఇచ్చిన సమాచారంత మహమ్మద్ అలీపై నిఘా వుంచగా సోమవారం రాత్రి ఇతను హై దరాబాద్‌కు వస్తున్నట్లు సమాచారం అందింది. ఈ సమాచారం మేరకు నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం అరెస్టు చేసింది. ఈ సంద ర్భంగా ఇతని వద్ద నుంచి లక్షా 20 వేల రూపాయల విలువచేసే 12 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్‌ను జప్తు చేసింది. పట్టుబడ్డ నిందితుడిని తదుపరి వి చారణ నిమిత్తం ఫలక్‌నుమా పోలీసులకు అప్పగించారు. కాగా ఇతను నగరానికి చెందిన ఏడుగురు వ్యక్తులకు మాదకద్రవ్యాలను అమ్మినట్లు గుర్తించారు. వీరి వివరాల ను సేకరిస్తున్నారు. త్వరలో వీరిని కూడా అరెస్టు చేసే వీలుంది.

# విద్యుత్ శాఖలో జెఎల్ పోస్టులకు మళ్లీ నోటిఫికేషన్

## అక్రమాలతో రద్దు చేసిన 1,000 పోస్టుల భర్తీకి మళ్లీ కసరత్తు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** అక్రమాలు జరిగిన నేపథ్యంలో రాష్ట్రంలోని సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ (టిఎస్ ఎస్పీడీసీఎల్) సంస్థలో రద్దైన 1,000 జూనియర్ లైన్‌మెన్ (జెఎల్) పోస్టుల భర్తీకి మళ్లీ నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విషయమై ఎస్పీడీసీఎల్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ నోటిఫికేషన్‌ను ఈ నెలాఖ రున లేదా డిసెంబర్ మొదటి వారంలో విడుదల చేయాలని సంస్థ అధికారులు నిర్ణయించారు. కాగా ఈ ఏడాది అగస్టు 26వ తేదీన విడుదల చేసిన నోటిఫికేషన్‌కు జూలై 17వ తేదీన రాత పరీక్షను ఎస్పీడీసీఎల్ అధికారులు నిర్వహించారు. అయితే ఈ పరీక్షకు హాజరైన అభ్యర్థుల్లో కొంత మంది వద్ద నుండి రాష్ట్ర విద్యుత్ సంస్థలకు చెందిన మరికొందరు అధికారులు, ఉద్యోగులు భారీగా డబ్బు వసూలు చేసి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ రాత పరీక్షలో జరిగిన అక్రమాలపై అభ్యర్థులు హైదరాబాద్‌లోని కార్పొరేట్ కార్యాలయం వద్ద నిరసనలు, ఆందోళనలు నిర్వహించారు. చివరకు ఈ అక్రమాలపై విచారణ జరపడంతో 181 మంది జూనియర్ లైన్‌మెన్ పోస్టులకు రాత పరీక్ష రాసే అభ్యర్థులకు 5గురు అధికారులు, ఉద్యోగులు సమాధానాలు చేరవేసినట్లు రుజువైంది. దీంతో ఈ రాత పరీక్ష అక్రమాల విషయంలో తెలంగాణ విద్యుత్ సంస్థలకు చెందిన 5 గురు అధికారులు, ఉద్యోగులపై వేటు వేశారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ ఎస్పీడీసీఎల్)లో పనిచేస్తున్న మలక్‌పేట్ ఏడీఈ మొహమ్మద్ ఫిరోజ్‌ఖాన్, విద్యానగర్ లైన్‌మెన్ సపావత్ శ్రీనివాస్, హైదరాబాద్ రెతిబౌలి సెక్షన్‌లో ప్రైవేట్ మీటర్ రీడర్‌గా పనిచేస్తున్న కేతావత్, టిఎస్ ఎస్పీడీసీఎల్ పరిధిలో జగిత్యాల సబ్ ఇంజినీర్ సాజన్, తెలంగాణ ట్రాన్స్‌కోలో పనిచేస్తున్న మిర్యాలగూడ ఏడిఈ సైదులుపై వేటు వేశారు. వీరిపై విద్యుత్ శాఖ క్రిమినల్ కేసులు పెట్టడంతో పాటుగా, విధుల నుండి సస్పెండ్ చేసింది. ఈ నేపధ్యంలో తప్పనిసరి పరిస్థితుల్లో 1,000 జూనియర్ లైన్‌మెన్ పోస్టుల భర్తీ నిమిత్తం మే 5వ తేదీన విడుదల చేసిన 03/2022 నోటిఫికేషన్ రద్దు చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ప్రకటించింది.

# సంగారెడ్డి టిఆర్ఎస్ ర్యాలీలో అపశ్రుతి

## టపాసులు పేలి ముగ్గురికి గాయాలు.. ఒకరి పరిస్థితి విషమం



గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

**సంగారెడ్డిబ్యూరో, నవంబరు 15, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో మంగళవారం టిఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్‌ర్యాలీలో విషాదం చోటు చేసుకుంది. సంగారెడ్డిలోని చౌరస్తా నుండి చేపట్టిన బైక్‌ర్యాలీ కలెక్టరేట్ కార్యాలయం సమీపంలోనికి రాగానే ఒక్కసారిగా టపాసుల పెలుడుతో పెద్ద శబ్దంతో మంటలు చేలరేగడంతో అక్కడ కొద్ది సేపు స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. అక్కడ ఏంజరుగుతుందోనని అందోళన చెందారు. ప్రధానరహదారిపై వెళ్లే వాహనాలు ఏక్కడికక్కడే నిలిచిపోయాయి.ఆటోలోని మంటలు తగ్గుముఖం పట్టడంతో అక్కడ చూసేసరికి ఒకవ్యక్తి తీవ్రంగా గాయపడి ఉండగా, మరో ఇద్దరు స్వల్ప గాయాలతో పడిఉన్నారు. వీరిని స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఉత్సాంగా సాగుతున్న ర్యాలీలో ఇలాటపాసులు పేలి ముగ్గురు గాయాలపాలవ్వడంతో టిఆర్ఎస్ నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. సంగా రెడ్డిలో నూతనంగా నిర్మించిన, మెడికల్ కళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా టిఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్య కర్తలు చౌరాస్తా నుండి సంగారెడ్డిలో నూతనంగా నిర్మించిన మెడికల్ కళాశాల వరకు బైక్‌ర్యాలీ నిర్వహిం చాలని నిర్ణంచి, బైక్‌ర్యాలీ చేపట్టారు. ర్యాలీ సందర్భంగా టపాసులు కాల్చడానికి, ర్యాలీ ముందర ఒక ఆటోలో టపాసులు ఉంచి వాటిని కాల్చుతూ, ముందుకు సాగుతున్నారు. ఇదే క్రమంలో ర్యాలీ కలెక్టరేట్ సమీపంలోనికి రాగానే, ముందు ఉన్న ఆటోలో మంటలు చెలరేగాయి. టపాసులు కాల్చుతున్న సమయంలో టపాసుల నుండి వెలువడిన మెరుగులు ఆటోలో పడగా, ఆటోలోని టపాసులులకు అంటుకొని మంటలు చెలరెగాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. టపాసులు పేలడంతో దట్టమైన పోగకప్పుకుందని అన్నారు.అనంతరం చూడగా ఒకరికి తీవ్రగాయాలుకాగా, ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయని వారు తెలిపారు. ఈసంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. అప్పటికప్పుడు మంటలు చెలరెగడంతో ఏంజరుగుతుందో కొద్దిసేపు అక్కడి వారికి అర్థకాలేదని అన్నారు. గాయపడిన వారిని, స్థానిక అసుపత్రికి తరలించి,ఆటు నుండి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరా బాద్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో కుషల్‌కు తీవ్రగాయాలు కాగా, బబ్లూ అలియాస్ సుభాష్, సందీప్‌కు స్వల్పగాయాలు ఆయ్యాయని పోలీసులు తెలిపారు.

# సిసిఎస్‌పై ఆర్టీసికి హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ (సీసీఎస్) నిధులకు సంబంధించి సంస్థ యాజమాన్యానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆర్టీసీ కార్మికుల జీతాల నుండి మినహాయించిన సీసీఎస్ సొమ్మును ఎందుకు జమ చేయలేదో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. సీసీఎస్ నిధులను వాడుకున్న సంస్థ యాజమాన్యంపై సీసీఎస్ సెక్రటరీ బి మహేష్, మరొక సభ్యులు గత వారంలో హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ కె శరత్ నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా విచారణ జరిపింది. పిటీషనర్ తరపు న్యాయవాది జయప్రకాశ్‌రెడ్డి వాదిస్తూ ఆర్టీసీ, క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం కార్మికుల వేతనాల నుండి 639 కోట్ల రూపాయలకు పైగా సంస్థ యాజమాన్యం మినహాయించుకుందని, దాన్ని సొసైటీకి జమ చేయకుండా ఏళ్లతరబడి తాత్సారం చేస్తోందన్నారు. గత నెలాఖరు నాటికి వడ్డీతో సహా 904 కోట్ల రూపాయలకు అది చేరుకుందని వివరించారు. వడ్డీ ఇచ్చేందుకు ఆర్టీసీ యాజామన్యం నిరాకరిస్తోందని ధర్మాసనానికి తెలియచేశారు.

అలాగే సీసీఎస్ నిధుల విషయమై గతంలో వేసిన కేసు ఇంకా కోర్టులోనే ఉందన్నారు. క్రెడిట్ కోపరేటివ్ సొసైటీలో 36,657 మంది సభ్యులకు సంబంధించి ఈ సొమ్మును యాజమాన్యం జమ చేయకుండా ఉండ పోయిందని పేర్కొన్నారు. ఇందువల్ల అత్యవసర సమయాల్లో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న కార్మికులకు వాటిని మంజూరు చేయలేని పరిస్థితుల్లో సొసైటీ ఉందని వెల్లడించారు. దీంతో న్యాయస్థానం ఆర్టీసీ యాజమాన్యానికి నోటీసులు ఇచ్చి, విచారణను 21వ తేదీకి వాయిదా వేసింది.

# బిసి విద్యార్థి యువజన పోరు యాత్ర

- 42 రోజులపాటు 42 బహిరంగ సభలు
- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 15, ప్రభాతవార్త:** చదువు కోసం, సామాజిక న్యాయం కోసం రాష్ట్ర వ్యాప్తంగా బీసీ విద్యార్థి, యువజనులను జాగృతం చేయడం కోసం బీసీ విద్యార్థి యువజన పోరు యాత్ర నుంచి పాలమూరు నుంచి పట్నం వరకు 42 రోజులపాటు 42 బహిరంగ సభల ద్వారా నిర్వహించబోతున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ముగింపు సభను 2023 జనవరి 8న హైదరాబాద్ నగరంలో వేలాది మందితో బీసీ విద్యార్థి, యువజనుల మహాసమ్మేళనం పేరుతో ముగింపు సభ ఉంటుందని, రాష్ట్రంలోని 33జిల్లాల, 42 కేంద్రాలలో బహిరంగసభలుంటాయని స్పష్టం చేశారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ బీసీ విద్యార్థి యువజన సంఘాల రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం జరిగింది. యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యామ్ కుర్మ, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షత వహించగా కేంద్ర కమిటీ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్‌గౌడ్ సమన్వయం చేశారు. ఈ సమావేశంలో రాఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకుండా ప్రభుత్వ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని, గత మూడు సంవత్సరాలుగా బకాయిలను ఇవ్వకుండా ఉన్నతవిద్యకు బడుగులను దూరం చేస్తున్నారని అన్నారు. విద్యార్థుల బలిదానాలతో వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో చదువు కోసం మళ్లి సమరం సాగించాల్సిన దుస్థితి ఏర్పడిందని, బడుగులకు కల్పించే ఉచిత విద్య పాలకుల దయాదాక్షిణ్యాలతో కాదని, ఇది రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. ఈనెల 28వ తేదీ నుంచి ఈ యాత్ర ప్రారంభమవుతుందని, రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కి రాష్ట్రంలో శాశ్వతంగా రెండు మూడు శాతం లేని వారు అధికారాన్ని చెలాయించాలని చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 50లక్షల మంది బీసీ జనాభాను జాగృతం చేయాలనే లక్ష్యంగా ఈ యాత్ర చేపడుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి, బీసీ




సమావేశంలో ప్రసంగిస్తున్న బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

సంక్షేమసంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ బైరి రవికృష్ణ, యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఈడిగ శ్రీనివాస్‌గౌడ్, నాయకులఉ గొడుగు మహేష్ యాదవ్, పందుగ బాలు ముదిరాజ్, గండెచెర్వు వెంకన్న, ప్రవీణ్‌గౌడ్, సమతయాదవ్, స్వర్ణగౌడ్, ఆంజనేయులు యాదవ్, వరకుప్పల మధు, జాజు లింగంగౌడ్, బూడిద మల్లికార్జున్, పానుగంటి విజయ్, ద్యాగ అనీల్‌కుమార్, వంశీ ముదిరాజ్, గూడురు భాస్కర్, నాగరాజుగౌడ్, దోమ వెంకట్, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్న సిమ్‌కార్డులు, ఇన్‌సెట్- సిమ్‌కార్డుల గోల్‌మాల్‌కు పాల్పడ్డ నేరగాడ

# పాతబస్తీలో సిమ్‌కార్డుల గోల్‌మాల్

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన కేటుగాడు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** పాతబస్తీలో సిం కార్డుల గోల్‌మాల్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టుచేశారు. ఈ సందర్భంగా ఈ గోల్‌మాల్‌కు పాల్పడిన కేటు గాడితో పాటు అతని వద్ద అక్రమంగా వున్న 50 బిఎస్ఎన్ఎల్ సిం కార్డులను, మరో సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి మంగళవారం మీడియాకు వెల్లడించారు. పాతబస్తీలోని కాలాపత్తర్‌కు చెందిన ఎంఎ బారీ (25) అదే ప్రాంతంలో గల వట్టేపల్లిలో జూబిలీ మొబైల్ షాప్ పేరిట ఓ సెల్‌ఫోన్ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. ఈ దుకాణంలో కొత్త ఫోన్‌లతో పాటు పలు కంపెనీల సిం కార్డులను అమ్ముతుంటాడు. అయితే ఇతని వద్ద సెల ఫో న్‌లతో పాటు కొత్త సిం కార్డులు ఎవరైనా కొనేందుకు వస్తే వారి ఆధార్ కార్డులు, ఐడి ప్రూఫ్‌లతో పాటు ఎక్కువ సంఖ్యలో ఫోటోలను సేకరించేవాడు. ఇన్ని ఫోటోలు ఎందుకని ఎవరైనా ప్రశ్నిస్తే సాంకేతిక కారణాలు అంటూ నాటకం ఆడేవాడు. దీని తరువాత తాను ఇతరుల నుంచి సేకరించిన ఫోటోలు, ఆధార్, ఐడి ప్రూఫ్‌లను వాడి తనకు నచ్చిన కంపెనీల సిం కార్డులను పెద్ద సంఖ్యలో కొనేవాడు. అనంతరం వాటిని తనకు నచ్చిన వారికి ఇచ్చేవాడు. ఇలా ఒకరిపేరిట కొనుగోలు చేసిన సిం కార్డుల ను ఇతగాడు మరొకరికి ఇస్తూ నేరాలకు పాల్పడసాగాడు. ఇలా చేయడం చట్టవిరుద్ధం కావడంతో పాటు నేరం కూడా. కాగా బారీ వద్ద వడాఫోన్ సిం కార్డును కొన్న ఫల క్‌నుమాకు చెందిన జాఫర్ అనే వ్యక్తి ఎక్కువ ఫోటోలు ఇచ్చాడు. జాఫర్ ఒక సింకార్డు తీసుకోగా ఇదే సమయంలో అతని పేరిట బిఎస్ఎన్ఎల్ నుంచి బారీ మూడు సిం కార్డులు తీసుకున్నాడు. ఈ విషయం జాఫర్‌కు తెలియడంతో అతను బారీని నిలదీశాడు. అయితే దీనిపై బారీ ఏవేవో కథలు చెప్పడంతో ఒళ్లు మండిన జాఫర్ నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై రంగంలో దిగిన దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలోని పోలీసు బృందం సిం కార్డుల గోల్‌మాల్‌కు పాల్పడుతున్న బారిని మంగళవారం అరెస్టు చేసింది. ఈ సందర్భంగా అతని వద్ద అక్రమంగా వున్న బిఎస్ ఎన్ఎల్ కంపెనీకి చెందిన 50 సిం కార్డులతో పాటు సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు. నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. పట్టుబడిన నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం ఫలక్‌నుమా పోలీసులకు అప్పగించారు.

# ఎస్ఎస్‌సి పరీక్ష ఫీజు గడువు పెంపు

## అపరాధ రుసుం లేకుండా 24 వరకు స్వీకరణ

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** మార్చిలో నిర్వహించనున్న 10వ తరగతి వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపుకు తుది గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అపరాధ రుసుం లేకుండా ఈ నెల 15 వరకు ఫీజు చెల్లింపుకు గడువు ఉండగా.. దానిని కాస్త ఈ నెల 24 వరకు పొడిగిస్తున్నట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ కృష్ణారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుం రూ. 50తో డిసెంబర్ 5 వరకు, రూ. 200తో డిసెంబర్ 15 వరకు, రూ. 500 అపరాధ రుసుంతో డిసెంబర్ 29 వరకు అవకాశం కల్పించినట్టు మంగళవారం తెలిపారు.

# నిజాం కాలేజ్ కొత్త హాస్టల్ యుజి విద్యార్థినులకే .. కాలేజి ప్రిన్సిపాల్స్‌కు ఆదేశం

## విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** నిజాం కళాశాలలో నూతనంగా నిర్మించిన హాస్టల్‌భవనం మొత్తం డిగ్రీ(యూజీ) విద్యార్థులకు కేటాయించనున్నట్టు విద్యామంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం తన కార్యాలయంలో ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ రవీందర్, నిజాం కాలేజ్ ప్రిన్సిపాల్‌తోపాటు విద్యార్థినులతో మం త్రి సమావేశమయ్యారు. నిజాం కళాశాలలో నూతనంగా నిర్మించిన హాస్టల్ పూర్తిగా యూజీ విద్యార్థులకే కేటాయిస్తామని విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. నిజాం కాలేజ్ విద్యార్థినుల సమస్యను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు మేరకు విద్యార్థినులు,కాలేజ్ ప్రిన్సిపాల్‌తో సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని మంత్రి తెలిపారు. మార్గదర్శక నిబంధనలకు అనుగుణంగా వసతి కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. విద్యార్థినులందరూ దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సబిత సూచించారు. రాష్ట్ర చరిత్రలోనే మొదటిసారిగా నిజాంకాలేజీలో యూజీ విద్యార్థినులకు వసతి సౌకర్యం కల్పిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థినులకు కావ ల్సిన ఏర్పాట్లను చేయాలని నిజాంకళాశాల ప్రిన్సిపాల్‌ను మంత్రి ఆదేశించారు.

# ట్రాన్స్‌జెండర్లకు పోర్టల్ ప్రారంభించిన కేంద్రం

## రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** ట్రాన్స్ జెండర్ల (లింగమార్పిడి) కోసం కేంద్రం వెబ్ పోర్టల్‌ను ప్రారంభించిందని తెలంగాణ వికలాంగుల సంక్షేమ శాఖ డైరక్టర్ బి శైలజ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ట్రన్స్ జెండర్ల నమోదు కోసం నేషనల్ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపధ్యంలో రాష్ట్రంలోని ట్రాన్స్ జెండర్లు పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. లింగమార్పిడి వ్యక్తులకు స్కాలర్‌షిప్‌లు, స్కిల్ డెవలప్‌మెంట్, ఎంప్లాయిమెంట్, కాంపోజిట్ మెడికల్ హెల్త్ ఇన్సూరెన్స్, టిజి సర్టిఫికెట్, ఐడెంటిటీ కార్డు వంటి సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ఈ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని వివరించారు. ఈ పోర్టల్‌లో నమోదు చేసుకున్న దరఖాస్తుదారులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు ప్రత్యేక రిజిస్ట్రేషన్ నంబర్ (యూనిక్ రిజిస్ట్రేషన్ నెంబర్)ను కేటాయించడం జరుగుతుందని శైలజ తెలిపారు.

# చిత్రపురికాలనీలో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

## ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తమ్మినేని వీరభద్రం లేఖ

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** సినీ వర్కర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ(రిజిస్టర్ నెంబర్: టీబీసీ 608-1994) చిత్రపురి కాలనీలో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ్మినేని మంగళవారం సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. 1994లో అప్పటి ప్రభుత్వం సినీ కార్మికుల కోసం మణికొండ(చిత్రపురి కాలనీ)లో సర్వే నంబర్ 246-1లో 67.16 ఎకరాల భూమిని జీవో నంబర్ 658 ద్వారా కేటాయించిందని లేఖలో పేర్కొన్నారు. దీనిలో సినీ వర్కర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వారు అక్రమాలకు పాల్పడుతున్నట్టు అధికారులు కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని.. చిత్రపురి కాలనీ వాసు లు తన దృష్టికి తీసుకొచ్చారని లేఖలో గుర్తు చేరు. సహకార సంఘాల చట్టం నియమ నిబంధనల ప్రకారం 4213 ఫ్లాట్స్ కోసం 4,800 మంది సభ్యులుండాలి.. కానీ 2005-2022 సంవత్సరాలకు సంబంధించిన కమిటీ 9,162 మందికి సభ్యత్వం ఇచ్చిందన్నారు. ఈ భూమి విలువ రూ. 200 కోట్లు ఉంటుందన్నారు కానీ ప్రైవేటు వ్యక్తులకు కేవలం రూ. 22 కోట్లకు మాత్రమే 24 శాతం వడ్డీకి తాకట్టు పెట్టిందన్నారు. ఈ అప్పుల భారాన్ని కూడా సభ్యులపై వేస్తోందని తమ్మినేని సీఎం కేసీఆర్‌కి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ అక్రమాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించి రూ. 116 కోట్ల అక్రమాలు జరిగినట్టు ధృవీకరించిందని.. ఈ డబ్బును అక్రమార్కుల నుంచి వసూలు చేయకుండా నిర్లక్ష్యం జరుగుతోందన్నారు. కాంట్రాక్టర్స్‌కు కోట్లాది రూపాయలు అడ్వాన్స్‌డ్‌గా ఇచ్చి, వారి వద్ద నుంచి కిక్‌బ్యాక్స్ రూపంలో 2005-2020 మధ్య కోట్లాది రూపాయలు కమిటీ సభ్యుల డ్రా చేశారని అన్నారు.

సినిమా కార్మికులకు తెలియకుండానే వారి ఇళ్లను బయటివారికి విక్రయించారని లేఖలో తెలిపారు. ఒక సభ్యుని సభ్యత్వం స్థానంలో సంబంధం లేని మరొకరిని అక్రమంగా చేర్చారని.. ఒకే కుటుంబంకు చెందిన సభ్యులకు ఎక్కువ ఇండ్లు కేటాయించారని పేర్కొన్నారు. 4 నెలల్లో మొత్తం చిత్రపురిని సరిదిద్దాలని హైకోర్టు ఆర్డర్ ఇచ్చి ఏడాది దాటిని ఇప్పటికీ పట్టించుకోలేదన్నారు. చిత్రపురి కాలనీలో అక్రమాలపై విచారించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాసిన లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు.

ఇంజనీరింగ్, వృత్తి విద్యల్లో

# కొత్త కోర్సులు, అదనపు సెక్షన్లకు అనుమతి లేదు

## ఎన్‌వోసి జారీ చేయొద్దు : సాంకేతిక విద్య కమిషనర్‌కు ప్రభుత్వం ఆదేశం

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ ఇతర వృత్తి విద్య కోర్సుల్లో ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరంలో కొత్త కోర్సులకు, అదనపు సెక్షన్లకు అనుమతి ఇవ్వరాదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన మోమోను విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ ఈ నెల 12న జారీ చేశారు. సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ గతంలో సమర్పించిన ప్రతిపాదనల మేరకు రాష్ట్రంలో ప్రైవేటు ఇంజనీరింగ్, ఇతర ప్రొఫెషనల్ కాలేజీల్లో ఈ ఏడాది కొత్త కోర్సులను గానీ, అలాగే కోర్సులకు సంబంధించి అదనపు సెక్షన్లకు అనుమతి ఇవ్వరాదని నిర్ణయించింది. కొత్త కోర్సులను, అదనపు సెక్షన్లను మంజూరు చేయడం మూలంగా అదనంగా ఫీజురీయింబర్స్‌మెంట్ రూపంలో అదనపు భారం పడే అవకాశం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. ఇప్పటికే ఇంజనీరింగ్ కోర్సులకు సంబంధించిన ఫీజులను ఈ బ్లాక్ పీరియడ్ 2022-23 నుంచి 2024-25కు సంబంధించి ఫీజులను పెంచుతూ ప్రభుత్వం అక్టోబర్‌లో జీవో జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇంజనీరింగ్ కోర్సులో మినిమమ్ ఫీజును రూ. 35,000 నుంచి రూ. 45,000 పెంచారు. అలాగే కొన్ని కాలేజీలకు గత బ్లాక్ పీరియడ్‌లో ఉన్న ఫీజు కంటే ఈ బ్లాక్ పీరియడ్‌లో పెంచారు. దీంతో ప్రభుత్వంపై అదనంగా ఫీజురీయింబర్స్‌మెంట్ రూపంలో భారం పడనుంది. దీనికి తోడు ఈ ఏడాదే అదనంగా రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీలకు కొత్త కోర్సులకు.. అలాగే ఉన్న కోర్సులకు అదనపు సెక్షన్లకు అనుమతి ఇస్తే ఆర్థిక భారం కాస్త ఇంకా పెరిగే అవకాశం ఉన్నందున ఈ ఏడాది రాష్ట్రంలో కొత్త కోర్సులకు, అదనపు సెక్షన్లకు అనుమతి ఇవ్వరాదని నిర్ణయించింది. రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీలు కొత్త కోర్సులు, అదనపు సెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటే ఆయా కాలేజీలకు ఎన్‌వోసీ(నో అబ్జక్షన్ సర్టిఫికెట్) జారీ చేయొద్దని పేర్కొంటూ విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ సాంకేతిక విద్యా శాఖ కమిషనర్‌ను ఆదేశిస్తూ మోమో జారీ చేశారు. అయితే రాష్ట్రంలోని కొన్ని ప్రైవేటు ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సుల్లో కొత్త కోర్సులకు, అదనపు సెక్షన్లకు అనుమతి కోరుతూ అఃల భారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసీటీఈ)కి విజ్ఞప్తి చేయగా.. అందుకు ఏఐసీటీఈ అనుమతి ఇచ్చింది. అలాగే ఆయా కోర్సులకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పటికే ఎన్‌వోసీ జారీ చేసి ఉంది. ఈ నేపథ్యంలో వాటిపై ఎలాంటి నిర్ణయం తీసుకోనుందో చూడాల్సి ఉంది.



తొలిసారి కలిసిన

# బ్రిటన్ ప్రధాని రిషిసునాక్, ప్రధాని నరేంద్ర మోడీ

**బాలి, నవంబరు 15:** ఇండోనేషియాలో జరుగుతోన్న జి20 సదస్సులో పాల్గొన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభ్యదేశాల అధిపతులతోనూ ద్వైపాక్షిక చర్చలు జరుపుతున్నారు. ఈ క్రమంలో సదస్సు మొదటి రోజున బ్రిటన్ నూతన ప్రధాని, భారత సంతతి వ్యక్తి రిషి సునాక్ ప్రధాని మోడీని కలిసి ముచ్చటించారు. బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రిషి సునాక్ మోడీని కలవడం ఇదే తొలిసారి. జి20 సదస్సు ప్రారంభం రోజు భారత్, బ్రిటన్ ప్రధానమంత్రులు నరేంద్ర మోడీ, రిషి సునాక్‌లుసంభాషించుకున్నారు. సునాక్‌తో పాటు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్లను ప్రధాని మోడీ కలిశారు. ఇండోనేషియా అధ్యక్షుడుజోకో విడొడొతో పాటు రిషి సునాక్, మెక్రాన్‌లతో ప్రధాని విస్తృత స్థాయి చర్చలు జరుపుతారు అని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఈ సందర్భంగా రిషి, మోడీ కలిసి ముచ్చటిస్తోన్న ఫొటోలు విడుదల చేసింది. వాతావరణ మార్పులు, కొవిడ్ 19 మహమ్మారి, ఉక్రెయిన్‌లో పరిస్థితులతో పాటు దానితో ముడిపడి ఉన్న అంతర్జాతీయ సమస్యలు ప్రపంచంలో విధ్వంసానికి కారణమయ్యాయని జి20 సదస్సులో ప్రధాని మోడీ పేర్కొన్నారు. దీంతో ప్రపంచ సరఫరా గొలుసు శిథిలావస్థకు చేరుకుందని ఆందోళన వ్యక్తం శారు. ఈ తరుణంలో గౌతమ బుద్ధుడు, మహాత్మాగాంధీపుట్టిన పవిత్ర నేలపై వచ్చే యేడాది జి20 సదస్సు జరగనుందని ఈ నేపథ్యంలో ప్రపంచ శాంతికి బలమైన సందేశం ఇచ్చేందుకు మనమందరం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# 1,350 ఎకరాల భూములు దేవాలయానికి సంబంధించినవే

### దేవరయంజాల్ సీతారామచంద్రస్వామి దేవాలయ భూముల కబ్జాపై విచారణ కమిటీ నివేదిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 15:** మేడ్చల్ జిల్లాలోని దేవరయంజాల్ సీతారామచంద్రస్వామి దేవాలయ భూముల కబ్జాకు సంబంధించి విచారణ కమిటీ ప్రభుత్వానికి మంగళవారంనాడు నివేదిక సమర్పించింది. సమగ్ర విచారణ జరిపిన విచారణ కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఈ నివేదిక ప్రకారం మొత్తం 1350 ఎకరాల భూములు దేవాలయానికి సంబంధించినవేనని కమిటీ తెలిపింది. ఈ భూముల్లో అక్రమ నిర్మాణాలు వెలిశాయని, కబ్జాలకు గురికాబడ్డాయని కమిటీ నివేదికలో పేర్కొంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి వీటిని తొలగించి ఈ భూములను స్వాధీన పరుచుకుని దేవాలయానికి అందించాలని కమిటీ రిపోర్టు ఇచ్చింది.



# మిజోరాంలో కుప్పకూలిన స్టోన్ క్వారీ

### 8 మంది కూలీల మృతదేహాల వెలికితీత

**నహతియాల్, నవంబరు 15:** స్టోన్ క్వారీ కూలిపోయిన ఘటనలో ఇంతవరకు ఎనిమిది మంది మృతదేహాలను వెలికితీసారు. మిజోరామ్ రాష్ట్రంలోని నహతియాల్ జిల్లాలోని మౌదరహ్ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ క్వారీ కూలిన ప్రమాదంలో దాని శిథిలాల కింద మరో 12 మంది కార్మికులు కూడా చిక్కుకుపోయి ఉండవచ్చని ఆందోళన చెందుతున్నారు. ఈ 12 మంది కార్మికుల్లో నలుగురు ఎబిసిఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన వారు కాగా, మిగతా ఎనిమిది మంది కాంట్రాక్టర్‌కు చెందిన కార్మికులు. ఈ సంఘటనా స్థలానికి జాతీయ విపత్తుల నిర్వహణ దళానికి (ఎన్‌డిఆర్‌ఎఫ్) చెందిన 13 మంది సిబ్బంది, ఇద్దరు అధికారులతో కూడిన బృందం మంగళవారం ఉదయం చేరుకుని గాలింపు చర్యలు చేపట్టినట్లు జిల్లా అధికార యంత్రాంగం తెలిపింది. ప్రమాదం స్థలంలో గాలింపు కొనసాగుతున్నది. మృతదేహాలను వారివారి సంబంధీకులు గుర్తించిన తర్వాత పోస్టుమార్గం నిమిత్తం ఆస్పత్రికి తరలించనున్నట్లు నహతియాన్ జిల్లా అదనపు డిప్యూటీ కమిషనర్ సైజిక్‌పుయిా మీడియాకు తెలిపారు. మిజోరామ్ రాష్ట్రంలోని నహతియాల్ జిల్లాలో స్టోన్ క్వారీ కుప్పకూలినప్పుడు దాని శిథిలాల కింద 15-20 మంది కూలీలు చిక్కుకుపోయి ఉండవని ఆయన అంతకుముందు తెలిపారు.

# ఢిల్లీలో ఈటల, రాజగోపాల్‌రెడ్డి

## బిజెపి పెద్దలతో మంతనాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 15:** మాజీ మంత్రి ఈటల రాజేందర్,మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మంగళవారం ఢిల్లీలో బిజెపి పార్టీ పెద్దలతో సమావేశమయ్యారు. నిజానికి ఇద్దరు నేతలు మంగళవారం ఉదయం హుటాహుటిన ఢిల్లీకి బయల్దేరడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చిందని అమిత్‌షాతో సమావేశమవుతారని కథనాలు వచ్చాయి. అయితే అమిత్ షా గుజరాత్ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో నిమగ్నమై ఉండటం, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విదేశీ పర్యటనలో ఉండటంతో ఆ ఇద్దరితో కాకుండా పార్టీలో మరికొందరు కీలక నేతలతో సమావేశమైనట్లు తెలిసింది. మునుగోడు ఉప ఎన్నికల ఫలితాల అనంతరం చోటు చేసుకున్న ఈ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి.

ఐబిఎస్‌లో ర్యాగింగ్ ఘటనపై

# తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 15:** :ఐబీఎస్‌లో ర్యాగింగ్ ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌ఏసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. శంకర్‌పల్లిలోని ఐబీఎస్‌లో ర్యాగింగ్,దాడి ఘటనపై తెలంగాణ ప్రభుత్వం,కేంద్ర విద్యాశాఖ, యుజీసీకి ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు ఇచ్చింది. ఘటనపై మీడియా కథనాలను సుమోటోగా స్వీకరించినట్లు ఎన్‌హెచ్‌ఆర్‌సీ పేర్కొంది. ర్యాంగింగ్‌ను అరికట్టేందుకు యుజీసీ నిబంధనలు రూపొందించినా ఏమీ మెరుగుపడలేదంటూ ఎన్‌హెచ్‌ఎఆర్‌సీ నోటీసుల్లో పేర్కొంది. ర్యాగింగ్ ఘటనపై 6 వారాల్లోగా నివేదిక ఇవ్వాలని తెలంగాణ సిఎస్‌కు ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు జారీ చేసింది.

# నేడు విజయవాడలో మార్నింగ్ షోలు బంద్

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** హీరో కృష్ణ ఆక స్మిక మృతికి సూచకంగా విజయవాడలో బుధవారం ఉదయం సిని మా హాళ్లను బంద్ చేస్తున్నారు.నటశేఖరుని మృతికి సంతాపంగా ఎగ్జిబిటర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. కృష్ణ అభిమానులు విజయ వాడ బుధవారం పలు సంతాప కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు, కృష్ణ మరణం పట్ల పలువురు రంగస్థల,చలనచిత్ర నటులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసారు. ఉమాదేవి,వైఎస్సార్ అచివ్‌మెంట్ అవార్డు గ్రహీత నాయుడు గోపి, రంగస్థల చిత్ర నటుడు పిళ్ళా ప్రసాద్, పాతతరం కథానాయకుడు హృదయరాజ్ రంగస్థల చలనచిత్ర నటులు సంజీవి,బాకీ సంజీవరావు, ఎక్స్‌రే సాహిత్యసాం స్కృతిక సంస్థ వ్యవస్థాపకులు కొల్లూరి,నవ్యాం ధ్రరచయితల సం ఘం అధ్యక్ష,కార్యదర్శులు బిక్కి కృష్ణ, కలిమిశ్రీని, రాష్ట్ర శాసనసభ మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్,ఆంధ్రా ఆర్ట్స్ గోళ్ళ నారాయణరావు,అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు, ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్,మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, మంత్రులు జోగి రమేష్, వేణుగోపాల్ తదితరులు తీవ్ర విచారం వ్యక్తం చేసారు.

ప్రియురాలి శవం ఫ్రిజ్‌లో ఉండగానే

# మరో యువతితో శృంగారం

**న్యూఢిల్లీ, నవంబరు 15:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన శ్రద్ధా వికాస్ వాకర్ హత్య కేసులో దిగ్భ్రాంతి గొలిపే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. నిందితుడు అఫ్తాబ్ ఓ పక్క ప్రియురాలి శవాన్ని ఫ్రిజ్‌లో ఉంచి మరో యువతిని పలుమార్లు తన అపార్ట్‌మెంట్‌కు పిలిచినట్లు తేలింది. మరవైపు ఓ వెబ్‌సిరీస్‌ను, ఇంటర్నెట్‌లో చదివి శవాన్ని ఆనవాళ్లు లేకుండా మాయం చేశాడని పోలీసులు గుర్తించారు. అంతేకాదు డేటింగ్ యాప్‌నువాడిని పలువురు మహిళలను కూడా అతడు కలిసినట్లు తెలుస్తోంది. అతడి మిత్రులు ఫుడ్ డెలివరి బాయ్స్, ఇతరులు తరచూ అతడి ఇంటికి వస్తున్నా ఇంట్లో కొన్నాళ్ల నుంచి మృతదేహం విడిభాగాలు ఉన్న విషయం ఎవరికీ అనుమానం రాకుండా జాగ్రత్త వహించాడు. నిందితుడు అఫ్తాబ్ డెక్స్‌టర్ పేరిట వచ్చే ఓ సీరియల్ కిల్లర్ ఆంగ్ల వెబ్‌సిరీస్, ఇతర క్రైం సిరీస్‌లను చూసేవాడు. మే 18వ తేదీన శ్రద్ధా, అఫ్తాబ్ మధ్య ఘర్షణ జరిగింది. దీంతో అఫ్తాబ్ ఆమెను గొంతుకోసి చంపాడు. అనంతరం అతడు చూసే క్రైమ్ షోల్లో లాగా ఆమె మృతదేహాన్ని నరికి ఫ్రిజ్‌లో భద్రపర్చాడు. శరీరాన్ని ముక్కలు చేయడం కోసం అతడు హ్యూమన్ అనాటమీని చదివాడు.



ఇంట్లో ఎటువంటి వాసన రాకుండా రోజూ అగర్‌బత్తీని వెలిగించేవాడు. ఫ్రిజ్‌లో దాచిన ఆమె ముఖాన్ని అప్పుడప్పుడు తీసి చూసేవాడు. త్వరగా దెబ్బతింటున్న శరీర భాగాలను తొలుత పారేసేవాడు. పోలీసులు అతడు వాడిని ఎలక్ట్రానిక్ వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నారు. రక్తాన్ని ఎలా శుభ్రం చేయాలి, మానవ శరీర నిర్మాణం ఎలా ఉంటుంది అనే అంశాలను అతడు చదివినట్లు గూగుల్ హిస్టరీలో బయటపడింది. శ్రద్ధా శవం ఇంట్లోని ఫ్రిజ్‌లో ఉండగానే అఫ్తాబ్ మరో యువతిని తన అపార్ట్‌మెంట్‌కు రప్పించాడు. అఫ్తాబ్ ఈ విషయాన్ని విచారణలో అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. శ్రద్ధాను హత్య చేసిన తర్వాత ఓ ఆన్‌లైన్‌డేటింగ్ యాప్‌ను ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకొన్నాడు. గతంలో ఇదే యాప్‌లో శ్రద్ధాతో అతడికి పరిచయం ఏర్పడింది. ఈ యాప్‌లోనే మరో యువతికి ఎరవేశాడు. ఆమె ఓ సైకాలజిస్టు. ఆమె జూన్, జులైలో పలు మార్లు అతడి ఇంటికి వెళ్లింది. అప్పటికి ఆ అపార్ట్‌మెంట్ కిచెన్‌లోని ఫ్రిజ్‌లో శ్రద్ధా శరీర అవయవాలు ఇంకా ఉన్నాయి. మరోవైపు శ్రద్ధా సజీవంగా ఉందని అందరినీ నమ్మించడానికి అఫ్తాబ్ ఆమె సోషల్ మీడియా ఖాతాల్లోకి లాగిన్ అయ్యేవాడు. దీంతోపాటు ఆమె క్రెడిట్ కార్డు బిల్లులు చెల్లించేవాడు. కొన్ని సందర్భాల్లో ఆమె మిత్రులకు మెసేజ్‌లు చేసేవాడు. కాకపోతే ఫోన్ స్విచ్ఛాఫ్ రావడం, సోషల్ మీడియాలో అప్‌డేట్లు లేకపోవడం వంటి వాటితో శ్రద్ధా మిత్రులకు అనుమానం వచ్చి ఆమె ఇంట్లో తెలిపారు. శ్రద్ధా బతికున్న సమయంలో తనను రక్షించాలంటూ ఓ మిత్రుడికి సందేశం పంపింది. ఆమె మిత్రుడ్ లక్ష్మణ్ నాడార్ అనే వ్యక్తి ఈ విషయాన్ని ఓ అంగ్లపత్రికకు వెల్లడించాడు. ఒకసారి ఆమె వాట్సాప్‌లో నాకో సందేశం పంపింది. ఆ ఇంటి నుంచి ఆమెను రక్షించాలని కోరింది. ఒకవేళ ఆ రాత్రి అక్కడే ఉంటే అతడు ఆమెను చంపేస్తాడు అని నాడార్ చెప్పాడు. అప్పట్లో తన మిత్రులను తీసుకుని అక్కడకు వెళ్లి ఆమెను రక్షించామని పేర్కొన్నాడు. కానీ శ్రద్ధాకు అఫ్తాబ్‌పై ప్రేమతో ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయలేదని పేర్కొన్నారు. కానీ కొన్నాళ్లు శ్రద్ధా నుంచి ఎటువంటి సందేశాలు రాకపోవడం.. ఫోన్లకు స్పందించకపోవడంతో ఆమె సోదరుడికి విషయం చెప్పామని వెల్లడించారు.

# టెక్నాలజీ, కృత్రిమ మేధపై ప్రధాని మోడీ జోబైడెన్‌ల భేటీ

**బాలి, నవంబరు 15:** జి20 దేశాల సదస్సుసందర్భంగా ఇండోనేసియా రాజధాని బాలిలో కలుసుకున్న రెండు అగ్రరాజ్యాల అధినేతలు పరస్పరం భేటీ అయ్యారు. ప్రధాని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌తో మంగళవారం భేటీ అయిన ప్రధాని నరేంద్రమోడీ భారత్ అమెరికావ్యూహాత్మక భాగస్వామ్యం పై చర్చలుజరిపారు. సంక్లిష్ట టెక్నాలజీ రంగాలు, కృత్రిమమేధకు సంబంధించిన అంశాలపై ఈ చర్చలు కొనసాగాయి. ఇరువురినేతల చర్చల్లో అంతర్జాతీయ పరిస్థితులు, ప్రాంతీయపరంగా ఉన్న భౌగోళిక ఉద్రిక్తతలపైనా ప్రస్తావనకు వచ్చింది. ఇరువునేతలు రెండుదేశాలమధ్య కొనసాగుతున్న పరస్పరసహకారంపై సంతృప్తిని వ్యక్తంచేసారని,క్వాడ్, ఐ2యు2 వంటిగ్రూపింగ్ విధానంపైనా అమెరికా ఎంతో సంతృప్తి వ్యక్తంచేసిందనిభారత విదేశాంగ శాఖప్రకటించింది. క్వాడ్‌కూటమిలో భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌లు ఉన్నాయి. ఇక ఐటుయుటులో అమెరికా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇజ్రాయిల్‌దేశాలు భాగస్వాములుగా కలిసాయి. భవిష్యత్తు ఆధారిత అభివృద్ధి రంగాలు, అవసరమైన విభాగాలు ఆధునిక టెక్నాలజీ, కృత్రిమమేధపై విస్తృతస్థాయిలో చర్చలుజరిగాయని అన్నారు. భారత్ అమెరికా భాగస్వామ్యం మరింత పటిష్టం అయ్యేందుకు బైడెన్ అందిస్తున్న సహకారానికి ప్రధానిమోడీ కృతజ్ఞతలు తెలిపారు. రెండుదేశాలు ఇదే పరస్పరసహకారంతో ముందుకువెళతాయని, భారత్‌చేపట్టనున్న జి20 అధ్యక్ష స్థానంలోకూడా అమెరికా పూర్తిసహకారం అందిస్తుందని మోడీ ఆకాంక్షించారు. ప్రస్తుతం భారత్ ప్రస్తుతం, అంతకుముందు, రానున్న జి20 అధ్యక్షదేశాల్లో ఒకటిగా ఉంది. ఇండోనేసియా, ఇటలీ, భారత్‌లే ఇప్పటివరకూ అధ్యక్షస్థానంలో నిలిచాయి. రానున్న ఒకటవ తేదీనుంచి జి20 గ్రూప్ దేశాల కూటమికి భారత్ అధ్యక్షత వహిస్తుంది. ఇండోనేసియా అధ్యక్షుడు జోకోవిడోడో ఆహ్వానంమేరకు భారత ప్రధాని జి20 దేశాల సదస్సుకు హాజరయ్యారు. ఇండోనేసియా ప్రస్తుత జి20 సదస్సుకు అధ్యక్షత వహిస్తున్న సంగతి తెలిసిందే.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు లేకుండా చూడాలి

### వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై

### మంత్రి కమలాకర్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 15:** తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయని పౌరసరఫరాల మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. మంత్రుల నివాసంలో మంగళవారంనాడు వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో ధాన్యం సేకరణ,కొనుగోలు కేంద్రాల ఏర్పాటు,పురోగతి, ఇతర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ధాన్యం కొనుగోళ్ల విషయంలో అనుసరించాల్సిన విధివిధానాలపై అధికారులకు సూచనలు చేశారు. క్షేత్ర స్థాయిలో మాయిశ్చర్ మిషన్లు, ప్యాడీ క్లీనర్లు,గన్నీ సంచులు సరిపడా అందుబాటులో ఉన్నందున కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. 'ధాన్యం కొనుగోళ్లు గతేడాది ఇదే రోజుతో పోలిస్తే దాదాపు 83వేల మెట్రిక్ టన్నులు ఎక్కువగా సేకరించాం. ఇవ్వాల్టి వరకూ 1,32,989 మంది రైతుల నుంచి 8.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగలిగాం, నవంబరు,డిసెంబర్ మాసాల్లోనే వానాకాలం ధాన్యం సేకరణ అధికంగా జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా వరి పంట కోతలకు అనుగుణంగా ఇప్పటి వరకు 4579 కొనుగోలు కేంద్రాలు తెరిచాం.అవసరాల మేరకు అదనపు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశాం. కేంద్ర ప్రభుత్వం సూచించిన విధంగా రైతులు తేమ లేకుండా ఆరబెట్టిన నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి' అని మంత్రి సూచించారు.

# వైభవంగా తిరుచానూరు పద్మావతి కార్తీక బ్రహ్మోత్సవాలు

### 24న గజవాహనం, 25న గరుడవాహనం, 28న పంచమీతీర్థం

**తిరుమల,నవంబరు 15ప్రభాతవార్తప్రతినిధి:** శేషా చలంలో సప్తగిరులైప కొలువైన కలియుగప్రత్య క్షదైవమ్ శ్రీవేంకటేశ్వరునికి బ్రహ్మోత్సవాలు జరిపించే తరహాలోనే ,స్వామివారి దేవేరి తిరుచా నూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు టిటిడి సిద్ద మైంది. ఈ కార్తీకమాస బ్రహ్మోత్సవాలకు ఎంతో విశిష్టత ఉంది. ఈనెల 20వతేదీ నుంచి 28వతేదీ వరకు ఎంతో పవిత్రంగా, అంగరంగవైభవంగా జర గనున్న పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలకు శుభ సూచకంగా మంగళవారం ఉదయం ఆలయంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం చేపట్టారు. ఎంతో భక్తిశ్రద్ధలతో, పవిత్రంగా ఈ కార్యక్రమాన్ని ముగిం చడంతో అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు శనివా రం సాయంత్రం అంకురార్పణ, ఆదివారం 20వ తేదీ ఉదయం శాస్త్రోక్తంగా ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాల ఘట్టం మొదలవుతుంది. తొలిరోజు సాయంత్రం తొలి వాహనంగా పద్మావతిఅమ్మవారికి చిన్నశేషవాహనం నిర్వహిస్తారు. ఐదుతలల బం గారు శేషునిపై అమ్మవారు విహరిస్తారు. ఈనెల 21వతేదీ సోమవారం ఉదయం పెద్దశేషవాహనం, రాత్రి హంసవాహనం, 22న ఉదయం ముత్య పుపందిరివాహనం, రాత్రి సింహవాహనం, 23న ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి హనుమంత వాహనం, 24న ఉదయం పల్లకీ ఉత్సవం, సాయంత్రం అమ్మవారి ఉత్సవమూర్తికి వసం తోత్సవం, రాత్రి గజవాహనం, 25న ఉదయం సర్వభూపాలవాహనం, రాత్రి గరుడవాహనం,26న ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 27న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 28న సోమవారం ఉదయం పంచమీతీర్థం, రాత్రి ధ్వజావరోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. తిరుమలేశునికి జరిపించే తరహాలోనే తిరుచానూరు పద్మావతి అమ్మవారికి కూడా తొమ్మిదిరోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో ఐదవరోజు రాత్రి గజవాహనం, ఆరవ రోజురాత్రి గరుడసేవ, చివరగా తొమ్మిదవరోజు ఉదయం పద్మపుష్కరిణిలో పంచమీతీర్థం ఎంతో విశిష్టమైనవి. ఈ మూడు రోజులు తిరుపతి పరిస రాల్లోని గ్రామాలనుంచేగాక తమిళనాడు, నెల్లూరు, కడప జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. గత మూడు సంవత్సరాలుగా అమ్మవారి బ్రహ్మో త్సవాలు ఏకాంతంగా జరిపించడంతో ఈ ఏడాది భక్తుల మధ్య అమ్మవారి వాహనసేవలు జరగ ను న్నాయి.తిరుచానూరును టిటిడి అంగరంగవైభ వంగా ముస్తాబుచేస్తోంది. భక్తులను ఆకట్టు కునేలా విద్యుద్దీపాలంకరణ, పచ్చనితోరణాలు, స్వాగతధ్వా రాలు ఏర్పాటుపనులు చురుగ్గా సాగుతు న్నాయి. అమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై స్వయంగా టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మాం,సివిఎస్ఓ నరసింహ కిశోర్, తిరుచా నూరు ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం పర్యవేక్షి స్తున్నారు.ఈ ఏడాది అశేషసంఖ్యలో భక్తులు తరలి రానున్నందున అందుకు తగ్గట్లు ఏర్పాట్లు, అన్న ప్రసాదం తదితర వాటిని చేపడుతున్నారు.



# ఇక బిజెపితో యుద్ధమే

≫ బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మెజారిటీ వచ్చిన విషయం తెలిసిందే.

కాగా, రాష్ట్రంలో షెడ్యూల్ ప్రకారమే శాసనసభ ఎన్నికలు జరుగుతాయని సిఎం తెలిపారు. పార్టీ శ్రేణులంతా ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. ఇప్పటి నుంచే ఎమ్మెల్యేలు,నేతలు ప్రజల్లో ఉండాలని దిశానిర్దేశం చేశారు. వచ్చే ఎన్నికలకు సన్నద్ధతపై పార్టీ సమావేశంలో చర్చించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశంపై సమావేశంలో చర్చ జరిగింది. టిఆర్‌ఎస్ ఎంపీలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,జిల్లా పరిషత్,డిసిసిబీ ,డిసిఎంఎస్,రైతుబంధు జిల్లా కమిటీలు,కార్పొరేషన్ల చైర్మన్లతో పాటు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మళ్లీ పాత వారికే టిక్కెట్లు ఇస్తామని తెలిపారు. ఎన్నికలకు 10 నెలల సమయమే ఉంది. పార్టీ శ్రేణులంతా ఎన్నికలకు సిద్ధం కావాలి. మంత్రులు ఎమ్మెల్యేల గెలుపు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. మూడోసారి కూడా మనదే గెలుపు కావాలని ఆకాంక్షించారు. పార్టీ నేతలు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి నివేదిక రూపొందించుకోవాలని పేర్కొన్నారు. 100 ఓటర్లకు ఒక ఇన్‌చార్జ్‌ను నియమించాలని ఎమ్మెల్యేలకు సూచించారు. త్వరలో ఐదు రోజుల పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహింస్తామని కెసిఆర్ వెల్లడించారు. పోడుభూముల సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తామని కెసిఆర్ చెప్పారు. ఇక నుంచి ధరణి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో 500 మందికి దళితబంధు ఇస్తామని కెసిఆర్ పేర్కొన్నారు.

బిజెపిలో చేరాలని కవితపై ఒత్తిడి చేశారు...

టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు బాగా పనిచేయాలి. ఎమ్మెల్యేలను మార్చాలన్న ఉద్దేశం లేదు. సర్వేలన్నీ టిఆర్‌ఎస్‌కే అనుకూలంగా ఉన్నాయి. వందశాతం అధికారం మళ్లీ టిఆర్‌ఎస్‌దేనని భరోసా వ్యక్తం చేశారు. అభివృద్ధి,సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. లబ్దిదారుల పూర్తి సమాచారం ఎమ్మెల్యేల వద్ద ఉండాలి. ఏవైనా సమస్యలుంటే ప్రభుత్వం దృష్టికి తేవాలి అని సూచించారు. బిజెపి నుంచి ఎదురయ్యే దాడిని సమర్థంగా ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని నేతలను ఆదేశించారు. మునుగోడు తరహాలో పటిష్ట ఎన్నికల వ్యూహం తయారు చేయాలని సూచించారు. ఎమ్మెల్యేలు,కార్యకర్తలు నిత్యం ప్రజలతో మమేకం కావాలని పేర్కొన్నారు. ప్రజలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని సూచించారు. టిఆర్‌ఎస్ కార్యకర్తల బలంతో ఎమ్మెల్యేందరూ ఓటర్లను చేరుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వాలను కూలగొట్టేందుకు బిజెపి నేతలు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. మన దగ్గర కూడా ప్రయత్నించి అడ్డంగా దొరికారని పేర్కొన్నారు, ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం కేసులో చట్టం తనపని తాను చేస్తోందని చెప్పారు. బిజెపి కుట్రలు అన్నింటినీ తిప్పికొడదాం. వివాదాస్పద విషయాల్లో తలదూర్చవద్దని, సిబిఐ, ఈడీ దాడులకు భయపడాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. ఇంతగా దాడి చేస్తుంటే ఊరుకుందామా? పోరాడుదామా? అని మనోధైర్యం పెంచారు. వాళ్లకు దర్యాప్తు సంస్థలు ఉంటే, మనకు కూడా దర్యాప్తు సంస్థలు ఉన్నాయని సిఎం కెసిఆర్ గుర్తు చేశారు. కేంద్ర సంస్థలో, రాష్ట్ర సంస్థలో తేల్చుకుందామని అన్నారు. దాడులు చేస్తే సిబిఐ,ఈడీ,ఐటీ కార్యాలయాల ముందు ధర్నాలు చేయండి అని సూచించారు. మీ ఫోన్‌లపై నిఘా ఉంటుందని, పార్టీ మారాలని ఎవరైనా ఒత్తిడి చేస్తే నాకు సమాచారం ఇవ్వండి అని ఎమ్మెల్యేలకు సిఎం కెసిఆర్ సూచించారు.



తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము-కోదాడ
కొటేషన్ నోటీసు
లేఖ నం.MCK/E1/172/2022-23, తేదీ:14.11.2022
విషయము: పురపాలక సంఘము, కోదాడ ఇంజనీరింగ్ విభాగం-స్మశాన వాటికలో పార్థివ దేహాలను కాల్చుటకు బర్నింగ్ ప్లాట్‌ఫామ్‌లు ఏర్పాటు చేయుటకు అవసరమగు ఈ క్రింద తెలిపిన మెటీరియల్ సప్లయి చేయుటకు కొటేషన్లు కోరుట-గురించి.
కోదాడ పట్టణములోని ఇంజనీరింగ్ విభాగం-స్మశాన వాటికలో పార్థివ దేహాలను కాల్చుటకు బర్నింగ్ ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేయుటకు అవసరమగు సమతలం మరియు నిలువుగా వుండే క్యాస్ట్ ఐరన్ ప్యానల్స్ ఉపయోగించి, 0.9 x 2.0 మీ సైజు క్యాస్ట్ ఐరన్ బర్నింగ్ ప్లాట్‌ఫాం యొక్క సరఫరా మరియు బిగింపు పని, నట్ మరియు బోల్ట్ కనెక్షన్ల బిగింపు కలుపుకొని,అన్ని ఫిక్చర్లు మరియు లేబర్ ఛార్జీలతో సహా, పూర్తిగా రవాణా, ఇన్సిడెంటల్, ఆపరేషనల్ ఛార్జీలు వగైరా కలిపి పూర్తిగా కొటేషన్ కోరబడుచున్నది. మా కార్యాలయం నందు తేదీ: 21.11.2022 సా.5.00గం.లవరకు కొటేషన్లు సమర్పించగలరు.
DIPR.No.9013-PP/CL/Advt/1/2022-23 తేదీ: 15.11.2022 సం/-.కమిషనర్, పురపాలక సంఘము, కోదాడ.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
"ఇ"ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
ఇంజనీర్-ఇన్-చీఫ్(R&B) స్టేట్‌రోడ్స్,CRN, "e"CTN No.28/CRN/ENC/DCE(R) 2022-23, తేదీ: 14.11.2022 ప్రకారం కోర్‌నెట్ నాన్‌ప్లాన్ క్రింద నారాయణ్‌పేట జిల్లాలో చేపట్టిన ఒక పని (1వ పిలుపు) మరియు నల్గొండ జిల్లాలో 4 నాలుగు పనులు (1వ పిలుపు) మొత్తం అయిదు రోడ్ పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. తదుపరి వివరాలను ఇ-మార్కెట్‌ప్లేస్ www.eprocure ment.gov.in నుండి పొందవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ: 30.11.2022 మ.3.30గం.వరకు.
సం/-.ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B) తరఫున, SR, CRN & MD, TSRDC.
DIPR.No.2277-DP/CL/Advt/1/2022-23 తేదీ: 15.11.2022

భారత్ డైనమిక్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
రక్షణ మంత్రిత్వ శాఖ, గచ్చిబౌలి, హైదరాబాద్-500032
Ref: BDL/CC/OT/GT/005/2022-23 తేదీ:16/11/2022
స్వదేశీ పోటీతత్వ బిడ్డింగ్ ఆహ్వాన ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన

| క్ర. సం. | టెండరు ID | వివరణ | అంచనా (రూ.లలో) |
|---|---|---|---|
| 1 | 64556 | BDL, KBU వద్ద ప్రహరీగోడ వెంట జీపు యందు వెళ్లగలిగే ప్రస్తుతం ఉన్న బాటకు మరమ్మతులు మరియు వెడల్పీకరణ. | 141.31 లక్షలు |
| 2 | 64774 | BDL-KBU వద్ద APP పొరకు 4 మి.మీ. మందంతో వాటర్ ప్రూఫింగ్ పనులు. | 674.99 లక్షలు |

మరిన్ని వివరములకు దయచేసి వెబ్‌సైటు https://bdltenders.abcprocure.com ను చూడగలరు. బిడ్‌లను ఆన్‌లైన్ యందు మాత్రమే సమర్పించవలెను. "ఏదేని సవరణ ఉన్నట్లయితే వార్తాపత్రికలలో కాకుండా మా యొక్క ఇ-పోర్టల్ ద్వారా మాత్రమే జారీ చేయబడుతుంది".
• బిడ్డర్లు (సివిల్ కాంట్రాక్టర్లు/సర్వీసు ప్రొవైడర్లు/సబ్-కాంట్రాక్టర్లు/సరఫరాదారులు) BDL వెబ్‌సైట్ http://172.25.1.64/bdldesign/login.Php యందు వ్యాపార ప్రతిపాదనల కోసం దరఖాస్తు చేసుకోగలరని కోరుచున్నాము.
డిప్యూటీ జనరల్ మేనేజరు (కార్ప్ కమర్షియల్)




# తెలుగు తెరపై ఎప్పటికీ సూపర్‌స్టారే!


**తెలుగు చలనచిత్ర పరిశ్రమలో సూపర్‌స్టార్ అంటేనే గుర్తుకొచ్చేపేరు కృష్ణ. అంతటి ఖ్యాతిఘడించిన అపూర్వ నటుడు గురించి ఎంత ప్రస్తావించినా తక్కువే అవుతుంది.. సూర్య,చంద్రుల గొప్పతనం, విశిష్టతలను పరిచయం చేయాల్సిన అవసరం లేదు.. అదే మాదిరిగా తెలుగు సినిమా రంగంలో కృష్ణ గురించి పరిచయం కూడ అంతే అవుతుంది. చెప్పేందుకు మాటలు కాదుకదా అక్షరాలు కూడ ఒకింత అందవు. ఆయన నటించిన చిత్రాలు నూతన రికార్డులు సృష్టించాయి. ఆయన సినీ కెరీర్ సంగతి అటుంచితే. సూక్ష్మంగా చెప్పాలంటే సినీరంగంలో కృష్ణ ఎంట్రీ, ఎదిగిన తీరు, సాధించిన విజయాలు, వ్యవహరించిన తీరు డేరింగ్‌గా నిలిచాయి. ముక్కుసూటి మనస్తత్వం, ఇండస్ట్రీలో సాహసోపేత నిర్ణయాలు తీసుకోవటం, అప్పట్లోనే చిత్ర నిర్మాణంలో అధునాతన సాంకేతికతను జోడించటంలో ఆయనే ముందడుగు వేసి ఆద్యునిగా నిలిచారు. తెనాలి సమీపంలోని బుర్రిపాలెంలో రైతు కుటుంబంలో జన్మించి భారత చిత్ర పరిశ్రమలో చరిత్రలో తనకంటూ ఓ సుదీర్ఘ చరిత్ర సృష్టించిన ఆయన జీవితంలో ఆసక్తికర ఘట్టాలు, అద్భుత మజిలీలు...మీకోసం.**

### బాల్యం, విద్యాభ్యాసం..

1942 మే31న గుంటూరుజిల్లా తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామస్తులు ఘట్టమనేని వీరరాఘవయ్య చౌదరి,నాగరత్నమ్మ దంపతులకు పెద్దకొడుకుగా కృష్ణ జన్మించారు. వీరిది రైతు కుటుంబం.. తల్లిదండ్రులు పెట్టిన పేరు ఘట్టమనేని శివరామకృష్ణమూర్తి కాగా సినిమాలోకి రాగానే ఆదుర్తి సుబ్బారావు ఈ పేరును కృష్ణగా మార్చారు.. చిన్నతనం నుంచి ఆయన ఎన్టీఆర్అభిమాని.. పాతాళభైరవి కృష్ణకు అభిమాన చిత్రమని చెబుతుంటారు. కాగా కృష్ణను ఇంజనీరింగ్ చేయాలని తల్లిదండ్రుల కోరికగా ఉండేది.. అందుకోసం ఇంటర్‌లో ఎంపిసి సీటు కోసం ప్రయత్నించి గుంటూరు కళాశాలలో దొరక్కపోవటంతో పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో ఎంపిసి గ్రూపుతో ఇంటర్‌లో చేశారు.అక్కడ మూడు నెలలే చదివి ఏలూరులోని సిఆర్‌రెడ్డి కాలేజీకి మారారు.. అక్కడే ఇంటర్ పూర్తిచేసి తర్వాత బిఎస్సీ చదివారు.. సిఆర్‌రెడ్డి కళాశాలలోకృష్ణ, తర్వాతి కాలంలో సినిమాల్లో నటుడిగా ఎదిగిన మురళీమోహన్ క్లాస్‌మేట్స్... వీరిద్దరూ మంచి స్నేహితులు.. కృష్ణడిగ్రీ చదువుతుండగా, ఏలూరులో ప్రఖ్యాత నటుడు అక్కినేని నాగేశ్వరరావుకు ఘనంగా పౌరసన్మానం జరిగింది..ఆ కార్యక్రమాన్నిచూశారు. నాగేశ్వరరావు నటుడు కావటం వల్లే ఆస్థాయిలో ప్రజాభిమానం పొందగలుగుతున్నారని అర్థం చేసుకుని సినీ నటుడు కావాలన్న అభిలాష పెంచుకున్నారు. డిగ్రీ పూర్తిచేశాక ఇంజనీరింగ్ కోసం ప్రయత్నించినా కృష్ణకు సీటురాలేదు..

### సినీ రంగ ప్రవేశం ఎలా జరిగిందంటే..

డిగ్రీపూర్తిచేశాక ఇంజనీరింగ్‌సీటు రాకపోవటంతోఅప్పటికే సినిమాల్లో హీరో కావాలనే ఆశిస్తున్న కృష్ణ తండ్రి అనుమతి తీసుకుని సినీరంగ ప్రవేశ ప్రయత్నాలుచేశారు. కొడుకు ఇష్టాన్ని అనుసరించి తండ్రి తనకు తెలిసిన సినిమా వారికి పరిచయం చేస్తూ ఉత్తరాలు రాసిచ్చి మద్రాసుకు పంపారు. అప్పటి సినీ పరిశ్రమకు కేంద్రంగా ఉన్న మాద్రాసులో తన సొంత ఊరు తెనాలి పట్టణానికి చెందిన సినీ ప్రముఖులు కొంగర జగ్గయ్య, గుమ్మడి వెంకటేశ్వరరావు, చక్రపాణి వంటి వారిని కలిసి తన ఉద్దేశ్యాన్ని చెప్పారు. అప్పటికి ఆయన వయస్సు రీత్యాచిన్నవాడు కావటంతో కొంతకాలం ఆగి మద్రాసుకు మళ్లీ తిరిగి రమ్మని వారు సలహా ఇచ్చాచరు. దీంతో కృష్ణ నాటకాల్లో నటించి అనుభవం సంపాదిం



90వ దశకంలో ఆయన కెరీర్‌లో చాలా బిజీగాఉన్నారు. కొన్ని ఏళ్లపాటు మూడుషిప్టులు పనిచేశారు. ఉదయం. మధ్యాహ్నం కాకుండా మూడవ షిఫ్ట్ రాత్రి 10 గంటల నుంచి తెల్లవారు జామున 2 గంటల వరకు ఉండేది.. చివరికి నిద్రపోతున్న సమయంలో కాస్ట్యూమ్‌న వేసుకుని పడుకుంటే నిద్రిస్తున్న సన్నివేశాలు చిత్రీకరించుకున్న సందర్భాలు ఉండటం విశేషం.. విపరీతమైన బిజీ వల్ల కుటుంబంతోనూ ప్రధానంగా పిల్లలతోనూ సమయాన్ని అప్పట్లో గడపలేకపోయారు.

చాలనుకున్నారు.. మద్రాసులోనే 'చేసిన పాపం కాశీకి వెళ్లేనా?' నాటకంలో శోభన్‌బాబుతో కలిసి నటించారు. తర్వాత గరికపాటి రాజారావు దర్శకత్వంలో ప్రజా నాట్య మండలి, విజయవాడ జింఖానా గ్రౌండ్:లో ప్రదర్శించిన చైర్మన్ నాటకంలో చైర్మన్ కుమారుడి పాత్రలో కృష్ణ నటించారు.. మళ్లీ మద్రాసుకు వచ్చి ప్రయత్నాలు ప్రారంభించగా,, ఎల్వీప్రసాద్ తీస్తున్న 'కొడుకు కోడళ్లు' సినిమాలో ఒక పాత్రకు ఎంపికయ్యారు. కానీ ఆ సినిమా మధ్యలోనే ఆగిపోయింది.. మద్రాసులో సినిమా అవకాశాల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గంటల తరబడి అద్దం ముందు నిలబడి నటన ప్రాక్టీసు చేయమని స్నేహితులు సలహా ఇవ్వగా వేషాల కోసం కష్టాలు పడటం ఏంటి..? అదృష్టం ఉంటే వేషాలే వెతుక్కుంటూ వస్తాయని కొట్టి పారేసేవారు కృష్ణ.. సినిమా ప్రయత్నాలు చేస్తున్న దశలోనూ ఇబ్బందులేమీ పడలేదాయన.. ఎపుడు డబ్బు అవ సరమైనా ఇంటికి ఉత్తరం రాస్తే కన్నతల్లి కావాల్సినంత డబ్బు పంపేది.. రోజూ సెకండ్ షో సినిమాలు చూస్తూ, పగలు, సినిమాల్లో వేషాల కోసం తెలిసినవారిని కలుస్తూ ప్రయత్నాలు చేశారు. కొంగర జగ్గయ్య నిర్మించిన 'పదండి ముందుకు' (1962) సినిమాలో చిన్న పాత్ర లభించింది. కులగోత్రాలు(1962), పరువు ప్రతిష్ట(1963), మురళీకృష్ణ (1964) సినిమాల్లోనూ చిన్నచిన్న పాత్రలో కృష్ణ కన్పించారు. కాదలిక్క నేరమిల్లై అనే తమిళ సినిమా కోసం దర్శక,నిర్మాత సివి శ్రీధర్ కొత్త నటులను వెతుకుంటూ కృష్ణను కథానాయకుడిగా ఎంపిక చేశారు. అయితే కృష్ణకు తమిళంలో రాకపోవటంతో అవకాశం చేజారిపోయింది. దీంతో కృష్ణ తిరిగి తెనాలికి వచ్చేశారు.

### హీరోగా తొలి అవకాశం

1964లో ప్రముఖ దర్శక, నిర్మాత ఆదుర్తి సుబ్బారావు అందరూ కొత్తవాళ్లతో ఆయన తీస్తున్న 'తేనెమనసులు' కోసం కొత్త నటులు కావాలని ఇచ్చిన పత్రికా ప్రకటనకు స్పందించిన కృష్ణ తెనాలి నుంచి తన ఫొటోలు పంపారు.. వడపోతల తర్వాత మద్రాసు పిలిపించి కృష్ణకు స్క్రీన్ టెస్ట్‌చేసిన ఆదుర్తి కృష్ణను ఇద్దరు హీరోల్లో ఒకరిగా ఎంపిక చేశారు. సంభాషణలు చెప్పటం, డ్యాన్స్ చేయటం వంటి అంశాల్లో శిక్షణ ఇచ్చారు. దీంతో పాటు తర్వాత ఆదుర్తి తీయబోయే మరోచిత్రంలో కూడ నటించేలా కాంట్రాక్టు కుదుర్చుకున్నారు.కొత్త నటులుగా కృష్ణ, రామ్మోహన్ ,సుకన్య, సంధ్యారాణి నటించిన 'తేనె మనసులు' సినిమాకు కలర్‌లో చిత్రీకరించిన తొలి తెలుగు సాంఘిక చిత్రంగా కూడ ప్రత్యేకత ఉంది.. ఈసినిమా సాగుతుండగానే, రషెస్ చూసిన పంపిణీదారులు కృష్ణ నటన బాగోలేదని తొలగించెయ్యమని ఒత్తిడి తెచ్చినా ఆదుర్తి సుబ్బారావు తన నిర్ణయాన్ని మార్చుకోలేదు.. 1965 మార్చి 31న ఈచిత్రం విడుదలై ఘన విజయం సాధించింది.. ఆ నెల తర్వాత ఆదుర్తి సుబ్బారావు ప్రారంభించిన 'కన్నె మనసులు' సినిమాలో ముందస్తు ఒప్పందం ప్రకారం తేనెమనసులు లోని హీరో హీరోయిన్లతోపాటు కృష్ణ కూడ నటించారు. హీరోగా రెండోసినిమా అయిన కన్నెమనసులులో నటిస్తున్న సమయంలో గూఢచారి 116 సినిమాలో హీరోగా కృష్ణకు ప్రముఖ నిర్మాత డూండీ అవకాశం ఇచ్చారు. తేనె మనసులు సినిమాలో స్కూటర్‌తో కారు ఛేజ్ చేస్తూ, స్కూటర్‌ను వదిలేసి కారుమీదకు జంప్ చేసే సన్నివేశం చూసి డూప్ లేకుండా కృష్ణ ఆ సన్నివేశంలో నటించిన సంగతి తెలుసుకున్న డూండీ తన జేమ్స్‌బాండ్ చిత్రానికి హీరోగా ఎంపిక చేశారు.. ఈ రెండు సినిమాలూ దాదాపు ఒకే సమయంలో చిత్రీకరణ జరుపుకున్నాయి.. ఈరెండూ 1966లోనే విడుదలయ్యాయి.. కన్నెమనసులు జూలై 22 విడుదలై యావరేజ్‌గా నిలిచింది. ఆగస్టు 11న గూఢచారి 116 సినిమా సంచలన విజయం సాధించి కృష్ణ కెరీర్‌నుమలుపు తిప్పింది..ఇది తొలి తెలుగు జేమ్స్‌బాండ్ తరహా సినిమాగా నిలిచింది.. దీంతో కృష్ణకు ప్రేక్షకుల్లో ఆంధ్రా జేమ్స్‌బాండ్ అన్న పేరొచ్చింది.. ఈ విజయంతో కృష్ణ ఒకేసారి 20 సినిమాల్లో హీరోగా బుక్ అయ్యారు..1967లో కృష్ణ నటించిన ఆరు సినిమాలు విడుదల య్యాయి. వీటిలో 'ఇద్దరు మొనగాళ్లు' అన్న జానపద చిత్రం. కాగా బాపు-రమణల తొలి చిత్రం.. విజయనిర్మలతోనటించిన మొదటి సినిమా అయిన 'సాక్షి' . తర్వాతి కాలంలో కృష్ణతో అనేక విజయవంతమైన చిత్రాలు తీసిన వి.రామచంద్రరావుతో తొలి కాంబినేషన్ 'మరపునాని కథ' ఉన్నాయి. ఈ దశలోనే కృష్ణ వచ్చిన అవకాశాలన్నీ అంగీకరిస్తూ సినిమాలు చేశారు.'ఎవరికి ఏ సినిమా ఎందుకు చేస్తున్నానోచూసుకునే తీరిక కూడ ఉండేది కాదు' అని కృష్ణ చెప్పేవారు.. గూఢచారి 116 వల్ల కృష్ణకు వచ్చిన ఇమేజ్ ప్రభావం చాన్నాళ్లు ఉంది.. 2 దశాబ్దాల్లో మరో 6



డిగ్రీ చదువుతున్న రోజుల్లో ఏలూరులోఅక్కినేని నాగేశ్వరరావుకు జరిగిన సన్మానం, ప్రజాదరణ చూసి సినిమాల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్న కృష్ణ అత్యంత వేగంగా ఆయన ఆశించిన ప్రయాణం చేరుకోవటం ఒకరంగా రికార్డే.. కృష్ణకు రికార్డు స్థాయిలో 2500 అభిమాన సంఘాలున్నాయంటే అతిశయోక్తి కాదు.. ఆయన అత్యున్నత దశలో ఉండగా, ఒక సినిమా శతదినోత్సవ వేడుకకు ఆంధ్రప్రదేశ్ నుంచి అప్పటి మద్రాసుకు 30 వేలమంది అభిమానులు స్వచ్ఛంధంగా 400 బస్సుల్లో తరలి రావటం విశేషం.. ఆయనకు ఫిల్మ్‌ఫేర్ జీవిత సాఫల్య పురస్కారం (1997), ఎన్టీఆర్ జాతీయ పురస్కారం (2003) ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ (2003), పద్మభూషణ్ పుర్కారం (2009) లభించాయి.. 1984 నుంచి కాంగ్రెస్ పార్టీ సమర్థకుడిగా వ్యవహరించిన ఆయన ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ సినిమాలుకూడ చేశారు. 1989లో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ సభ్యునిగా గెలుపొందారు.

## 1968-1975 తారాపథ శకం..




1968లో కృష్ణనటించిన 10 సినిమాలు రిలీజ్ అయ్యాయి. 1969లో రికార్డుస్థాయిలో19 సినిమాలు థియేటర్లలో రిలీజ్ అయ్యాయి .. 1970లో 16, 1071లో 11, 1972లో 18, 1973లో 15, 1974లో 13, 1975లో 8 సినిమాల చొప్పున విడుదల అయ్యాయి.. ఈ దశలో కృష్ణకు రోజులో మూడుషిప్టులు చొప్పున విరామం లేకుండా సినిమాలు చేయటం ప్రారంభించారు. అవకాశాలమీద అవకాశాలు వస్తున్నా, విజయవంతం అవుతున్నా. అప్పటి వరకు నటునిగానే ఉన్నానని భావించిన ఆయన తనకు స్టార్‌డమ్ తెచ్చిపెట్టే విధంగా సినిమాలు తీయాలని భావించి 1970లో తన సొంత నిర్మాణ సంస్థ పద్మాలయా పిక్చర్స్‌ను ప్రారంభించారు.. కృష్ణ తమ్ముళ్లు హనుమంతరావు, ఆదిశేషగిరిరావులు నిర్మాతలుగా వ్యవహ రించారు. పద్మాలయా వారి మొదటి సినిమాగా 'అగ్నిపరీక్ష' సినిమానునిర్మించారు. ఇది పెద్ద విజయం సాధించలేదు.. అయితే రెండో సినిమాగా 1971లో తీసిన 'మోసగాళ్లకు మోసగాడు' భారీ విజయం అందుకుంది..అంతేకాదు సాహసిగా కృష్ణకు పేరుతెచ్చిపెట్టింది.. మోసగాళ్లకుమోసగాడు సినమా అంగ్లంలోకి ట్రెజర్ హంట్ పేరిట అనువాదమై 123 దేశాల్లో విడుదలైంది.. మంచివిజయాన్ని అందుకుంది.. కృష్ణ ఆశించినవిధంగా అతిని స్టార్ హోదా సాధించి పెట్టిందీ సినిమా.. 1972లో నటుడు ప్రభాకరరెడ్డి భాగస్వామిగా తీసుకుని కుటుంబ కథా చిత్రం 'పండంటి కాపురం' నిర్మించారు.. ఇదీ మంచి విజయం అందుకుంది.. 1974లో సొంత బ్యానర్‌పై 'అల్లూరి సీతారామరాజు' సినిమా తీశారు.. 1973లోనే కృష్ణవిజయనిర్మల కలిసి విజయకృష్ణా నిర్మాణ సంస్థను స్థాపించి విజయనిర్మాల దర్శకురాలిగా తొలిసినిమా మలయాళంలోనూ మలి చిత్రం తెలుగులోనూతీశారు.విజయ నిర్మల తెలుగులో కృష్ణ తాను ప్రధానపాత్రధారులుగా తీసిన తొలి సినిమా నవలా చిత్రం 'మీనా'.. మంచి విజయం అందకుంది.. ఈ దశలో కృష్ణకు మంచి విజయాలు సాధించిపెట్టిన మరోజోనర్ క్రైమ్ సినిమాలు 1968-70 మధ్యకాలంలో పలు క్రైమ్ సినిమాలు చేసినా, 1970లో వచ్చిన 'పగ సాధిస్తా' సినిమా ఈజానర్‌లోకృష్ణ దశను మార్చిందీచిత్రం.. దీని తర్వాత రెండేళ్లలో ఆయన నటించిన 8 క్రైమ్ చిత్రాలు విడులయ్యాయంటే దీని ప్రభావం ఏమేరకు ఉందో తెలుస్తుంది..



జేమ్స్‌బాండ్ తరహా చిత్రాలు చేసిన కృష్ణకు దాదాపు అన్నీ విజయాన్ని సంపాదించిపెట్టాయి.

### 1976 నుంచి 1989 వరకు

'అల్లూరి' సినిమా అత్యంత విజయవంతం కాగా, ఆ తర్వాత 1974, 75 ల్లో కృష్ణ చేసిన పలుచిత్రాలు ఫ్లాపయ్యాయి.. దీంతో అంతకు ముందు కమిట్ అయిన సినిమాలు పూర్తయ్యాక మరెవ్వరూ సినిమాలు తీయటానికి ముందుకు రాలేదు. కృష్ణ కెరీర్ ఒక్కసారిగా స్తబ్దుగా మారిన దశలో తన సొంత నిర్మాణ సంస్థలో 'పాడిపంటలు' సినిమా తీసి 1976లో సంక్రాంతి పండుగ సినిమాగా విడుదల చేయాలని నిర్ణయించారు. అప్పటి వరకు ప్రధానంగా ఎన్టీఆర్,అక్కినేని మధ్యనే నడిచిన సంక్రాంతి సినిమాల పోటీలోకి కృష్ణ పాడిపంటలు సినిమాతో దిగారు.. ఈచిత్రం కృష్ణ కెరీర్ మళ్లీ ఊపందుకునేలా చేసింది.. 1977 సంక్రాంతికి విడుదలచేయటానికి నిర్మాత ఎఎస్ఆర్ ఆంజనేయులు కృష్ణను అర్జునుడుగా 'కురుక్షేత్రం' సినిమా స్టార్ట్‌చేశారు..అదే సమయానికి విడుదల చేసేందుకు ఎన్టీఆర్ 'దానవీర శూర కర్ణ' తీస్తుండటం వివాదానికి దారితీసింది.. డిఆర్ సినిమా నిర్మాణం తన జీవితాశయమని ఇలాంటి సందర్భంలో 'కురుక్షేత్రం' తీయటం సరికాదని ఎన్టీఆర్ కృష్ణను పిలిచిచెప్పారు..అయితే 'కురుక్షేత్రం' నిర్మాత అప్పటికే పెట్టుబడి పెట్టి ఉండటంతో వెనక్కి తగ్గలేదు.. ఓ ముగ్గురు నటులను మినహాయించి కురుక్షేత్రంలో నటించేవారు ఎవరికీ దానవీరశూర కర్ణలో నటించే వీలు లేదని ఎన్టీఆర్ పట్టుబట్టారు.. కురుక్షేత్రంలో ముఖ్యపాత్రలను శోభన్ బాబు,కృష్ణంరాజు ,నాగభూషణం పోషించారు..



హాలీవుడ్ లో ప్రఖ్యాతి చెందిన కౌబాయ్ జానర్‌ను తెలుగులోకి తీసుకువస్తూ కృష్ణ సొంత నిర్మాణంలో తీసిన మోసగాళ్లకు మోసగాడు,అల్లూరి సీతా రామరాజు జీవితం ఆధారంగా తీసిన 'అల్లూరి సీతారామరాజు' సినిమాలు కృష్ణ కెరీర్‌కు మరింత సాయపడ్డాయి.. భారీ బడ్జెట్‌లో తీసిన ఈసినిమాలు నిర్మాణ దశలో ఉండగా పలు అవాంతరాలు ఎదురయ్యాయి ఆయనకు. అల్లూరి సీతారామరాజు జీవితాన్ని విప్లవ జ్యోగి అల్లూరి సీతారామరాజు పేరిట సినిమాగా తీస్తానని 1957లోనే ప్రకటించి, తర్వాత స్క్రిప్టును పక్కన పెట్టి ఎన్టీఆర్ తీయకుండా తాత్సారం చేస్తుండడంతో కృష్ణ నిర్మించారు.ఎన్టీఆర్ కృష్ణను ఆ సబ్జెక్ట ప్రజాదరణ పొందలేదని, తీయవద్దని వారించినా వినలేదు.. అయితేఈ విషయంలో వీరిద్దరి మధ్యఅభిప్రాయ బేధాలు తలెత్తాయి కూడ.. మోసగాళ్లకు మోసగాడు, అల్లూరి సీతారామరాజు సినిమాలను అప్పటి సినీ పరిశ్రమ లెక్కల ప్రాకరం భార బడ్జెట్ సినిమాలకు రెట్టింపు బడ్జెట్‌తో నిర్మించారు.. మోసగాళ్లకు మోసగాడుసినిమాను థార్ ఎడారి, రాజస్థాన్ కోటలు, పాకిస్తాన్, టిబెట్ సరిహద్దులు వంటి ప్రాంతాలకు వెళ్లి చిత్రీకరించారు.. ఈసినిమాలు నిర్మాణం అవుతుండగా, పలువరు పరిశ్రమపెద్దలు ఇవి కృష్ణను,పద్మాలయాను నష్టాల్లో ముంచేస్తాయని చెప్పిన జోస్యాలు వమ్మయ్యేలా అనూహ్య విజయాలు సాధించాయి.. అల్లూరి ' భారీ విజయాన్ని అందుకున్నాక. 1974,75ల్లో ఆయన నటించిన కొన్ని చిత్రాలు పరాజయం చవిచూశాయి.. అల్లూరి సినిమా విడుదల కాకముందే తీసిన చక్రపాణి సినిమా చాలా బాగా వచ్చిందని, ఇంతటి మహోన్నతమైన పాత్రలో చూసిన కృష్ణను అంగీకరించలేరని, అలా ఓ పదిసినిమాల వరకు ఫ్లాపుతాయని ప్పిన జోస్యం నిజమైంది.. అలా 'అల్లూరి' ప్రభంజనలలో కొట్టుకుపోయిన సినిమాల్లో విజయనిర్మల దర్శకత్వంలో కృష్ణ, విజయనిర్మల ప్రధాన పాత్రల్లో తీసిన 'దేవదాసు' కూడ ఉంది.. అప్పట్లో అక్కినేని నాగేశ్వరరావు ఈసినిమా విడుదలకు కొద్దిరోజులు ముందు తన 'దేవదాసు' సినిమా హక్కులు కొని మళ్లీ విడుదల చేయటంతో నాగేశ్వరరావు దేవదాసు మళ్లీ హిట్ అయి కొత్త సినిమాను బాగా దెబ్బతీసింది.. అయితే కృష్ణ, విజయనిర్మల ఈసినిమా పరాజయం కావటం పట్ల చాలా బాధ పడ్డారు.

హాలీవుడ్‌లోఎపిక్ సిరిమాల తరహాలో భారీ సెట్టింగులు, సాంకేతిక విలువలతో అత్యంత భారీ బడ్జెట్‌తో సినిమా నిర్మాణమంది.. నిర్మాణ దశలో కృష్ణ కూడ భాగస్వామి అయ్యారు. ఈచిత్రానికి కమలాకర కామేశ్వరరావు దర్శకత్వం వహించారు. సాలూరి సంగీతం సమకూర్చారు. ఈ తర్వాత వరుసగా ఇంద్రధనుస్సు, భలే కృష్ణుడు, ఊరికి మొనగాడు, బంగారు భూమి, బెజవాడ బెబ్బులి, ఇద్దరు దొంగలు, అగ్నిపర్వతం, తండ్రీ కొడుకల ఛాలెంజ్, కలియుగకృష్ణుడు, రాజకీయ చదరంగం, సినిమాను సంక్రాంతి పోటీలో విడుదలయ్యాయి.

ఇక 1978-85 మధ్యకాలంలో కృష్ణ కెరీర్‌లో ఉచ్ఛదశ నడిచింది.. ఈ దశలో కూడ అత్యంత వేగంగా సినిమాలు పూర్తిచేశారు. 1977 నుంచి పదేళ్ల లెక్కవేసుకున్నా. హీరోగా మరో 117 చిత్రాల్లో నటించారు.. 1977 నుంచి 1989 మధ్యకాలంలో యాక్షన్ చిత్రాల దర్శకత్వంలో పేరుపొందిన కెఎస్ఆర్ దాస్ కాంబినేషన్‌లోనే 20 సినిమాల్లో నటించారు. ఆ కాలంలో మరో 20 పైచిలుకు సినిమాలు తన భార్య విజయనిర్మల దర్శకత్వంలో చేశారు. సీనియర్ నటుడు అక్కినేనితో హేమాహేమీలు, గురుశిష్యులు, తోటి హీరోలు శోభన్‌బాబుతో కృష్ణార్జునలు, ఇద్దరు దొంగలు, కృష్ణంరాజుతో మనుషులుచేసిన దొంగలు, అడవి సింహాలు, విశ్వనాథ సత్యనారాయణ,, రజనీకాంత్‌తో అన్నదమ్ముల సవాల్, రామ్‌రాబర్ట్ రహీం, మోహన్‌బాబుతో ముగ్గురూ ముగ్గురే, వంటి వారందరితో అనేక మల్టీస్టారర్ సినిమాలు చేయటం కొనసాగించారు. ఎన్టీఆర్‌తో విభేదాలు ఏర్పడినా అవి పక్కనపెట్టి వీరిద్దరి కాంబినేషన్‌లో వయ్యారి భామలు వగలమారి భర్తలు, సినిమాలో నటించారు. కాగా కటకటాల రుద్రయ్య, ఖైదీ వంటి సినిమాలు అసలు కృష్ణ నటించాల్సి వచ్చినా వివిధ కారణాల వల్ల వదులుకున్నారాయన.. 1982లో భవనమ్ వెంకట్రామ్ ప్రభుత్వం హైదరాబాద్‌లో పద్మాలయా సంస్థకు స్టూడియో నిర్మించుకోవటానికి జూబ్లీహిల్స్‌లో 10 ఎకరాల స్థలాన్ని ఇచ్చింది.. 1983 నవంబర్ 21న అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చేతులమీదుగా పద్మాలయా స్టూడియోస్ ప్రారంభం అయ్యింది..



### సూపర్‌స్టార్ ప్రత్యేకతలు

కృష్ణ సినీ జీవితంలో ఎన్నో ప్రత్యేకతలున్నాయి. తెలుగు నిర్మాణాన్ని సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లే విషయాల్లో ఆయనే ముందడుగు వేశారు.. హాలీవుడ్ తరహాలో చిత్రాలను తొలుత తెలుగు సినిమా తెరకు ఆయనే పరిచయంచేశారు. జేమ్స్‌బాండ్ మూవీగా గూఢచారి నెం116, కౌబాయ్ మూవీగా మోసగాళ్లకు మోసగాడు, కొల్లేటి కాపురం చిత్రంతో తెలుగులో ఆర్‌ఓ సాంకేతికతను పరిచయం చేయటం, గూడుపుఠాణితో తొలి ఓఆర్‌డబ్ల్యు కలర్ సాంతికేతతో తీయటం, తొలి తెలుగు ఫ్యూర్‌కలర్ చిత్రంగా భలేదొంగలు, తెలుగులో తొలి 70ఎంఎంగా సింహాసనంను రూపొందించారు. అంతేకాదు స్టీరియోఫోనిక్ 6 ట్రాక్ సాంతికేతికతతో సౌండ్ టెక్నాలజీ వాడారు.. ఇక అల్లూరి సీతారామరాజు తెలుగులో తొలి ఫుల్‌స్కోప్ పిక్చర్‌గా ఘనతి తెక్కింది.. ఇదిలా ఉండగా బాక్సాఫీసు రికార్డుల పరంగాచూస్తే, మద్రాసులో వందరోజులు పూర్తిచేసుకున్న తొలి తెలుగు చిత్రంగా 'చీకటి వెలుగులు' నిలిచింది. హైదరాబాద్‌లో ఏడాదిపాటు ఆడిన తొలి తెలుగు సినిమాగా 'అల్లూరి సీతారామరాజు' నిలిచిపోయాయి.

ఆయనకు సినిమాల విషయంలో చాలా మంచి జడ్జిమెంట్ ఉండేది.. సినిమా వ్యాపారంపై మంచి అవగాహన, పట్టు, అంచనా ఉన్న నిర్మాత ఆయన.. తను చేసిన చిత్రాల ఫలితం ఏమవుతుందో తెలుసుకోవటానికి విడుదలయ్యాక విజయవాడకు వచ్చి సినిమా చూసి ప్రేక్షకుల స్పందన ఎప్పటికపుడు అంచనా వేసుకునేవారు.. అతిఎక్కువ మల్టీస్టారర్ సినిమాల్లో నటించిన స్టార్ హీరోగా ఆయన ప్రత్యేకత సంతరించుకున్నారు. సంక్రాంతి పోటీలో వచ్చే సినిమాల విషయంలోనూ కృష్ణ రికార్డులు సృష్టించారు.. నాలుగు దశాబ్దాల సినీకెరీర్‌లో 30 సంక్రాంతులకు ఆయన చిత్రాలు విడుదలయ్యాయి.



1992లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టిన ఏడాదిలోగా ఎపి ముఖ్యమంత్రి కావటం, రాజీవ్‌గాంధీ సహకారంతో కాంగ్రెస్‌తో కృష్ణతో అనుబంధం ఏర్పడటంతో కృష్ణ ఈ దశలో రాజకీయ నేపథ్యంలో పలు సినిమాల్లో నటించారు. ముఖ్యమంత్రి,ప్రజాప్రతినిధి నా పిలుపే ప్రభంజనం, సాహసమే నా ఊపిరి వంటి సినిమాలతో పాటుగా మలయాళంలో విజయవంతమైన సినిమాను తెలుగు రాజకీయ వాతావరణానికి అనుగుణంగా అడాప్ట్ చేసిన ఈనాడు సినిమా సరిగ్గా 1982లో ఎన్నికలకు ముందు విడుదలై ఘన విజయం సాధించింది.. ఈనాడు సినిమాతో కృష్ణ 200 చిత్రం మైలురాయికి చేరుకున్నారు. సొంత బ్యానర్‌లో సింహాసనం చిత్రానికి తానే దర్శకత్వం చేపట్టి భారీ బడ్జెట్‌తో తెరకెక్కించారు. సాంకేతికంగా ఉన్నతంగా తీర్చిదిద్దారు.. విడుదలైన మొదటివారంలోనే రూ.కోటి.51 లక్షలకుపైగా వసూళ్లు అప్పట్లో సంచలనం సృష్టించింది. ఆ తర్వాత అగ్నిపర్వంత, వజ్రాయుధం, ఊరికి మొనగాడు చిత్రాలు మంచి విజయం అందుకున్నారు .

### పాటల్లో మాణిక్యాలు



తెలుగు వీర లేవరా దీక్షబూని సాగరా.. అంటూ రోమాలు నిక్కబొడిచేలా అల్లూరి సీతా రామరాజు చిత్రంలో పాట ఎప్పటికీ ఉద్వేగ కెరటంలా నిలిస్తే,, 'అగ్నిపర్వతం'చిత్రంలో కేవలం ఒక్క ఆయన ఫొటోను ప్రయోగించి 'ఈ గాలిలో.. ఎక్కడో అలజడి.' అనే పాట రొమాటిక్ సాంగ్‌గా కీర్తించబడింది.. నీటి ప్రాజెక్టు నిర్మాణంపై 'కడతాము సరికొత్త దేవాలయం.. మా దీక్ష మాకున్న వజ్రాయుధం..'అంటూ వజ్రాయుధం చిత్రంలో ఆయన నటన స్ఫూర్తిదాయకం. అరాచకాలపై విరుచుకు పడుతూ 'ఇదే ఇదే.. రగులుతున్న అగ్నిపర్వతం.. అంటూ అగ్నిపర్వతంలో ఆయన నిలువెత్తు నట విశ్వరూపం.. 'ఊరికి మొనగాళ్లు' చిత్రంలో ఇదిగో తెల్లచీర. ఇవిగో మల్లెపూలు.. అంటూ జయప్రదతో ఆయన చేసిన పాట తెల్లచీర, మల్లెపూలు ఉన్నంతవరకూ తెలుగువారింట విన్పిస్తూనే ఉంటుంది



-కె.సురేష్‌బాబు

# బరువు.. అనుకున్నట్లు తగ్గాలంటే..

కొంత మంది మహిళలు బరువు తగ్గాలని, నడక, వ్యాయామాలు చేస్తారు అయితే అనుకున్నంతగా సన్నబడటం లేదనే నిరాశ ఆమెలో మొదలైంది. లక్ష్యాన్ని చేరడానికి తమకి తాము ప్రేరణ కలిగించుకుంటూ, అవగాహన పెంచుకోవాల్సిన అవసరం



ఉందంటున్నారు నిపుణులు.
బరువు తగ్గాల్సిన అవసరం లేదా ఆలోచన వచ్చినప్పుడు దాని గురించి డైరీలో పొందుపరచాలి. పెళ్లికి ముందు సన్నబడాలని కాబోయే వధువులు కోరుకుంటారు. తాము వెళ్లనున్న వేడుకలో అనుకున్న దుస్తులు ఫిట్ అవడమే గోల్ ఇంకొందరిది. మరికొందరికి ఆరోగ్యరీత్యా బరువు తగ్గాల్సిన ఆవశ్యకత ఉంటుంది. ఇలా ఎవరి లక్ష్యాలు వారివి. ఎవరైనా బరువు తగ్గాలనుకునే వారు ముందుగా ఎందుకు, ఎంత తగ్గాలనుకుంటున్నారు, దానికి ఎన్ని నెలలను గడువుగా పెట్టుకుంటున్నారు వంటి వివరాలన్నీ ఆ డైరీలో రాయాలి. అదే ప్రస్తుత లక్ష్యంగా భావించాలి. రోజూ నిద్రలేచిన వెంటనే ఆ పేజీలను తిరగేసి, లక్ష్యాన్ని గుర్తుకు తెచ్చుకోవాలి. అప్పుడే ఆసక్తి పెరుగుతుంది.

**సహజంగా..** నెలలోనే 20 కేజీలు తగ్గిపోవాలంటే ఏం చేయాలి. అనే ఆలోచనలు పక్కన పెట్టి, వాస్తవానికి దగ్గరగా ఆలోచించాలి. జిమ్‌లో చేరితే త్వరగా సన్నబడొచ్చు అనేది కూడా అపోహే. శాస్త్రీయంగా ఎంత బరువు తగ్గాలంటే ఎన్ని రోజులు పడుతుందనేది తెలుసుకోవాలి. రోజూ వ్యాయామాలకు సమయాన్ని కేటాయించుకోవాలి. శిక్షకుడి సూచనలను పాటించడానికి సిద్ధంగా ఉండాలి. జిమ్‌కు వెళుతున్నాం కదా అని.. అమితంగా ఆహారం తీసుకోవడం లేదా పూర్తిగా తిండి మానేయడం.. ఈ రెంటి వల్లా ప్రయోజనం లేదు. వ్యాయామాలకు తగిన ఫలితం దక్కాలంటే పోషకాలన్నీ అందేలా, మితంగా ఆహారాన్ని తీసుకోవడం లేదా పూర్తిగా తిండి మానేయడం..ఈ రెంటివల్లా ప్రయోజనం లేదు. వ్యాయామాలకు తగిన ఫలితం దక్కాలంటే పోషకాలన్నీ అందేలా, మితంగా ఆహారాన్ని తీసుకోవడంపై నిపుణుల సలహాలు పాటించాలి. లేదంటే సన్నబడటం మాట అటుంచి, అనారోగ్య సమస్యలెదుర్కోవలసి ఉంటుది.

**ప్రోత్సాహం...** బరువు తగ్గాలనే ప్రణాళిక నెరవేరాలనుకునే వారు వెంటనే అనుకున్నది జరగడంలేదని నిరాశ పడకూడదు. తమని తాము ప్రోత్సహించుకుంటూ, కెలోరీలు తగ్గించుకోవడమెలాగో అవగాహన పెంచుకోవాలి. నచ్చిన ఆహారానికి సైతం దూరంగా ఉండటానికి సిద్ధపడాలి. ఆ రోజు చేసిన వ్యాయామాలు, తీసుకున్న ఆహారం వంటి వివరాలను డైరీలో పొందుపరచాలి. ఈ వెయిట్‌లాస్ జర్నల్ మీలో స్ఫూర్తిని నింపుతుంది. లక్ష్యాన్ని చేరడానికి తోడవుతుంది. బరువు తగ్గడంతో పాటు దానికోసం పాటించిన నియమాలు మరిన్ని ఆర్యోపరమైన ప్రయోజనాలను అందేలా చేస్తుంది. అనుకున్నట్లుగా లక్ష్యాన్ని చేరుకున్న తర్వాత, అదే బరువును కొనసాగించడానికి ప్రయత్నించాలి. ❑

# సేవ ఆవిడకు వారసత్వం



సేవ ఆవిడకు వారసత్వం. ఆ దారిలో సాగుతుండగా.. తన కూతురు పసిపిల్లను చూసుకోవడం కోసం శ్రమించి సాధించుకున్న ఉద్యోగాన్ని వదులుకోవాల్సి వచ్చింది. అప్పుడామె వేసుకున్న ప్రశ్న.. ఇలా ఇంకెంత మంది ఇబ్బందుల పాలవుతున్నారో అనే. వెంటనే వారి సమస్యల పరిష్కారానికి ఒంటరిగానే నడుం కట్టారావిడ. ఆవిడ పోరాటం చట్టాల్నే మార్చింది. కొత్త చట్టాల్నీ చేయించింది. ఆవిడే 'కుసుమం'...

సామాజికసేవే జీవితంగా భావించే కుటుంబంలో పుట్టారు కుసుమం. ఆర్.పున్నప్రా. నానమ్మ, తాతయ్య, తండ్రి గ్రామ సేవలో పాలు పంచుకుంటే, అమ్మ వనితా సమాజ సభ్యురాలు. చిన్నప్పటి నుంచి అమ్మ చిటికెనవేలు పట్టుకొని సేవా కార్యక్రమాలకు వెళ్లేవారీమె. కేరళ రాష్ట్రం తిరువనంతపురానికి చెందిన ఈమె డిగ్రీ చదివారు. ప్రభుత్వ సంస్థ కెల్ట్రాన్ ఎలక్ట్రానిక్స్‌లో ఉద్యోగం చేస్తూనే. వనితా సమాజం తరఫునసేవలు కొనసాగించారు. మరుందంకుళి రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో సభ్యురాలిగానూ సేవలందించే వారు. ఈమె ప్రసవించినప్పుడు కెల్ట్రాన్‌లో క్రెష్ సౌకర్యం ఉండటంతో పాపను అక్కడుంచి విధులకు వెళ్లేవారు. తర్వాత కొన్నాళ్లకు ఉద్యోగానికి రాజీనామా చేసి, ట్రేడ్ యూనియన్‌లో చేరారీమె.

చట్టపరంగా.. కుసుమం కూతురు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, అప్పటికే ఆమెకు పెళ్లై ఓ చంటిపిల్ల. ఐటి సంస్థలో ప్రసూతి సెలవులు లేకపోవడంతో చివరకు ఉద్యోగానికి రాజీనామా చేయాల్సి వచ్చింది.

**తనొక్కతే కాదు..** మరెందరో ఐటి ఉద్యోగినులు ప్రసూతి సెలవుల్లేక ఇబ్బందులు ఎదుర్కోవడాన్ని కుసుమం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి నడుం కట్టారు. 'పత్రికల్లో ఈ అంశంపై వ్యాసాలు, చిన్న చిన్న కథలు రాయడం మొదలు పెట్టా. చాలామంది ఐటి ఉద్యోగినులతో మాట్లాడా. ఈ సమస్యపై నేను రాసిన ఓ వ్యాసాన్ని 2014లో 'టెక్ బేబీస్ ఆర్ డినైడ్ బ్రెస్ట్ మిల్క్' శీర్షికతో ఆంగ్లంలోకి అనువదించి, ప్రముఖ దిన పత్రికలో ప్రచురించారు. దాంతో నా పోరాటం రాష్ట్ర స్థాయికి చేరింది. ఉద్యోగినులు ప్రసవించాక ఆరు నెలల సెలవులు, చంటిపిల్లలకు క్రెష్ సౌకర్యం తప్పనిసరి. అప్పటికి నేను ఉద్యోగ విరమణ చేసి ఆరునెలైంది. ఇక నా సమయాన్ని పూర్తిగా ఈ సమస్యపై పోరాటానికి కేటాయించా. కేరళ లేబర్ కమిషన్ ఆఫీసు చుట్టూ తిరిగేదాన్ని. మానవ హక్కుల సంఘానికి లేఖలు రాసే దాన్ని. మూడేళ్లు పట్టువదలకుండా ఈ రెండు కార్యాలయాలకూ తిరుగుతూనే ఉన్నా. చివరికి నా కృషి, పట్టుదల ఫలించాయి. 'ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ - ఈఎస్‌ఐ యాక్ట్ 1948'కి సవరణ చేశారు. తర్వాత మిగిలిన సమస్యలపై దృష్టిపెట్టా. నా పిటిషన్‌తో 1961 మెటర్నిటీ బెన్‌ఫిట్స్ యాక్ట్‌కి సవరణ జరిగింది. ఫలితంగా 2015లో 50. అంతకన్నా ఎక్కువ ఉద్యోగులున్న ఏ సంస్థలోనైనా తల్లి పనిచేసే చోటుకి 500 మీటర్లలోపు డే కేర్ సెంటర్ సదుపాయం తప్పనిసరి అయ్యింది. ఆ తర్వాత.. 2017లో ఐటి సంస్థల్లో మహిళలకు ఆరు నెలల ప్రసూతి సెలవుల చట్టాన్ని తీసుకు రావడానికీ అలుపెరగని శ్రమ చేశా. అంతే కాకుండా ప్రసవం తర్వాత ఉద్యోగినులను వేరే రాష్ట్రానికి బదిలీ చేయడానికి లేకుండా ఈఎస్ఐ చట్టాన్ని కట్టుదిట్టం చేయడంలోనూ నాదే ప్రధాన పాత్ర.. ఇవన్నీ నాకు చాలా సంతోషాన్ని ఇస్తుంటాయి' అంటున్న కుసుమం అక్కడితో ఆగలేదు. ప్రభుత్వేతర పాఠశాలలు. ఇంజినీరింగ్, మెడికల్, నర్సింగ్ కాలేజీ సిబ్బందికీ ఈ తరహా సౌకర్యాలు వచ్చే వరకూ కృషి చేశారు.

మనం ఒక్కరమే, మనతో ఏం అవుతుంది అనుకోకూడదు. ధైర్యంగా రంగంలోకి దిగి పోరాటం మొదలు పెడితే ఫలితం దానంతట అదే వస్తుంది. అంటారీ యోధురాలు. ❑

# మొక్కలు పెంచే ముందు..

కొత్తగా నర్సరీలకు వెళ్లి మొక్కలు కొనేటప్పుడు ఎవరైనా చాలా ఉత్సాహంతో ఉంటారు. అవసరానికి మించి మొక్కలు కొనితెస్తారు. వాటిని ఎలా సాకాలి అనే విషయాలు తెలియకుండా, కనీసం ముందుగా ప్లాన్ చేసుకోకుండా గుడ్డిగా ముందుకు వెళతారు. దాంతో తెచ్చిన వాటికి సరైన పోషణ అందక ఎండిపోతాయి. అందుకే మొక్కలు పెంచేముందు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుంటే సరిపోతుంది.

**పెరిగే మొక్కలను ఎంచుకోండి......** కొత్తగా మొక్కల పెంపకం చేసేవారు పెద్దగా పట్టించుకోక పోయినా పెరిగే మొక్కలను కొని ఇంటికి



తెచ్చుకోవాలి. వాటి బాగోగులు అప్పుడ ప్పుడు చూసుకున్నా సరిపోతుంది. స్నేక్ ప్లాంట్, మనీప్లాంట్ లాంటి మొక్కలయితే వాటి పోషణ మీద శ్రద్ధ పెట్టకపోయినా మొండిగా బతికేస్తాయి.

**సరైన ధర తెలుసుకోండి !** మొక్కలను వెంటనే కొనకుండా చుట్టు పక్కల ఉన్న నర్సరీల్లో కూడా వాకబు చేయండి. దీనివల్ల కొన్ని రోజులు అలస్యంగా అయినా తక్కువ ధరకే మకు కావలసిన మొక్కలు దొరికే అవకాశం ఉంటుంది మొక్క నిచ్చింది అంటే చాలు నర్సరీ నిర్వాహకులు దాని ధర అమాంతం పెంచేస్తారు. మొక్కలైనా సరే మిగతా వాటిలాగే బేరమాడాల్సిందే.

**మొక్కల గురించి అవగాహన !** మొక్కను కొనేటప్పుడే దానికి ఎంత మోతాదులో నీరు, వెలుతురు అవసరం అవుతుందనే విషయం నర్సరీ నిర్వాహకులను అడిగి తెలుసుకోవాలి. కొన్ని రోజులు పెంచాక మొక్క గురించి అన్ని విషయాలు అవగాహన అవుతాయి.

**అనువైన స్థలం కోసం..** మొక్కలు కొనేముందు స్థలాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. పెద్ద మొక్కలు కొని వాటిని ఉంచడానికి ఇంట్లో స్థలం లేకపోతే ఇబ్బందులు తప్పవు. స్థలాన్ని వాటిని పెట్టి చోటును బట్టి మొక్కలను ఎంచుకోవడం ఉత్తమం. ❑

# అయినా.. జిడ్డుగా కనిపిస్తోంటే !



తల స్నానం చేసిన కొద్దిరోజులకు జుట్టు జిడ్డుగా మారడం సహజమే. కానీ కొందరిలో మరుసటి రోజుకే అలా కనిపిస్తుంటుంది. చుండ్రు, వెంట్రుకలు రాలడం అదనం. వీటికేం చేయాలి? నిపుణుల సూచనలిగో..

- కొందరికి తలలో నూనె గ్రంథులు ఎక్కువగా ఉంటాయి. దీంతో త్వరగా మాడు, కురులంతా జిడ్డుగా మారిపోతాయి. ఇంకొన్నిసార్లు చర్మ సమస్యలు కావచ్చు . తలలో విపరీతమైన దురద, పొట్టు రాలడం లాంటివి కనిసిస్తే సెబోరియక్ డెర్మటైటిస్‌గా చెబుతారు. చర్మం ఎర్రబడం, ప్యాచ్‌లుగా ఊడిపోతుంటే ఎగ్జిమా, సొరియాసిస్ అయ్యుండొచ్చు. విపరీతమైన కాలుష్యం, నూనె ఆధారిత షాంపూ, కండిషనర్‌లను వాడుతున్నా ఈ సమస్య ఎదురవుతుంది. ముందు వీటిల్లో ఏదా కారణమో తెలుసుకోండి. చర్మ సమస్యలైతే తగిన చికిత్స తీసుకోవాలి. లేదంటే కొన్ని మార్పులు చేసుకుంటే సరిపోతుంది.
- వారానికి 2-3 సార్లు తప్పక తలస్నానం చేయాలి. బాగా నూనె రాసి, షాంపూ సరిగా చేయకపోయినా ఈ సమస్య కనిపిస్తుంది. జిడ్డు బాగా పడుతోంటే నూనె ఆధారిత షాంపూ, కండిషనర్‌కి దూరంగా ఉండాలి. అలాగే కండిషనర్‌ని మాడు నుంచి కాకుండా కురులకే పరిమితం చేయండి.
- త్వరగా ఆరాలని హెయిర్ డ్రైయర్ ఉపయోగించడం, స్టైలింగ్ పేరుతో స్ట్రెయిటనింగ్ చేయడం వంటివీ జిడ్డుకు కారణాలే. వీటికి వీలైనంత దూరంగా ఉంటే మంచిది. దువ్వెనలు, హెయిర్‌బ్రష్‌లనీ తరచూ శుభ్రం చేసుకోవాలి.
- సహజ పదార్థాలతో చేసిన షాంపూలు లేదా కుంకుడు, శ్రీకాయ వంటివాటిని ఉపయోగించినా ఈ సమస్యలుండవు. లేదూ.. షాంపూతో చేసి, కడిగాక మగ్గు నీటిలో పావుకప్పు యాపిల్ సిడార్ వెనిగర్ కలిపి తలకు పట్టించండి. పదినిమిషాల య్యాక కడిగేస్తే సరి! వీటితోపాటు పెరుగు, టీట్రీఆయిల్, లవంగ నూనె వంటివి తరచూ పెట్టినా జిడ్డూ, దాని కారణంగా వచ్చే చుండ్రు వంటి వాటికి దూరంగా ఉండొచ్చు. ❑

# బ్రెడ్ దహివడ

దహివడ.. పెరుగుతో చేసే ఈ టేస్టీ రెసిపి అంటే చాలా మంది ఇష్టంగా తింటారు. దీనిని ఇంట్లోనే ఎలా టేస్టీగా చేసుకోవాలో తెలుసుకుదాం.



**కావలసిన పదార్థాలు :** • 4 బ్రెడ్ స్లైసెస్ • 3/4 కప్పు నీళ్లు • కొత్తిమీర చట్నీ • తరిగిన పచ్చిమిరపకాయలు •చింతపండు చట్నీ • 1 టీ స్పూన్ పంచదార • వేయించుకున్న జీలకర్రపొడి 1 టీ స్పూన్ కారం •ఉప్పు •1/2 అమ్చూర్ పొడర్ •ఎండు ద్రాక్ష • మజ్జిగ • కొత్తిమీర • 2 ఉడికించిన బంగాళా దుంపలు •నల్ల ఉప్పు

**తయారు చేయు విధానం :** బ్రెడ్ స్లైసెస్‌ని తీసుకుని అంచులను కట్‌చేసి పక్కన పెట్టుకోండి. ఒక గిన్నె తీసుకోని దానిలో బంగాళ దుంపలను మాష్ (మెదిపి) చేయండి. పచ్చిమిరప కాయలు, అమ్చూర్ పౌడర్, ఎండుద్రాక్ష, వేయించుకున్న జీలకర్ర పొడి మరియు ఉప్పువేసి అన్నిటికి బాగా కలిపి ఒక పక్కన ఉంచుకోండి. పెరుగులో పంచదారను బాగా కలపి పెట్టుకోండి. బ్రెడ్ స్లైసెస్‌ని మజ్జిగలో కొంచెం తడిపి పెట్టుకొని అంతకముందు చేసుకున్న మసాలాను ఉండలుగా చేసి బ్రెడ్ మీద పెట్టి బాల్ లారా రోల్ చేసుకోండి. ఫ్రై చేసుకునే ఆన్‌ని వాడండి అందులో కొంచెం నెయ్యిని వేసుకోండి. నెయ్యి వేడెక్కిన తరువాత దానిలో బంగాళా దుంపలు ఫిల్లింగ్ కనిపించే వైపుగా బ్రెడ్ వడని వేసుకోండి. దీనిని మెల్లిగా వేయించడం ఎంతో ముఖ్యమైనది ఇది పిల్లింగ్‌ని బయటకు రానివ్వొద్దు. రెండు వైపులా మీడియం మంటపై వేయించండి. బ్రెడ్ వడలను ప్లేట్‌లోకి తీసుకోని దానిపై తీయటిపెరుగు, ఇంతపండు చట్నీ కొత్తిమీర చట్నీ, వేయించిన జీలకర్ర పొడి, కారం వేసుకున్న తరువాత మళ్లీ కొద్దిగా పెరుగు, నల్లఉప్పు, కొత్తిమీర వేసి బాగా సర్వ్ చేయండి. ❑

## చెలి చిట్కా



బల్లపై పడిన క్యాండిల్ మైనం తొలగాలా? అయితే ఇలా చేసి చూడండి. అది పడిన చోట పేపర్ వేసి దానిపై ఐరన్ బాక్స్‌తో వేడయ్యాక కొద్దిగా రుద్దండి. మైనమంతా కరిగి కాగితానికి అతుక్కుంటుంది. ❑

# దీంతో దంతక్షయానికి చెక్



పళ్లకు సంబంధించిన సమస్యల్లో పాచి ఒకటి. అది పళ్లు పుచ్చి పోవడానికి కారణ మవుతుంది. గ్రీన్ టీ తీసుకోవడం వల్ల దీని బారి నుంచి బయట పడొచ్చు. గ్రీన్ టీలో 'ఎపిగల్లోకాటెజిన్ గాలెట్ ఉంటుంది. ఇది పన్ను పుచ్చిపోవానికి కారణమయ్యే బ్యాక్టీరియాతో విపరీతంగా పోరాడుతుంది. కొన్నికొన్నిసార్లు మనం తీసుకునే ఫుడ్‌లోని చిన్నచిన్న తునకలు పళ్లలో ఇరుక్కుని, బ్యాక్టీరియాగా మారి దంత క్షయానికి కారణమవుతుంది. ఈ విషయం లోనూ గ్రీన్ టీ సాయపడుతుంది. బ్యాక్టీరియాను తగ్గించడంలో గ్రీన్‌టీ మచి రోల్ పోసిస్తుందన్న విషయం పలు అధ్యయనాల్లో రుజువైంది. నోటికి సంబంధించిన సమస్య గొంతు వెనక భాగానికి కూడా పాకుతుంది. అక్కడ బ్యాక్టీరియా పెరిగి నోటి దుర్వాసనకు కారణమవుతుంది. ఆ ప్రదేశాన్ని టూత్ బ్రెష్‌తో కూడా క్లీన్ చేయలేం. దాంతో ఒకసారి అక్కడ బ్యాక్టీరియా చేరాక, దుర్వాసనను దూరం చేయడం కష్టమైన పని దీనికి కూడాగ్రీన్ టీ ఉపయోగపడుతుంది. గ్రీన్ టీలోని పాలీ ఫెనాల్స్ ఈ బ్యాక్టీరి యాను అడ్డుకోవడంలో సాయపడుతుంది. ❑

# నరుడే నారాయణుడు

**84 లక్షల జీవుల్లో** కేవలం మనిషికి మాత్రమే తన స్పందనను నోటి ద్వారా తెలుయపర్చగలడు. మూగ జీవాలు ఎంతో వేదనకు గురయినా అవి వాటి బాధను నోటితో వ్యక్తపరచలేవు. అలాగే సుఖాన్నయినా, సంతోషాన్నయినా అవి ఆటలో వ్యక్తీకరించలేవు. కానీ మనిషి మాత్రమే తన బాధనుకానీ, సంతోషాన్ని కానీ మాటతో తన మాటలతో ఇతరులకు చెప్ప గలుగతాయి. బయటకు వ్యక్తీకరించి, ఆలోచించి తనకు యిష్టం కల్గించేదా లేదా తన బాధను మాత్రమే మిగిల్చేది అయితే ఆ విషయాన్ని తననుంచి దూరం చేసుకోగలడు. ఇంత వివేచన ఉన్న జన్మ మాత్రం సర్వప్రాణికోటలో మనుష్య జన్మాకే ఉండి. కనుక తన వివేచనతో తన ఆలోచనలతో ఉన్నతుడుగా ఎదగడానికి ప్రయత్నం చేస్తే నరుడు నారాయణుడు కాగలుగుతాడని ఎన్నో పురాణాలు చెప్తున్నాయి. నారాయణుడు అనే భగవంతుడు ఎక్కడోలేడని, ప్రతి మనిషిలోను చైతన్యరూపంలో కన్పిస్తూ ఉంటాడని అందుకే మరోమనిషికి సహాయం చేయడమంటే మానవసేవ చేస్తేనే అది మాధవ సేవగా మారుతుందని అంటారు. మానవసేవ అంటే కేవలంతోటి మనుష్యులకే కాదు తోటి ప్రాణులందరికి సేవచేయడం అనేది ముఖ్యం. ఈ సేవద్వారానే మనిషికి ఆనందం వస్తుంది. ఇది నిర్వచించలేని ఆనందం. ఇంద్రియాలవల్ల ఇచ్చే ఆనందం కేవలం అప్తకాలమే ఉంటుంది. కానీ ఇతర ప్రాణులకు సేవ చేసినప్పుడు వచ్చే ఆనందం గుర్తుకు వచ్చినప్పుడల్లా మనస్సును ఆహ్లాదపరుస్తుంది. కనుక శాశ్వతమయిన ఆనందాన్ని మనిషి కోరు కోవాలికానీ తాత్కాలిక సంతోషాలకు సమయాన్ని వెచ్చించ కూడదు. జీవితం అన్నాక సుఖాన్ని ఆహ్వానించిన వారిమవుతాం. దుఃఖం వచ్చినపుడు కూడా కుంగి పోకుండా దేనివల్ల ఈ దుఃఖం సంప్రాప్తమైందో ఆలోచించి ఆ దుఃఖకర మయిన సంఘటనకు కారణమేమిటో కనుక్కొని తిరిగి ఆ సంఘటన పునరావృతం కాకుండా చూసుకుంటే దుఃఖం కల్గించే బాధను కూడా దూరం చేసుకోవచ్చు. ఇక్కడ ఆనందం లేక సంతోషం నాకు కావాలనుకోవడం కూడా పొరపాటనిపిస్తుంది. మనిషి ఒంటరి జీవి కాదు. కనుక సంతోషం కూడా నలుగురికి అందాలనుకోవాలి. నలుగురూ సంతోషిస్తున్నప్పుడు మాత్రమే ఏ మనిషియినా తన యొక్క సంతోషాన్ని వెలువరించగల్గుతాడు. అందరూ దుఃఖితులై ఉన్నప్పుడు తనలో అపారమయిన ఆనందం కలిగినా దాన్ని వ్యక్తీకరించేందుకు పరిస్థితులు సహకరించవు. పైగా ఒకవేళ ఆ సమయంలో ఆనందాని వ్యక్త పరిచినా నలుగురు అవహేళన చేస్తారు. కనుక సంతోషమనేది మనకు మాత్రమే రావాలి అనుకోకూడదు. నల్గురూ ఆనందం కావచ్చు. ఇక్కడ కూడా నలుగు బాగుం డాలన్న సత్యాన్ని బోధిస్తుంది కాలం కనుక తోటి ప్రాణికి సేవచేసి దానిద్వార సంతోషం పొందగలిగితే దాన్ని మించిన ఆనందం, సంతోషం మరొకటి ఉండవు అని చెప్పవచ్చు. ❑

ఆధ్యాత్మికం

# కొట్టి.. చెబుతున్నారా?

తోటి పిల్లల్ని కొడుతున్నాడని కొడుకు పై టీచర్ రోజూ ఫిర్యాదు చేస్తోంటే తల్లికి భయమేస్తూ ఉంటుంది. కావాల్సింది కొనివ్వకపోతే చేతిలోని వస్తువుతో తనను గాయపరిచే కూతుర్ని ఎలా మార్చాలో తెలియడంలేదు తల్లికి. పిల్లల్లో ఇలా హింసాత్మక ధోరణి కనిపిస్తే, చిన్నప్పుడే దాన్ని దూరం చేయాలంటున్నారు నిపుణులు.



చిన్నారులకు కోపం వచ్చినప్పుడు కొన్నిసార్లు ఎదుటివారిని గాయపరుస్తుంటారు. వారెదుట పెద్దవాళ్లు లేదా తోటివాళ్లు ఇలా ప్రవర్తించడం చూసినా.. దాన్ని పిల్లలు నేర్చుకుంటారు. సహ విద్యార్థులు లేదా స్నేహితులపై పిల్లలు చేయి చేసుకున్నప్పుడు అందరెదుట తనపై తీవ్ర కోపాన్ని ప్రదర్శించకూడదు. అలాగని వాళ్లెదుట తల్లిదండ్రులు తమను తాము నిందించుకోకూడదు. మా పెంపకం సరిగ్గా లేదేమో అని.. ఆత్మన్యూనతగా ప్రవర్తించ కూడదు. ఇలాచేస్తే పిల్లలపై అది మరింత చెడు ప్రభావాన్ని కలిగిస్తుంది. తన ప్రవర్తన సరైనది కాదని సున్నితంగా నచ్చజెప్పి, ఎదుటి వారికి సారీ చెప్పించాలి. వారితో స్నేహం చేయడానికి ప్రయత్నించమని చెప్పాలి.

**ఆలోచించి...** పిల్లల ప్రవర్తన గురించి ఆవేశంతో కాకుండా, ప్రశాంతంగా ఆలోచించాలి. వారి మనసులో ఎన్నో ఒత్తిళ్లుంటాయి. దాంతో అనాలోచితంగా అప్పటికప్పుడు అలా ప్రవర్తించే అవకాశం కూడా ఉండొచ్చు. అది శాశ్వతమైన హింసాత్మక ధోరణి కాకపోవచ్చు. ముందుగా చేస్తోంటే మాత్రం వారిని ఖండించి, తప్పు అని చెప్పాలి. లేదంటే ఇది అలవాటుగా మారి, కొనసాగించే ప్రమాదం ఉంది.

**నైపుణ్యాలు...** భావోద్వేగాలను నియంత్రించుకోలేకపోయినప్పుడు చిన్నారుల్లో ఈ రకమైన ప్రవర్తన కనిపిస్తుంది. తనకు కావాల్సింది దక్కడం లేదనే కోపంతో కూడా హింసాత్మక ధోరణితో సాధించాలనుకుంటారు. వారిని భయపెట్టి ఆ అలవాటును మాన్పించడానికి ప్రయత్నించడం లేదా దండించడం వంటివి చేస్తే ఈ లక్షణం మరింత పెరిగే ప్రమాదం ఉంది. వాళ్లతో ప్రశాంతంగా మాట్లాడాలి. కోపోద్రేకాలను నియంత్రించుకొనే నైపుణ్యాలను అలవరచాలి. తల్లిదండ్రులు, తోబుట్టువులు, స్నేహితులు, సహ విద్యార్థులను గౌరవించడం నేర్పాలి. పిల్లలెదుట పెద్దవాళ్లు కూడా ఈ రకమైన ప్రవర్తన ప్రదర్శించకూడదు. ఇంటి సమస్యలను సానుకూల ధోరణిలో పరిష్కరిస్తూ, నిత్యం ప్రశాంతంగా వ్యవహరాంచే తల్లిదండ్రులే పిల్లలకు గురువులు. వారినే స్ఫూర్తిగా తీసుకొంటారు.. అనుసరిస్తారు. ❑



# ఐపిఎల్‌కోసం ఏడుగురిని వదిలేసిన సీఎస్కే

**చెన్నై:** ఐపిఎల్ వేలానికి ముందు చెన్నైసూపర్‌కింగ్స్ ముగ్గురు ఓవర్సీస్ ఆటగాళ్లతోపాటు నలుగురు దేశీయ ఆటగాళ్లను విడుదలచేసింది. చాలా ఏళ్లుగా చెన్నైజట్టులోభాగంగా ఉన్న ఐపిఎల్‌లో లీడింగ్ వికెట్ టేకర్ అయిన వెస్టిండీస్ ఆల్‌రౌండర్ డ్వేన్‌బ్రావోను వేలంలోకి వదిలేసిన సిఎస్కే ఆడమ్‌మిల్నే, ఇంగ్లీష్ బౌలర్ క్రిస్ జోర్డాన్‌లనుసైతం వదిలేసింది. దేశీయ ఆటగాళ్లు జగదీషన్, సిహరినిషాంత్, కెభగత్‌వర్మ, కెఎం ఆసిఫ్‌లను చెన్నై విడుదలచేయగా టీమిండియా క్రికెటర్ రాబిన్ ఊతప్ప రిటైర్ అయ్యాడు.

గతసీజన్‌లో కెప్టెన్‌గా నియమితుడయి తర్వాత మళ్లీ ధోనీకే నాయకత్వ పగ్గాలు వదిలేసిన రవీంద్రజడేజాను కూడా సిఎస్కే విడుదల చేస్తుందని భావించగా సిఎస్కే రిటైన్‌చేసుకుంది.

ఆతడితోపాటు కెప్టెన్‌ధోనీ తెలుగు క్రికెటర్ అంబటి రాంబాబు, రుతురాజ్ గైక్వాడ్, మొయిన్ ఆలీ, దీపక్ చాహర్, మిచెల్‌శాంటర్న్, శివమ్‌దూబే, డేవాన్ కాన్వే, డ్వెయిన్‌ప్రిటోరియస్ మహీష్ తీక్షణ, ప్రశాంత్ సోలంకి, ముఖేష్ చౌదరి, సిమ్రజీత్‌సింగ్, తుషార్‌దేశ్‌పాండే, రాజ్‌వర్ధన్ మంగర్‌కేకర్, మతీష పతీరన, సుభరన్షసేనాపతిని చెన్నైసూపర్‌కింగ్స్ రిటైన్‌చేసుకుంది. ఏడుగురు క్రికెటర్లను వదిలేసాక చెన్నై పర్సులో 20.45కోట్లు ఉన్నాయి. అంతకుముందు సామ్‌కర్రన్ చెన్నై తరపున ఆడగా ఐపిఎల్ 2021లో గాయం కారణంగా వదిలేసాడు. ఈ సారి ఆతడిని సిఎస్కే దక్కించుకుంటుందని భావించారు.

అయితే ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ క్రికెటర్‌ను దక్కించుకోడం సిస్కేకు కష్టంగా మారుతోంది. ఇక ఐపిఎల్ 2023కి కెప్టెన్‌గా ధోనీ వ్యవహరిస్తాడని సిఎస్కే వెల్లడించింది. తర్వాత టి20ల్లో టీమిండియా బాధ్యతలను ధోనీకి బిసిసిఐ అప్పగిస్తుందని ప్రచారం జరుగుతోంది.

# బిసిసిఐకి ఎంఎస్‌ధోనీ సేవలు!

## టి20 ఫార్మాట్‌కు వాడుకోవాలని పెద్దల యోచన




**న్యూఢిల్లీ:** ఐసిసిట్రోఫీకోసం భారత్ సుదీర్ఘ నిరీక్షణ కొనసాగుతోంది. చివరిసారిగా ధోనీ నాయకత్వంలో 2013లో ఐసిసి చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన భారత్ ఆ తర్వాత మళ్లీ విజేతగా రాలేదు. 2014 టి20 ప్రపంచఫైనల్‌లోఓడిన భారత్ 2015 వన్డే వరల్డ్‌కప్, 2016 టి20 వరల్డ్‌కప్‌లలో సెమీస్ చేరినా ఫలితం లేకపోయింది. 2017లో ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లోఓడిన టీమిండియా 2019 వన్డే వరల్డ్‌కప్‌లో సెమీస్‌తో సరిపెట్టుకుంది. 2021లో వరల్డ్‌టెస్ట్‌ఛాంపియన్‌ఫైనల్‌లో ఓడినభారత్ ఈ ఏడాది టి20 వరల్డ్‌కప్‌లో సెమీస్‌లో ఇంటిదారిపట్టింది. అత్యంత దారుణంగా పది వికెట్లతేడాతో భారత్ ఓటమి చవిచూసింది. ఈ ఓటమిని సీరియస్‌గా భావిస్తున్న బిసిసిఐ టి20 జట్లలో జట్టు కూర్పు, ఆటగాళ్ల ఎంపికపరంగా ధోనీ సాయం తీసుకుంటుందని తెలుస్తోంది. భారత క్రికెట్‌లో ధోనీకి దీర్ఘకాలిక బాధ్యతలను అప్పగించాలని బిసిసిఐ భావిస్తోంది. మూడు ఫార్మాట్లలోను జట్టుబాధ్యతలను చూడటం హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌కు కష్టం అవుతోంది. కోచింగ్ బాధ్యతలను విభజించేందుకు బిసిసిఐ నిర్ణయించింది. టి20 ఫార్మాట్‌లో ధోనీ సేవలను వాడుకోవాలనియోచిస్తోంది. భారతక్రికెట్‌ప్రమాణాలను మెరుగుపరచ్చడంకోసం ధోనీ స్కిల్స్‌ను వాడుకోవాలని బిసిసిఐ భావిస్తోందని క్రికెట్ వర్గాల్లో కూడా ప్రచారం ఉంది. టి20 క్రికెట్ డైరెక్టర్‌గా ధోనీకి బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

ఈ ఏడాది టి20 ప్రపంచకప్ సమయంలో బిసిసిఐధోనీని మెంటార్‌గా నియమించింది. తాత్కాలికమే కావడంతో పెద్దఫలితం రాలేదు. యుఎఇలో జరిగిన టి20 ప్రపంచకప్‌లో భారత్ తొలిరౌండ్‌లోనే ఇంటిముఖంపట్టింది. దీనితో టి20జట్టును తీర్చిదిద్దడంలో ధోనీకి పెద్దబాధ్యతలే ఇవ్వాలని బిసిసిఐ యోచిస్తోంది. ఐపిఎల్ 2023తర్వాత ధోనీ క్రికెట్‌నుంచి పూర్తిగా రిటైరన అయ్యే అవకాశం ఉంది. ధోనీ అనుభవాన్ని సవ్యరీతిలో వాడుకోవాలని నిర్ణయించింది. టి20 బాధ్యతలను బిసిసిఐ ధోనీకి అప్పగిస్తే ఆఫార్మాట్‌కోసం ఆతడు ప్రత్యేకంగా ఆటగాళ్లను తీర్చిదిద్దే అవకాశం ఉంది. నవంబరు చివరివారంలో జరిగే బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్ భేటీలో ఈ నిర్ణయం తీసుకుంటారని అంచనా.




## భారత్ సిరీస్‌కు ఇద్దరిని తప్పించిన న్యూజిలాండ్

**వెల్లింగ్టన్:** టి20 ప్రపంచకప్‌లో సెమీస్‌లోనే ఓటమి పాలయిన న్యూజిలాండ్ భారత్‌తో టి20 సిరీస్‌కోసం కొత్తజట్టును ప్రకటించింది.సీనియర్ బైలర్‌ట్రెంట్ బౌల్ట్‌తోపాటు మార్టిన్‌గుప్తిల్‌ను సైతం టీమిండియాతో సిరీస్‌కు పక్కనపెట్టింది. ఆగస్టులో బౌల్ట్ న్యూజిలాండ్‌క్రికెట్‌తోసెంట్రల్ కాంట్రాక్టునుంచి తప్పుకున్నాడు. కుటుంబంతో ఎక్కువ సమయంకోసం ఆతడు తప్పుకుంటున్నట్లు వెల్లడించాడు. భారత్‌లోసిరీస్‌కోసం న్యూజిలాండ్‌బోర్డు ఆతడిని ఎంపికచేయలేదు. గుప్తిల్ భవిష్యత్తుపైనా అనుమానాలున్నాయి. టి20 ప్రపంచకప్‌లో ఉన్నప్పటికీ ఒక్కమ్యాచ్‌లోనూ ఆడే అవకాశం రాలేదు. ఆతడికి బదులు ఫిన్ ఆలెన్‌కు న్యూజిలాండ్ పాధాన్యం ఇచ్చింది. సెంట్రల్ లేదా డొమెస్టిక్‌కాంట్రాక్టులు ఉన్న ఆటగాళ్లకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు కివీస్‌కోచ్ గ్యారీ స్టీడ్‌తెలిపాడు. వచ్చే ఏడాదిజరిగే వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని ఇతరులకు కూడా ఛాన్స్ ఇవ్వాలని చూస్తున్నట్లు తెలిపాడు. భారత్‌సిరీస్‌కు ఎంపికచేయనంతమాత్రాన గుప్తిల్ కెరీర్‌ముగిసినట్లు కాదన్నాడు. వన్డేసిరీస్‌కోసం కివీస్ సెలక్టర్లు ఫాస్ట్‌బౌలర్లు ఆడమ్ మిల్నేను ఎంపికచేసారు. గాయాలతో కైల్ జెమీసన్, బెన్‌సీర్స్‌ను ఎంపికచేయలేదు. త్వరలో పెళ్లిపీటలెక్కుతున్న జిమ్మీనీషమ్ భారత్‌తోమూడో వన్డేకు దూరం అవుతాడు. ఆస్థానంలో ఆల్‌రౌండర్ హెన్రీ నికోల్స్‌ను చివరి వన్డేకు ఎంపికచేసారు. టి20 జట్టులో కేనేవిలియమ్సన్‌తోపాటు ఫిన్ అలెన్, మిచెల్‌బ్రాస్‌వెల్, డేవాన్ కాన్వే, లాకీ పెర్గుసన్, డారెల్ మిచెల్, ఆడమ్ మిల్నే,జిమ్మీనీషమ్, గ్లెన్‌ఫిలిప్స్, మిచెల్ శాంట్నర్, టిమ్‌సౌథీ, ఇష్ సోధీ, బ్లెయిర్ టిక్నర్‌లు ఉంటారు. ఇక వన్డే జట్టులో ఈజట్టులో ఉన్నవారికితోడు టామ్ లాథమ్, మ్యాథ్ హెన్రీలను ఎంపికచేసింది.

## టీమ్‌కెప్టెన్‌ను వేలానికి రిలీజ్‌చేసిన సన్‌రైజర్స్

**ముంబయి:** ఐపిఎల్ 2023 వేలానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ తన కెప్టెన్ కేన్ విలియమ్సన్‌ను ఫ్రాంచైజీ వేలంలోకి వదిలేసింది. కేన్‌తోపాటు గత ఐసపిఎల్ మెగా వేలంలో భారీ ధరకు కొనుగోలుచేసిన వెస్టిండీస్ హిట్టర్ నికోలస్ పూరన్, రొమేరియో షెపర్డ్‌ను కూడా సన్‌రైజర్స్ వదిలేసింది. విలియమ్సన్ న్యూజిలాండ్ కెప్టెన్ కాగా పూరన్ వెస్టిండీస్ కెప్టెన్. గత ఐపిఎల్ వేలానికిముందు సన్‌రైజర్స్ రూ.14 కోట్లకు కేన్‌ను రిటైన్‌చేసుకుంది.

ఐపిఎల్ మెగా వేలానికి ముందు మాజీ కెప్టెన్ అనేక సీజన్లలో సన్‌రైజర్స్ బ్యాటింగ్ విభాగానికి వెన్నెముకగా నిలిచిన డేవిడ్ వార్నర్‌ఱు మేనేజ్‌మెంట్ విడుదలచేసింది. వార్నర్‌ఫామ్‌లో లేకపోవడంతో ఐపిఎల్ 2021 సెకాండాఫ్‌లో ఫ్రాంచైజీ ఆతడిని బెంచ్‌కే పరిమితంచేసింది. వార్నర్‌ను వేలానికి విడుదలచేసి ఆతడిప్లేస్‌లో విలియమ్సన్‌ను కెప్టెన్‌గా ఎంపికచేసింది.రషీద్‌ఖాన్‌ను కూడా సన్‌రైజర్స్ విడుదలచేసింది. వార్నర్‌స్థానంలో నికొలస్‌పూరన్‌ను రూ.10.75 కోట్లభారీ ధరకు, షెపర్డ్‌ను రూ.7.75కోట్లకు కొనుగోలుచేసింది.

అయితే వార్నర్‌ను ఢిల్లీ కేపిటల్స్ కేవలం 6.25 కోట్లకే దక్కించుకుంది. అయితే కెప్టెన్ విలియమ్సన్ అంత టచ్‌లో లేడు. కెప్టెన్‌గా రాణించలేదు. టి20 కప్‌లో కూడా దూకుడు లేదు. దీనితో విలియమ్సన్ ఆటతీరుపై సన్‌రైజర్స్ సందేహాలు వ్యక్తంచేస్తూ ఆతడిని వేలంలోకి రిలీజ్‌చేసేసింది.




# ఐపిఎల్‌నుంచి రిటైర్ కానున్న కీరన్‌పోలార్డ్

## ముంబయి ఇండియన్స్‌తో చర్చిస్తానంటున్న కరీబియన్‌క్రికెటర్

**ముంబయి:** ఐపిఎల్ 2023 మినీవేలానికి ముందు అవసరం లేని ఆటగాళ్లను రిలీజ్‌చేసేందుకుఫ్రాంఛైజీలు కసరత్తులు ప్రారంభించాయి. కెకెఆర్ లాంటి ఫ్రాంచైజీలు ఇప్పటికే ట్రేడ్‌విధానంలో శార్థూల్‌ఠాకూర్‌సహా ముగ్గురు కీలక ఆటగాళ్లను కొనుగోలుచేసింది. ముంబయి ఇండియన్స్ తమ కీలక ఆటగాడు కీరన్‌పోలార్డ్‌ను రిలీజ్‌చేయాలనిచూస్తోంది అంతకుముందు పోలార్డ్ ఐపిఎల్‌కు రిటైర్మెట్‌ప్రకటించాడు. ముంబయి ఇండియన్స్‌తో చర్చించాక తాను రిటైర్ అవ్వాలనుకుంటున్నట్లు చెప్పాడు. తాను ఎప్పటికీ ముంబయి ఇండియన్స్ ఆటగాడినేనని ఎప్పటికీ మరోజట్టులోకి వెళ్లి ముంబయి జట్టుపై ఆడబోనని కరీబియన్ క్రికెటర్ ఉద్వేగంగా సోషల్‌మీడియాలోపోస్టులుపెట్టాడు. ఐపిఎల్‌లో ముంబైజట్టు బ్యాటింగ్‌కోచ్‌గా యుఎఇలీగ్‌లో ఎంఐ ఎమిరేట్స్‌లో ఆటగాడిగా బాధ్యతలుస్వీకరించేందుకు అంగీకరించానని వెస్టిండీస్‌క్రికెటర్ తెలిపాడు. ఆటగాడినుంచి కోచ్‌గా మారబోతున్న తాను కొత్తప్రయాణంకోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపాడు. ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్ జట్టుకు 13 సీజన్లపాటు పనిచేయడం ఎంతో గర్వంగా ఉందన్నాడు. కీరన్‌పోలార్డ్‌ను ముంబయి ఇండియన్స్ గత సీజన్‌కుముందునిర్వహించిన వేలంలో రూ.6 కోట్లకు రిటైన్‌చేసుకుంది. ఐపిఎల్ 2022 సీజన్‌లో 11 మ్యాచ్‌లు ఆడిన పొలార్డ్ 144 పరుగులుమాత్రమేచేసాడు. పోలార్డ్‌తో గ్రౌండ్‌లోను వెలుపలా కూడా తమకు ఎంతో అనుబంధం ఉందని నీతా అంబాని అన్నారు. ముంబయి ఇండియన్స్ ఐదు టైటిళ్లు గెలవడంలో ఛాంపియన్స్ లీగ్‌ట్రోఫీలు గెలవడంలో ఆతడు కీలకపాత్రపోషించాడు. ఫీల్డ్‌లో ముంబై తరపున ఆతడి మ్యాచజిక్ మిస్సవుతామన్న ఆమె ఆతడు ఎంఐ ఎమిరేట్స్ తరపున కొనసాడం ముంబయి ఇండియన్స్‌కు బ్యాటింగ్‌కోచ్‌గా రావడం ఆనందంగా ఉందన్నారు. 2010నుంచి ముంబయి ఇండియన్స్‌లో పోలార్డ్‌కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

# రిఫండ్లపై ఎయిరిండియాకు అమెరికా షాక్


**వాషింగ్టన్, నవంబరు 15:** కరోనా సమయంలో రద్దైన విమానాలకు సంబంధించిన టిక్కెట్ రిఫండ్ల విషయంలో భారత్‌కు చెందిన దిగ్గజ విమానయాన సంస్థ ఎయిరిండియాపై అగ్రరాజ్యం అమెరికా అసహనం వ్యక్తం చేసింది. 121.5 మిలియన్ డాలర్లు అంటే రూ.988 కోట్లు రిఫండ్లతో పాటు చెల్లింపు ఆలస్యానికి గానూ 1.4 మిలియన్ డాలర్ల అంటే రూ.11 కోట్లు జరిమానా కట్టాలంటూ ఎయిరిండియాను ఆదేశించింది. సాధారణంగా అమెరికా రవాణా విభాగ రిఫండ్ పాలసీ, ఎయిరిండియా విధానాలకు భిన్నంగా ఉంటుంది. ఎయిర్‌లైన్లు తమ విమానాలను రద్దు చేయడం లేదా విమాన సమయాల్లో మార్పులు చేసినప్పుడు, ప్రయాణికుల టిక్కెట్లను చట్టబద్ధంగా రీఫండ్ చేయాల్సి ఉంటుంది.



అంతాకాకుండా, ఓచర్ల రూపంలో ఇవ్వడానికి వీలుండదు. కరోనా మహమ్మారి సమయంలో అమెరికాకు వెళ్లివచ్చే పలు విమానాలను ఎయిరిండియా రద్దు చేసింది. దీంతో ఆ విమాన టిక్కెట్ల రిఫండ్ విషయమై ప్రయాణికులు అమెరికా రవాణా విభాగానికి ఫిర్యాదులు చేశారు. దీంతో ఆ ఫిర్యాదులను పరిష్కరించి రీఫండ్లు ఇవ్వాలని అగ్రరాజ్య అధికారులు విమానయాన సంస్థను కోరారు. అప్పటికి ఎయిరిండియా ఇంకా టాటా చేతుల్లోకి వెళ్లలేదు. అయితే ఈ రిఫండ్ల విషయంలో ఎయిరిండియా అలసత్వం ప్రదర్శించిందని అమెరికా అధికారులు ఆరోపించారు. రిఫండ్ ఫిర్యాదుల్లో సగం ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆ సంస్థ 100 రోజుల కుపైగా సమయం తీసుకుందని దర్యాప్తులో తేలింది. అంతే కాకుండా ఆ ప్రక్రియకు సంబంధించిన ఎలాంటి సమాచారాన్ని ఎయిరిండియా అప్‌డేట్ చేయలేదని సమాచారం. ప్రయాణికులకు చెల్లించాల్సిన రిఫండ్ల మొత్తం 121.5 మిలియన్ డాలర్లతో పాటు 1.4 మిలియన్ డాలర్ల జరిమానా కట్టాలని ఎయిరిండియాను ఆదేశించింది.

# 9 బ్యాంకులకు ఆర్‌బిఐ రూ.12 లక్షలు ఫైన్

**న్యూఢిల్లీ, నవంబరు 15:** దేశవ్యాప్తంగా ఉన్న అన్ని బ్యాంకులను రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎల్లప్పుడూ ఒక కన్ను వేసి ఉంచుతుంది. నిబంధనలు పాటించని బ్యాంకులపై కొరడా ఝుళిపిస్తోంది. ఆ బ్యాంకుపై వెంటనే చర్య తీసుకుంటోంది. ఈ సారి 9 బ్యాంకులపై ఆర్‌బిఐ కఠిన చర్యలు తీసుకుంది. వివిధ బ్యాంకింగ్ నిబంధలను ఉల్లంఘించినందుకు గానూ 9 సహకార బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా సుమారు రూ.12 లక్షల వరకు జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ విడుదల చేసిన ప్రత్యేక ప్రకటనల్లో పేర్కొంది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా బెర్హంపుర్ సహకారి అర్బన్ బ్యాంకుపై రూ.3.10 లక్షలు, మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ జనతా సహకరి బ్యాంకుపై రూ.2.5 లక్షలు, గుజరాత్‌లోని శాంత్రంపూర్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌పై రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఇది కాకుండా జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు పర్యాడిట్, మధ్యప్రదేశ్, జంషెడ్‌పూర్ అర్బన్ కో-ఆపరేటివ్





బ్యాంకు లిమిటెడ్, జార్ఖండ్ మరియు రేణుకా నాగ్రిక్ సహకరి బ్యాంకు, ఛత్తీస్‌గఢ్‌లు ఒక్కొక్కరికి లక్ష రూపాయల జరిమానా విధించింది. దీనితో పాటు మధ్యప్రదేశ్‌లోని కృష్ణా మర్కంటైల్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, ఒడిశాలోని కేంద్రపారా అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌లకు ఒక్కొక్కరికి రూ.50వేలు జరిమానా విధించబడింది. దీంతోపాటు గుజరాత్‌లోని నవనగర్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌కు రూ.25వేలు జరిమానా విధించింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నుంచి దాదాపు చివరి అరగంట వరకు తీవ్ర ఒడుదుడుకుల్లో కొనసాగిన సూచీలు ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో ఇంట్రాడే గరిష్టాల వద్ద ముగిశాయి. గత వారపు భారీ లాభాల నేపథ్యంలో కొనసాగిన లాభాల స్వీకరణకు ఇన్వెస్టర్లు స్వస్తిపలికి చివరికి కొనుగోళ్లవైపు మళ్లారు. సెన్సెక్స్ చివరికి 248.84 పాయింట్లు పెరిగి 61,872.99 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 74.25 పాయింట్లు పెరిగి 18,403.40 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, డాక్టర్‌రెడ్డీస్, ఏసియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంకు టైటాన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, టాటా స్టీల్, కోటక్ మహీంద్రా బ్యాంకు, టిసిఎస్, హిందుస్థాన్ యూనిలీవర్, మారుతి సుజుకీ వంటి షేర్లు నష్టపోయాయి. ఉజ్జీవన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ షేరు 6శాతానికిపైగా పెరిగి రూ.295.35 పాయింట్లు పెరిగి యేడాది గరిష్టానికి చేరింది. గత ఐదు నెలల్లో ఈ షేరు 100 శాతం పెరిగింది. ఈ యేడాది రెండో త్రైమాసికంలో అపోలో టైర్స్ ఆదాయం, ఎబిటాలో రెండంకెల వృద్ధి నమోదైంది. దీంతో కంపెనీ షేరు ఈ రోజు 4.43 శాతం పెరిగి రూ.298 వద్ద స్థిరపడింది. ఎన్‌డిటివిలో 26శాతం అదనపు వాటా కొనుగోలుకు అదానీ గ్రూప్ ప్రకటించిన ఓపెన్ ఆఫర్‌కు సెబి ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఎన్‌డిటివి షేరు మంగళవారం 4.99శాతం పెరిగి అప్పర్ సర్క్యూట్‌ని తాకి రూ.383.05 వద్ద స్థిరపడింది.

# పేటిఎం సక్సెస్ స్టోరీ షురూ: విజయ్ శేఖర్

**ముంబై, నవంబరు 15:** దేశీయ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు పేటిఎం షేర్ల విషయంలో లాభాల కంటే నష్టాలనే ఎక్కువగా చవిచూశారు. వరుసగా అనేక త్రైమాసికాలుగా నష్టాలను చవిచూస్తున్న పేటిఎం స్థిరమైన క్షీణతను మాత్రమే చూస్తోంది. గత సంవత్సరం నవంబరులో ఐపిఒగా మార్కెట్లోకి రూ.2080-2150 ధరకు స్టాక్ ఇష్యూఅయింది. మంగళవారం పేటిఎం షేర్లు స్వల్పంగా నష్టపోయి రూ.629.65 వద్ద ట్రేడయింది. అయితే ఈ స్టాక్ సోమవారం ఎన్‌ఎస్‌ఇలో 1.04శాతం పెరిగి రూ.638.55 వద్ద ముగిసింది. యేడాది గరిష్ట ధర రూ.1,955 వద్ద ఉండగా, యేడాది కనిష్ట ధర రూ.510.05గా ఉంది. ఈ యేడాది ఇప్పటి వరకు షేరు ధర రూ.51.17శాతం పడిపోయింది. గత 3 నెలల్లో 18.87శాతం క్షీణించగా, ఒక నెల కాలంలో 6.27శాతం క్షీణతను చూసింది. ఇదిలా ఉండగా, కంపెనీ పెట్టుబడిదారులకు లాభదాయకంగా ఉందని పేటిఎం చైర్మన్ విజయ్ శేఖర్ శర్మ తెలిపారు. కంపెనీకి ప్రస్తుతం తగినంత నగదు నిల్వలు కూడా ఉన్నాయని స్పష్టం చేశారు. కంపెనీ లాభదాయకత, స్కేలబిలిటీ, ఆర్థిక సేవల్లో తన ప్రయాణాన్ని ప్రారంభించిందని శర్మ అన్నారు. దీనిపై తాను ఉత్సాహంగా ఉన్నానని ఆయన వెల్లడించారు. ఇటీవలి త్రైమాసికాల్లో స్థిరంగా బలమైన ఆపరేటింగ్ పరపతి, ఎబిటా నష్టాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పుడు లాభదాయకమైన కంపెనీగా అవతరించే దశకు చేరుకుందని స్పష్టం చేశారు. వచ్చే యేడాది కంపెనీ ప్రయాణం సానుకూలంగా ఉంటుందని తాను భావిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. పేటిఎం గతవారం తన రెండవ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను విడుదల చేసింది. ఇందులో తన ఏకీకృత నికర నష్టాన్ని రూ.571 కోట్లుగా వెల్లడించింది. జూన్ త్రైమాసికంలోనూ రూ.644.4 కోట్ల నష్టాన్ని చవిచూసింది. కంపెనీ ఆదాయం గతేడాది కంటే 76శాతం పెరిగి రూ.1914 కోట్లకు చేరుకుంది. ఈక్రమంలో నష్టాలు క్రమంగా తగ్గించుకుంటూ కంపెనీ లాభాల్లోకి వెళుతోంది. పేటిఎం క్రెడిట్ మార్కెట్ల మంచి అభివృద్ధి జరుగుతోందని, దాని భవిష్యత్తుపై తనకు నమ్మకం ఉందని శర్మ వెల్లడించారు.




డిజిటలైజేషన్ వేగం పుంజుకోవడం కంపెనీకి కలిసొచ్చే అంశంగా ఉంది. ప్రస్తుతం క్రమంగా తగ్గుతున్న కంపెనీ నష్టాలు అనేక మంది ఇన్వెస్టర్లలో ఆసక్తి పెరుగుతోంది. రానున్న కాలంలో కంపెనీ లాభాల బాట పడుతుందని పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరుగుతోంది. తదనుగుణంగా కంపెనీ తన కార్యకలాపాలను నిరంతరం మెరుగుపరుస్తోందని శర్మ చెప్పారు.

# వాణిజ్యం

## మస్క్‌తో వాదనకు దిగిన ఇంజినీర్ ఔట్

**వాషింగ్టన్, నవంబరు 15:** తాను ఏం చేసినా ట్విట్టర్ ఉద్యోగులు తనను ఎదురు ప్రశ్నించకూడదని ఆ సంస్థ అధినేత ఎలాన్ మస్క్ భావిస్తున్నారు. తనకు ఎదురు మాట్లాడితే ట్విట్టర్లో ఉద్యోగం కోల్పోవాల్సిందే అని స్పష్టం చేస్తున్నారు. ట్విట్టర్‌ను హస్తగతం చేసుకున్న వెంటనే సంస్థలో పలువురు కీలక వ్యక్తులను తొలగించిన ఆయన తాజాగా ఓ ప్రముఖ ఇంజినీర్‌పై వేటు వేశారు. ట్విట్టర్‌లో తనతో వాదించిన ఇంజినీర్ ఎరిక్ ఫ్రోన్‌హోఫర్‌ను తొలగించినట్లు మస్క్ ప్రకటించారు. ముందుగా పలువురిపై మస్క్ వేటు వేసిన జాబితాలో ఎరిక్ లేడు. కానీ ట్విట్టర్‌లో మస్క్‌తో వాదించినందుకు అతను ఉద్యోగాన్ని కోల్పోవాల్సి వచ్చింది. ఆదివారం పలు దేశాల్లో ట్విట్టర్ సర్వీసులు నెమ్మదించడంపై క్షమాపణలు చెబుతూ మస్క్ ట్వీట్‌చేశారు. ట్విట్టర్ యాప్ పనితీరు సరిగ్గా లేదని వివరణ ఇచ్చారు. కొద్దిసేపటికే దీన్ని ఎరిక్ రీట్వీట్ చేశాడు. మస్క్ వివరణను తప్పుబట్టాడు. తాను ఆండ్రాయిడ్ కోసం ట్విట్టర్‌లో 6 సంవత్సరాలపైనే పనిచేశానని, మస్క్ దానిపై నిందలు వేయడం తప్పు అని పేర్కొన్నారు. ఆ తర్వాత ఈ విషయంలో ఇద్దరి మధ్య ట్విట్టర్‌లో గొడవ నడించింది. ట్విట్టర్ ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలపై ఇద్దరూ వాదించుకున్నారు. ఒక సమయంలో ఎరిక్ స్పందనపై కోపోద్రిక్తుడైన మస్క్, ట్విట్టర్ ఆదివారం పనితీరు గురించి అడిగారు. 'ఆండ్రాయిడ్‌లో ట్విట్టర్ చాలా నెమ్మదిగా ఉంది. దాన్ని పరిష్కరించడానికి మీరు ఏం చేశారు?' అని ప్రశ్నించారు. ఈ సంభాషణ మూడు గంటల పాటు కొనసాగింది.




వరుస ట్వీట్ల తర్వాత, ఫ్రోన్‌హోఫర్‌ను తొలగించినట్లు మస్క్ ప్రకటించారు. అతను మస్క్ ట్వీట్‌కు సెల్యూటింగ్ ఎమోజీతో రిప్లై ఇచ్చాడు. 41 యేళ్ల ఫ్రోన్‌హోఫర్ ట్విట్టర్‌లో 8 సంవత్సరాలుగా ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. సంస్థతో తన అనుబంధం ఇంత ఆకస్మికంగా ముగిసిందని అంగీకరించడం చాలా కష్టంగా ఉందని చెప్పాడు.

## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, నవంబరు 15:** దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం మంగళవారం భారీగా పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.290, 24 క్యారెట్ల బంగారం ధర రూ.320 మేర పెరుగుదల కనిపించింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10గ్రాముల ధర రూ.49,400, 24క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.53,890లకు చేరింది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.48,550, 24 క్యారెట్లు రూ.52,960, ఢిల్లీలో 22 క్యారెట్లు రూ.48,700, 24 క్యారెట్లు రూ.53,110గా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.48,550, 24 క్యారెట్ల ధర రూ.52,960లుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.48,600, 24 క్యారెట్లు రూ.53,010, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,550, 24 క్యారెట్ల ధర రూ.52,960, తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.48,550, 24 క్యారెట్లు రూ.52,960గా ఉంది. పుణెలో 22క్యారెట్ల బంగారం ధర రూ.48,580, 24 క్యారెట్లు రూ.53,040, వడోదలో 22 క్యారెట్లు రూ.48,580, 24 క్యారెట్లు రూ.53,040, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్లు రూ.48,600, 24 క్యారెట్లు రూ.53,010, జైపూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,700, 24 క్యారెట్లు రూ.48,700, 24 క్యారెట్లు రూ.53,110లుగా నమోదైంది. లక్నోలో 22 క్యారెట్లు రూ.48,700, 24 క్యారెట్లు రూ.53,110, కోయంబత్తూరులో 22 క్యారెట్లు రూ.49,400, 24క్యారెట్లు రూ.53,890, మధురైలో 22 క్యారెట్లు రూ.49,400, 24 క్యారెట్లు రూ.53,890, విజయవాడలో 22 క్యారెట్లు



రూ.48,550, 24 క్యారెట్లు రూ.52,960 మేర నమోదైంది. విశాఖపట్నంలో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.48,500, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.52,960లుగా నమోదయ్యాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.